**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

## COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

Śrīrāmulucaudari, Yējeḷla

Paśuvaidya cintāmaṇi

Bejavāḍa, 1928

Record no. 589

శ్రీరాములుచౌదరి, యేజెళ్ల

# పశువైద్య చింతామణి

బెజవాడ, 1928

Record no. 589

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

శ్రీరాములుచౌదరి, యేజెళ్ల.

పశువైద్య చింతామణి / గ్రంథకర్త యేజెళ్ల శ్రీరాములుచౌదరి.- 1. కూర్పు.-
బెజవాడ : శ్రీ బాలసరస్వతీ ముద్రాక్షరశాల, 1928.

(1), viii, vi, 4, (2), 7, 194 p. :ill. ;16 cm.
Record no. 589

Śrīrāmulucaudari, Yējeḷla.

Paśuvaidya cintāmaṇi / grandhakarta Yējeḷla Śrīrāmulucaudari.-
1. kūrpu.- Bejavāḍa : Śrī Bālasarasvatī Mudrākṣaraśāla, 1928.

(1), viii, vi, 4, (2), 7, 194 p. :ill. ;16 cm.
Record no. 589

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

3689

3689

సారస్వత నికేతనము, వేటపాలెం.

గ్రంథసంఖ్య. 3689 636.089 Mg

ఈ గ్రంథమును యిందు క్రింద కనపరచినగా యుండు తేదీలోపల వాపసు యివ్వవలెను.

| | | |
|---|---|---|
| B 5-1940 | 1.6.49 | 20.12.61 |
| [illegible] 1940 | 16.6.48 | 3.11.62 |
| OCT 28 1940 | 3.3.49 | 6.2.63 |
| FEB [illegible] 1941 | 5.9.49 | 25.11.64 |
| 3.7.42 | 27.7.51 | 6.8.66 |
| 28.10.42 | 30.7.52 | 22.2.66 |
| 1.1.43 | 16.3.53 | 3.2.67 |
| 13.6.43 | 29.4.53 | 17.4.67 |
| 3.8.43 | 14.8.56 | 4.9.67 |
| 13.9.44 | 20.9.56 | 13.11.68 |
| 19.6.45 | 21.1.59 | 25.2.69 |
| 7.3.46 | 9.10.59 | 31.3.71 |
| 6.6.46 | 28.10.59 | 15.11.76 |
| 28.11.46 | 30.11.59 | 23.1.77 |
| 9.1.47 | 13.3.60 | 21.11.77 |
| 29.6.47 | 26.4.60 | 24.3.78 |
| 26.2.48 | 29.9.61 | 21.1.2010 |

3689



గ్రంధకర్త:— యేజెళ్ల శ్రీరాములు చౌదరి.

# పశువైద్యచింతామణి

3689

గ్రంథకర్త:

యేజెళ్ల శ్రీరాములుచౌదరి

అంగలూరు

Saraswatha Niketanam
Acc. No.
Vetapalem.

మొదటికూర్పు : 0[illegible]0

:: బెజవాడ ::

శ్రీ బాలసరస్వతీ ముద్రాక్షరశాలయందు

బద్దర్సు అండు కంపెనీ వారిచే ముద్రితము.

1928

*All rights reserved.*

వెల 1—4—0

636.089
M8

# అంకితము

—:o:—

నా ప్రియమైన తండ్రి,

యేజెళ్ల రాఘవయ్యగారికిని,

నా చిన్నతనమందే-కీర్తిశేషురాలైన

మాతృదేవి-యేజెళ్ల శేషమ్మగారికిని,

భక్తిపూర్వకముగా

నీగ్రంథమును

సమర్పించుకున్నాను.

ఇట్లు

గ్రంథకర్త.

# విషయసూచిక.

## ప్రథమభాగము.


| | | పుట |
|---|---|---|
| 1 | మనము పశువైద్యమున ముఖ్యముగ గమనించవలసిన విధులు | 1 |
| 2 | పశుసంరక్షణ | 6 |
| 3 | కాలానుగుణ్యముగ పశువులను కాపాడువిధము | 7 |
| 4 | శీతుధూములు | 8 |
| 5 | పశుశాలలు | 9 |
| 6 | పశువులవయస్సు కనుగొనుట | 11 |
| 7 | మంచిఆవు లక్షణములు | 12 |
| 8 | ఎద్దులు—మంచిలక్షణములు | 14 |
| 9 | గిత్తల శుభలక్షణములు | 15 |
| 10 | గొడ్డుబోతు ఆవులు | 16 |
| 11 | ఆవు ఋతుకాలము | 17 |
| 12 | ఆవు ఈనుట | ,, |
| 13 | దూడలు—వాని పోషణ | 19 |
| 14 | వాతలవలన ప్రమాదములు | 20 |
| 15 | బుడ్డకొట్టుట | 21 |
| 16 | పశుజాతులు గర్భమునుధరించు కాలనిర్ణయము | 23 |


## రెండవభాగము.


| | | |
|---|---|---|
| 1 | పెద్దరోగము (Rinderpest) | 25 |
| 2 | ధొమ్మరోగము (Anthrax) | 30 |
| 3 | జబడదొమ్మ ,, | 36 |
| 4 | గండ్రదొమ్మ ,, | 37 |

5 చలిదొమ్మ (Anthrax) 39
6 పాలుదొమ్మ ,, 40
7 జబ్బవాపు (Black quarter) 41
8 గురకరోగము (Haemerrhagic acepticaemia) 44
9 గాళ్లు (Hoot and mouth disease) 47
10 బొబ్బలతెగులు (మశూచి) (Variola Sheep) 52
11 రక్తమూత్రము (Red water) 54
12 క్షయ (Tuberculosis) 57
13 పొదుగువాపు (Garget) 59
14 కోటిపూత 63
15 చెమటపొట్ట అజీర్ణాహారముతో దట్టమైయుండుట } Impaction of the ruman
16 కడుపుబ్బు (Tympanitis) 69
17 అజీర్తి (Indigestion) 73
18 కడుపునొప్పి (Colic) 81
19 పారుడురోగము (భేదులు) (Diarrhoea) 86
20 రక్తవిరేచనములు (Dysentery) 86
21 కార్జమునకు ఒక విధమైన పురుగువల్ల కలుగువ్యాధి } Liver rot 88
22 మలబద్ధకము (Constipation) 90
23 అర్లుపెరుగుట (Pharyngel polypus) 92
24 కామెర్లు (Jaundice) ,,
25 రొంప (Catarrah) 93
26 దగ్గు (Cough) 96
27 ఉబ్బసము (Asthma) 99
28 న్యూమోనియా (Pneumonia) 102
29 గుర్రబంధి (Catarrah) 104




# మూడవభాగము.


1 వాతము (Rheumatism) 107
2 పక్షవాతము (Paralysis) 111
3 కీళ్ళవాతము (Rheumatism) 113
4 కటివాతము 114
5 నరాలవాతము 115
6 ధనుర్వాయువు (Tetanus) 116
7 పీనసరోగము (Morbid growths, in the nasal chamber 117
8 ఊర్ధ్వశ్వాస రోగము 118
9 తుమ్ములరోగము (Catarrah)
10 నీరుడుచులుకు (Stranguary) 119
11 మలమూత్రబంధరోగము 120
12 తెరుమాద (Cystitis) 121
13 జొంగిడి (Sorghum Poisoning) 122
14 గంగడోలుక్రిందవాపు (Anasarca) 123
15 ఆరువాపు (Yoke galls) 124
16 ప్రేగులవాపు 125
17 చిట్టుకుట్టువ్యాధి 125
18 కల్లవాపులు (Glanders) 126
19 మెడమీదిపుండు (Abrasions) 128
20 ఉన్మాదము (Mania or Insanity) 129
21 తలతిరుగుడురోగము (Gid) ,,
22 నల్లకప్పు వేయుట 130
23 నల్లతెవులు 131
24 ఎండురోగము 132
25 అవిరి (Ophthalmia) 133

| | | |
|---|---|---|
| 26 | కంటిలోని పువ్వు (Diseases of the Eyes) | 133 |
| 27 | కంటికెలుపులకు | 134 |
| 28 | కన్నులుపుసికట్టుట | 135 |
| 29 | కన్ను తెల్లబారినందుకు | 136 |
| 30 | కంటిపొరలు | ,, |
| 31 | కండ్లదృష్టితగ్గినయెడల | 137 |
| 32 | రేచీకటి | ,, |
| 33 | చెవిపుండ్లు (Diseases of the cars) | ,, |
| 34 | చెవిలోచీము | 138 |
| 35 | దంతరోగములు (Irregular and ugly teeth) | ,, |
| 36 | ఎముకలువిరుగుట (Fractures) | 139 |
| 37 | బెణకుట (Sprain) | 140 |
| 38 | కుంటుట | 142 |
| 39 | దెబ్బకుడకజారుట | 143 |
| 40 | మెడనరముపట్టుట (Sprain) | 144 |
| 41 | సుందగుది (String Hault) | 145 |
| 42 | మలిమిడికుంటు (Sprain) | ,, |
| 43 | ఏనుగకాలు (Elephantiasis) | 146 |
| 44 | మెత్తగాళ్లు (Laminitis) | 147 |
| 45 | గొరుపుండు (Foul) | 148 |
| 46 | కొమ్ములువిరుగుట (Fractures) | ,, |
| 47 | కొమ్ముతొళ్లు | 150 |
| 48 | కొమ్మమాంద (Actynomicosis) | 151 |
| 49 | గాయములు (Cuts and Wounds) | 152 |
| 50 | దుర్వాసనవేయుగాయములకు | 155 |
| 51 | అకస్మాత్తుగానెత్తురుకారుట Worm under the Skin | 156 |
| 52 | నరములుతెగినచో | 157 |
| 53 | పాడిపశువులపాలగ్రంథులరోగములు | ,, |
| 54 | గ్రుడ్డిచళ్లు | ,, |
| 55 | కండరముయొక్కసంకోచము | ,, |





| | | |
|---|---|---|
| 56 | రంధ్రము | 157 |
| 57 | చళ్లయందలివాపు | ,, |
| 58 | కండరముపదులగుట | 159 |
| 59 | చళ్లమీదకాయలు | ,, |
| 60 | చళ్లలోనియవరోధములు | ,, |
| 61 | చంటికన్నముపడుట | 160 |
| 62 | పాలుపట్టకపోవుట | ,, |
| 63 | ఎక్కువగాపాలిచ్చుట | 161 |
| 64 | పాలగుణమునందలిమార్పులు | ,, |
| 65 | పాలుచేపుట | 162 |
| 66 | దూడకుపాలిచ్చుటకు | 163 |
| 67 | మావిపడకుండుట | 163 |
| 68 | మావితిన్నపశువునకు | 165 |
| 69 | లేగదూడలజబ్బులు (Diseases of the Calves) | ,, |
| 70 | గాళ్లు | ,, |
| 71 | కడుపులోనిపురుగులు (Thread Worms) | 166 |
| 72 | అజీర్తి (Indigestion) | 167 |
| 73 | మలబద్ధకము (Cathartics,Constipation) | ,, |
| 74 | దూడమన్నుతినినచో | 168 |
| 75 | బొడ్డుపుండు (Navel i ll) | ,, |
| 76 | రక్తచెల్లి (Purpura Hmorrhagica) | ,, |
| 77 | నెత్తురుపారుకొనిన (Dysentery) | 169 |
| 78 | చిన్నచిన్నదెబ్బలు | ,, |
| 79 | పంపర (Scrofulous tumours) | 170 |
| 80 | గూటిగుడ్డలు ,, | ,, |
| 81 | తామర (Ring worm) | 171 |
| 82 | గజ్జి (Eczema) | ,, |
| 83 | తోరిగలు | 173 |
| 84 | తోకనుసిమిరి (Mague) | ,, |
| 85 | కణతులు | 174 |

86 కాలినబొబ్బలు (Burns) 175
87 గోమారులు, బుడ్డపుంజులు 176
88 పొడలకు ,,
89 పేలు (Lice) 177
90 మిన్నల్లులు (Hleas) ,,
91 దోమలు (Musqitoes) 178
92 విషములుపెట్టుట (Poisons) ,,
93 తెల్లపాషాణము ,,
94 పచ్చగన్నేరు 180
95 గురిగింజ ,,
96 పాముకాటు (Bites of the Venomous animals)
97 పాము [illegible]దినందుకు ,,
98 పాముకోరలు గ్రుచ్చుకొన్నచో ,,
99 తేలుకాటు (Bites of Scorpions) ,,
100 పశువులసుళ్ళు వాని ప్రయోజనములు (Hair marks and their uses) 182
101 స్థానపుసుడి ,,
102 భాషికపుసుడి ,,
103 ద్రోణపుసుడి 183
104 సంధానపుసుడి ,,
105 ఆర్తిసుడి ,,
106 మూపుసుడి ,,
107 ధుందుభిసుడ 184
108 పాడెసుడి, నిశ్రేణికసుడి ,,
109 శోధనిసుడి ,,
110 వాలశైలపుసుడి ,,
111 శృంఖలాబంధపుసుడి ,,
112 గూళపుసుళ్ళు 185
113 కుక్షిభాగపుసుళ్ళు ,,
114 సంకటసుడి ,,



115 తామనిసుడి ,,
116 నిడసుడి ,,
117 గోళకబంధపుదగునంటిసుడి 186
118 లక్ష్మిసుడి ,,
119 మోటుసరి ,,
120. అగ్ని[illegible] ,,

## గుఱ్ఱములకుసంభవించు జాడ్యములు
## (Diseases of the Horses) ,,

1 శోకజ్వరము ,,
2 జలుబుజ్వరము 187
3 వాతము (Rheumatism) 188
4 కుష్ఠురోగము (Leprosy) ,,
5 తలనొప్పి ,,
6 జలుబు (Catarrah) 189
7 మలబద్ధకము (Constipation) 189
8 నంజు 189
9 నీరుచుఱుకు (Stranguary) 190
10 వెఱ్ఱి (Insanity) ,,
11 నోటికురుపులు ,,
12 పైత్యపు దద్దురులు 191

## కోళ్ళకు సంభవించు జాడ్యములు

## Notes of Poultry


| | | |
|---|---|---|
| 1 | న్యూమోనియా | 191 |
| 2 | అతిత్రి | 192 |
| 3 | అటలమ్మ | ,, |
| 4 | మశూచి | 193 |
| 5 | రక్తగ్రహణి | ,, |
| 6 | దగ్గు | ,, |
| 7 | చీడ | ,, |
| 8 | ఖజుబు | ,, |
| 9 | అతిసారము | ,, |
| 10 | కోడికడుపులో పురుగులునశించుట | ,, |
| 11 | సెలు | 194 |
| 12 | ఈకలనము దూరియుండు పురుగులు | ,, |
| 13 | కుంటుట | ,, |
| 14 | కోడిపెట్ట గ్రుడ్లను పెట్టలేక బాధపడినయెడల | ,, |
| 15 | కోడిపెట్ట గ్రుడ్లనుపొడిచినచో | ,, |


## పీఠిక.

ఇంగ్లీషువారికి గుఱ్ఱములు, అరబ్బులకు ఒంటెలు, యెంతముఖ్యమో, మనదేశపు వ్యవసాయకులకు పశువులంత ముఖ్యము. పశువులు లేనిచో నీలగిరిజిల్లా కూనూరుతాలూకా రైతులవలె, ప్రజలే చిన్న గడ్డపారలతో భూమిని పెల్లగించి సాళ్లుగట్టి, విత్తనములు వేయుట, మాగాని భూముల దమ్ముచేసి విత్తనముల వేయుటాదిగాగల సకలమైన పశుకృత్యములు చేయవలసియుండును. ప్రజలు మనుష్యకృత్యములు చేయుటకు బదులు పశుకృత్యములు నొనర్పవలసి వచ్చుటెంత యన్యాయమో, అనాగరికస్థితియో, గ్రహింపనగునంత సులభము. అట్టి అనాగరిక స్థితినుండి హిందువుల బరువెద్దులు దీనివారికి సాంఘిక, మానసిక, వికాస మొనర్చుట కవకాశ మిచ్చినందువలననే, హిందువులు పూర్వకాలము నుండియు పశువులన్న విశ్వాసపూర్వకమగు ప్రేమను జూపెట్టుచుండిరి.

మనుష్యులకు సర్వసాధారణముగా స్నేహితభావముగా నుండదగు జంతువుల ప్రేమించుట, పెంచుట, వారికుండు సాంఘికయలవాటులలో నొక్కటైయున్నది. అరబ్బులుగుఱ్ఱములను, ప్రెంచి ఇంగ్లీషువారు పిల్లులు, కుక్కలను, రాజులు జమీందారులు లేళ్లు పిల్లలను, తునకు మనబైరాగులు కోన జులను, పెంచుచున్నారో: అటులనే మనరైతులు వారిస్త్రీలు ఆవుదూడల సాకుటయందు, ఎద్దులను పోషించుటయందు తమ ప్రేమభావములను జూపెట్టుకొనుచున్నారు. ఆవు దిక్కెక్కదన్న ఎద్దు వడదెబ్బ తిన్నదన్న, గేదె జబ్బుపడినదన్న, హృదయా

వేదన మొందనిరైతు, వానిభార్య, తుదకు మహమ్మదీయులందును కానిపించదు. ఆ చిన్ని కమ్మని సుఖములగు దూడల, సూడిపెయ్యల, వదలుటకు మనసొప్పక, కాళ్ళురాక తహతహపడుచున్న పల్నాటిరాజ్య ప్రధానమంత్రి కాబోవు శ్రీ లక్ష్మీనారాయణగారి "నాయకురాలు" ప్రతిరైతుయొక్క గృహిణియందును మూర్తీభవించుచున్నది.

ధనికుడగు, ఆదర్శప్రాయుడగు, యోగ్యుడగు రైతు ఏగ్రామమునందు చనిపోయినను, వానికీర్తిని పేరును, బహుకాలము నిల్పుటకై మనప్రజలింకను దేశము నలుప్రక్కలను ఆంబోతెద్దులను వేయుచున్నారు. రైతుల యభిప్రాయమునందింకను పాఠశాలలు, దేవాలయములు, బావులు, సత్రములకంటె తమతమ గ్రామముల పశువుల క్షేమసంరక్షణము, జాత్యాభివృద్ధియే, పేరునిల్పుటకు ముఖ్యమగు దారులు. ఒక ఆంబోతెద్దు చనిపోయినప్పుడు జరుగు యుత్సవము ప్రజలందరు ఆయాంబోతెద్దున కొసంగు హారతులు, ఆదినమున గ్రామమునందల్లెడల వెల్వడు విచారమును గాంచిన వారెల్లరకు ప్రజాసామాన్యమునందు తెలిసితెలియకయే పశువులవృద్ధి గూర్చి, వానిశుభము గూర్చి ఎంతటియాతురత, శ్రద్ధయున్నది గ్రాహ్యముకాగలదు. కాని మనదురదృష్టవశాత్తు యీకాలపు విద్య నభ్యసించువారు, విద్యాధికులు, రైతులన్న వారికి ప్రియమగు జీవములన్న, వారికి సంపదల పాడిపంట నొసంగు పశువులన్న, ఉదాసీన భావముతోనున్నారు. శ్రీ కృష్ణారావుగారి "సంక్రాంతి" యందలి "ధాన్యలక్ష్మి" "సంక్రాంతి" కొరకు మురిసిమురిసి పోయినది. శ్రీ రామిరెడ్డిగారి కృషీ



వలుని భార్యమాత్రము ఆధునిక కవీశ్వరుల సృష్టియందు కళకళలాడుచున్నది. కాని పోతన్నగారి రాజులనే ధిక్కరించు ఆత్మగౌరవము సంరక్షణ చేసుకొను "హాలికుడు" నుమతిగారి స్వాతంత్ర్య ప్రియుడగు "వడిగలయెద్దులఁగట్టుకొను" రైతునకు సరియగు సృష్టి మనప్రస్తుతపు భావకవీశ్వరుల కల్పనా ప్రపంచమునందెలకో కానము. కవిత్వము కాకున్నను, నోటినిండపలుకు "ఝుళంఝుళు జళత్కటల్" నడకలు లేకున్నను, సివమెక్కించు ఆంజనేయదండకము కాకున్నను, రైతుల క్షేమముకై, వారిపాడిపంటల వృద్ధికై, వారి గవులపసిమికై, వారి స్త్రీలహృదయ వికాసముకై, నుపయోగపడు ఈ పశువైద్య చింతామణిని తుదకిప్పటికైనను, మనచౌదరిగారుయీరూపముగా నిచ్చినందులకు సంతసము.

ఒకానొకప్పుడు ప్రజలు వెండి బంగారముల నాణెములకు బదులు, ముద్రలు వేయబడిన పశువులనే ధనముగా నుపయోగించుకొనుచుండెడివారు. ఇప్పటికిని ఆఫ్రికాయందలి కొన్నిజాతులవారు, మొన్న మొన్నటివరకు భద్రాచలపు కొండదిగాగల యడవులందలి రైతులును, మీకెంతధనమున్నది? యనుప్రశ్నకు మాకు నూరు, రెండునూరుల పశువులున్నవను సమాధానము నిచ్చుచుండెడివారు. భూములు, లోహములు, ధనముగా పరిగణింపబడక ముందే పశువులు ధనమై యుండెడివి.

ఇప్పుడు తగినంత వస్తువులే ధనమను యభిప్రాయము; ప్రజలయందు బలియుచుండుటయే మన దురదృష్టము. పశువులు, ఎనుములు, గొఱ్ఱెలు, మేకలు, భూమివలనే రైతులకు

సర్వసంపదల నిచ్చును. భూమికి తగునట్లు ఎరువునొసంగి దానిని శ్రద్ధగా సాగుచేయుచో, మేలుజాతి పంటల బొందగలమో అటులనే పశువుల సక్రమముగా మేపి సంరక్షణ చేయుచో లాభము నొందజాలము. పైరులకు కల్గిన చీడపురుగుల సున్నపునీరు మొదలగువానితో చంపుచో, నెటుల పంటపండదో అటులనే పశువులకు బొందు జబ్బులకు జాగ్రత్తగా మందు వేయనిచో, రైతులు నష్టము పొందుదురు. పశుధనమును, కాపాడుట, వృద్ధి చేయుట, రైతుల క్షేమమునకు ముఖ్యము. కాని మన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వము, యిప్పటికి కూడ నిందుగా యీ విషయముల గ్రహించకుండుట లనే, శాస్త్రీయముగా తయారు కాబడిన వ్యవసాయమును ఉపయోగించు ఎద్దుల నివ్వగలుగు ఆవు దూడలనుగాని, పాలను హెచ్చుగా ఇచ్చు ఆవులనివ్వగలుగు ఆవు దూడలను గాని, మన ప్రజల సందుబాటులో నుంచుటకు ప్రయత్నము చేయుటలేదు. మన పశువులను కలరా, స్ఫోటకము, గాలికుంటు, తాపి ప్రతి సంవత్సరము లక్షల కొలది నష్టము కలుగుచున్నను, ఇతర రోగ కారణములచే, అధమము పతిఫిర్యాదుకు సుస్థిరమైనవి ఎవ్వరు లేరు పశువు, యీనా ముగా కల్గి యున్నదని పంటలెట్టి యశ్రద్ధ, పశుజాత్యవృద్ధిగూర్చియుండు విచారకరమైనది. ఈ దింతా ... జరిగినవారైనను, యీ విషయము గ్రహించు రైతులకు, రిపశువులకు, క్షేమకరమైనగు మార్గము నవలంబింతురుగాక!

ఈ గ్రంథమును ... పశువులకు ... కలుద్యాలలో ... అటువ్వాలని ముఖ్యముగా ... రెండవది అపాయకర



ములగు వ్యాధులు కల్గినను, నానిలక్షణముల వెంటనే గ్రహించుట చాలదుర్లభమని తెలియుచున్నది అయినను యీ గ్రంథముద్వారా తెలియు మరొక్క విషయము జాగ్రత్తగానుంచు రైతులకు స్థైర్యము కల్గించునదిగానున్నది. పశువుకు వ్యాధి కల్గినను, కలుగబోవుచున్నను, ముందుగ పశువులకు తీవ్రజ్వరము కల్గుచుండును జ్వరము తగ్గుటతో యీలక్షణముగా యీ గ్రంథమును బాగుగా చదివి యనుభవముతో నైపుణ్యము బొందించుకొనిన రైతులసాయముతో, రోగలక్షణముల కనుగొని, దానికి తగు చికిత్సలు చేయుట సాధ్యమగును. ఈ మూడు విషయముల సంతృప్తికరముగా తెల్పినందులకే చౌదరిగారు రైతులకు వందనీయులు.

గ్రంథకర్త పడిన శ్రమఫలము బొందవలయునన్న, పాఠకులు లాభము పొందవలయునన్న, జబ్బుపడిన పశువులను, ఇతర పశువులకు దూరముగా నుంచుట ప్రథమ ధర్మము. మన రైతు లింతవరకు చాల యశ్రద్ధను, తెలివితక్కువను చూపెట్టుచున్నారు. కలరా వ్యాధిగ్రస్తమై పొందిన పశువుల ప్రక్కనే యితర పశువులను కట్టివేయుచో, నష్టము పొందుదురు, వ్యాధిని గ్రామములందంతట వ్యాపింప జేయుచు, తుదకు మారణహత్యలమ్మలకు, దణ్ణములు పెట్టుచున్నారు. ఈ దురభ్యాసమును, దూరము చేయవలయునని ప్రతివిద్యార్థియు, యీ గ్రంథము చదివి సాధ్యమైనంతవరకు రైతులకు జాడ్యములనాపు సక్రమముగు మార్గముల జూపెట్టుటవసరము.

ఈ గ్రంథమునందు చెప్పబడినవి దులు హెచ్చుభాగము అనుభవము జెందిన రైతులకు తెలిసియున్నవే! అయినను ప్రతి

బజారుసందును దొరకు చౌకయగుమందులు. కాన విద్యాధికులు తప్పక యీమందులను ప్రచారములోనికి అధికముగా తెచ్చి సాంఘికసేవను చేయుదురుగాక! తాలూకాబోర్డులు, జిల్లాబోర్డులు తమతమ పాఠశాలలందలి యుపాధ్యాయులందరిచేతను, యీగ్రంథమును శ్రద్ధగా చదివించి రైతులకు సహాయము చేయించవలయును. తాలూకాబోర్డు సభ్యత్వమునకై, వేలకు వేలు ఖర్చుపెట్టు రైతాంగపు నాయకులు, తమశ్రమనుసార్థకమొనర్చుటకై యిట్టిగ్రంథమును ప్రజలయందు ప్రచారమునకు తెచ్చుట ధర్మము.

తుదిమాట గ్రంథకర్త యీ పశువైద్య చింతామణిని ప్రకటించుటద్వారా సాంఘికసేవను అద్భుతముగా చేయగలుగుచున్నాడు. రైతాంగమునందు పాండిత్యమునకు నెలవగు, అంగలూరు శాస్త్రవృత్యులగు, కోవెలలా! యనిపించు చలసుయ్యా ప్రిసాములు, బుద్ధపురాణ గ్రంథకర్తలగు బలరామ కృష్ణయ్యగారు, ప్రాపన్నజాతకోద్యమనాయకులును, సుప్రసిద్ధకవీశ్వరులునగు బారిష్టరు శ్రీ రామస్వామి చౌదరిగారును గ్రంథకర్తకు ప్రియమగు పశువుల సౌందర్యము, క్షేమము, సుఖము, వృద్ధి పొందుటకై తమ లేఖినుల నుపయోగించుదురుగాక!

ప్రొఫెసర్: జి. రంగనాయకులు, బి. లిట్ (ఆక్సుఫర్డు)
చీఫ్ ప్రొఫెసర్ ఆఫ్ హిస్టరీ అండు ఇకానమిక్సు.
పచ్చయ్యప్ప కళాశాల,
స్పెషల్ ఆఫీసర్ ది ఇకానమిక్ సర్వే,
మద్రాసు గవర్నమెంటు.

# OPINIONS.

## అభిప్రాయములు.

శ్రీయుత యేజర్ల శ్రీరాములు చౌదరిగారికి.

అయ్యా!

మీరు పంపించిన "పశువైద్య చింతామణి" అను పుస్తకము చదివి చాలా సంతోషించినాను. మీ చిన్ని పుస్తకము పురాతన దేశీయ వైద్యమును, నవీన ఆంగ్లవైద్యమును, మిశ్రముచేసి వ్రాసిన గ్రంథము గనుక బాగుగా యుపయోగము కలది కావచ్చునని నా నమ్మకము. పల్లె గ్రామములలోని రైతులకు చాలా ఉపచరించును. మీ యుద్యమము ప్రశంసనీయము.

జంతువైద్యశాల
బరంపురం.
11—6—28.

ఆకెళ్ల లక్ష్మీనారాయణసోమయాజులు.
జి. ఎమ్. వి. సి.
వెటనరీ సర్జన్.
సివిల్ వెటనరీ డిపార్టుమెంటు.

:0:

మన దేశములోని రైతులకు పశువులను గూర్చి, పశువ్యాధులను గూర్చి శాస్త్ర జ్ఞానము బొత్తిగా లేదు. ఇట్టి పరిస్థితులలో పశు చికిత్సాలయము లేనట్టి చోట్లను లేక పశువైద్యుల (వెటర్నరీ డాక్టర్ల) సలహా దొరకనప్పుడును, ఈ నూతనముగా వెలువడిన పశువైద్యచింతామణియను గ్రంధము మన ఆంధ్ర సోదర రైతులకు ప్రారంభ చికిత్సయందు ఎక్కువ తోడ్పడగలదని నమ్ముచున్నాను

వెటర్నరీ హాస్పటల్
మచిలీపట్టణము.
13—6—28

ఇట్లు,
లక్కరాజు కుమారస్వామి,
జి. యమ్. వి. సి.,
పోస్టు గ్రాడ్యుయేట్,
వెటర్నరీ అసిస్టెంటు సర్జన్.
సివిల్ వెటర్నరీ డిపార్టుమెంటు.

---

వ్యవసాయముపై నాధారపడియుండి పశుధనమే జీవనముగా గలిగియున్న మనదేశమునందు పశువులను పోషింపవలసిన విధానముగాని, వాని రోగముల పోగొట్టుటకు తగిన చికిత్సగాని తెలియక నష్టపడుచున్న రైతుసోదరులకిటువంటి గ్రంధము లత్యవసరములు. ఆంధ్రభాషయందు ఇట్టి గ్రంధమొకటి రెంటి కెక్కువగ లేవు. "పశువైద్య చింతామణి" యను గ్రంధమున కెన్ని బాధకమైన ఆయుర్వేద, ఆంగ్ల గ్రంధముల సారమును క్రోడీకరించి విపులముగ సులభశైలిలో ఆంధ్రమున వ్రాసిన గ్రంధ



కర్తగారైన యేజెళ్ల శ్రీరాములు చౌదరిగారు ఆంధ్రుల కొరత తను తీర్చినారనుటలో నతిశయోక్తి లేదు.

రోగలక్షణములు, తగు చికిత్సలు, మందులు, మొదలగు వానిని చాల బాగుగ చౌదరిగారు తమ గ్రంధమున పొందుపరచిరి. ఒక్కొక్క జాడ్యమునకనేక చికిత్సలను చూపించుటచే వాని యనుభవమును పాఠకులకే విడిచిపెట్టినారు. పాఠకమహాశయులు తమ అనుభవములను గ్రంధకర్తగారికి తెలియపరచినచో తగు మార్పులను చేయుటకు వెనుకంజవేయరని మా ఆశయము. గ్రంధకర్తగారు కూడ తమ అనుభవముల నప్పుడప్పుడు పత్రికలమూలముననో, కరపత్రముల మూలముననో, ఆంధ్రసోదరులకు విశదీకరించగలందులకును, తమ గ్రంధ ద్వితీయ ముద్రణములో ప్రచురించగలందులకును మేమెంతయు వేడుచుంటిమి.

గ్రామ పునర్నిర్మాణులును, రైతుసంఘ శ్రేయోభిలాషులును, తమ కార్యక్రమములో నీగ్రంధమును జేర్చుకొని పల్లెలలోని చికిత్సకు తోడ్పడ ప్రార్థితులు.

ఆంధ్ర సోదరులు గ్రంధకర్తగారికి ఇటువంటి గ్రంధములు వ్రాయుటకు తగిన ప్రోత్సాహ మొసగ వేడుచున్నాను.

ఇట్టి ఉత్కృష్ట గ్రంధమును చౌదరిగారు ఆంధ్రదేశమునకొసంగి, ఇట్టి గ్రంధములేని కొరంతను తీర్చినందుల కెంతయు వందనీయులు.

మోపర్రు,
తెనాలి తాలూకా
7—6—1928

[illegible],
బి. యస్. సి. (వ్యవ) బర్డీన్.

యెజెళ్ళ శ్రీరాములు చౌదరిగారు వ్రాసిన పశువైద్య చింతామణి చదివితిని. చాలఆనందించితిని. ఈపుస్తకము రైతులకు చాల ఉపయోగకరము. రైతుసంఘము చౌదరిగారి ఋణమును తీర్చుకొనుట చాలకష్టము.

కవుతరం
19—6—28

నాదెళ్ళ వెంకటదాసు.
బి. యస్. సి. (అబర్డీన్).

అయ్యా,

మీపుస్తకము సకాలమునకే జేరినది అందులకు వందనములు. తమరిగ్రంధము ప్రతిరైతునింట నుంచతగిన గ్రంధము.

పశువైద్యశాల
ఏలూరు,
8—5—28

కె. శేషగిరిరావు నాయుడు
జి, యమ్. వి. సి.
వెటరినరీసర్జన్,

# విజ్ఞప్తి

నా అనుమతిలేనిదే ఈగ్రంధమును ముద్రింపించినచో వెంటనే తగుచర్య తీసికొనబడును.

ఇట్లు,
గ్రంధకర్త,



# శుద్ధపత్రిక

| పుట | పంక్తి | తప్పులు | ఒప్పులు |
|---|---|---|---|
| 2 | 11 | సలముల | స్థలముల |
| 4 | 12 | గొట్టమ | గొట్టము |
| 10 | 11 | దక్కి-టెద్దు | దుక్కి-టెద్దు |
| 13 | 23 | ఉతమజాతి | ఉత్తమజాతి |
| 14 | 1 | నర మొకటి | రక్తనాళి మొకటి |
| 25 | 1 | ముసర | ముసర |
| 62 | 8 | Iodine Ointment | Iodine Liniment |
| 62 | 8 | అయోడిన్ తెలము | అయోడిన్ మలాము |
| 88 | 11 | Liver rat | Liver rot |
| 104 | 4 | ద్వైసంబంధమైన | [illegible]సంబంధమైన |
| 115 | 2 | నక్క-వాతము | నక్కెరు, నక్క-వగరు |
| 116 | 15 | ధనుర్వాయువు | గజ్జవాతము |
| 118 | 15 | Catarrh | Catarrah |
| 121 | 17 | Cystitis | ———— |
| 126 | 4 | Glanders | ———— |
| 127 | 7 | Abrasions | Yoke gall |
| 147 | 1 | Lamin ts | ———— |
| 148 | 17 | Fractures | Fractures of horns |
| 151 | 12 | Actynomecas s | Cancerous horn |
| 168 | 15 | Purqura | Purpura |
| 173 | 18 | Mague | Mange |
| 178 | 8 | Musguitoes | Musquitoes |
| 189 | 1 | Catarrh | Catarrah |

# ✤ తొలిపలుకు ✤

—:o:—

"గోవు మాలచ్చిమికి కోటి దణ్ణాలు
మనిసికైనా లేని మంచిపోకిళ్ళు"

భారతదేశము కృషీవలుల దేశము. వ్యవసాయమే భారతీయులకు ప్రాణాధారము. వ్యవసాయమునకు మూలము పశుసంతానము. పశుసంతాన మెంత వృద్ధిలోనున్న భారతదేశమంత పాడి పంటలతో నిండి భాసిల్లును. భారత వర్షము ప్రపంచమునకు పాడి యావు. భారతదేశమునకు యిష్టదేవత గోమాత. భారతీయులకున్న ధనము గోధనము. అందుచేతనే భారతీయులు గోవులను శ్రద్ధాభక్తులతో పాలింతురు. పూజింతురు. భారతీయులు గోపాలురు. కృష్ణభగవానుడు గోపాలుడు. గీతామృతముగ్రోలు భారతీయులు—గోసంరక్షణార్థము దీక్షవహించుట—శుభావహము—పరమధర్మము. సహదేవుడు పశుపాలనా దీక్షాదక్షుడు—పశువైద్య చికిత్సాప్రవీణుడు.

పశుపాలన మహాయుగము మానవజాతి వికాసమునకు ప్రారంభము. ఆకాలమందు పశువులే-భాగ్యము. పశువులే జీవనాధారము. పశువులున్నవారు భాగ్యవంతులు. పశువులు లేనివారు గర్భదరిద్రులు. ఆకాలమందు గోదానమే దానములలో గొప్పదానము. పుణ్యకార్యములలో గొప్పపుణ్యకార్యము. ఆకాలమందు గోహత్య—ఘోరరాక్షసకృత్యము. [illegible]వరకు

హేతువు. గోపాలనము గాయత్రీమంత్ర జపతుల్యమని వేదములు కీర్తించెను. ఉపనిషత్తు లుద్బోధించెను. పురాణములు ప్రకటించెను. ఋషులు పాలించిరి. భూతదయపురుషార్థసాధనము అహింస పరమ ధర్మమని మతముచాటెను. వ్యాఘ్రత్వము నశించెను. మానవత్వము తలెత్తెను.

కలియుగము ప్రారంభమాయెను. నూతన వస్తుసృష్టి విలసిల్లెను. మానవవికాసమునకై క్రొత్తక్రొత్త మార్గములు త్రొక్కబడెను. కృషివాణిజ్యాదులు ప్రబలెను. పాడిపంటలు వర్ధిల్లెను. ధనధాన్యములు పిండివరలెను. విలాసము హెచ్చెను. నాగరికత వృద్ధిచెందెను. నాగరికత ప్రబలినకొలది భౌతిక విజ్ఞానము విస్తరిల్లెను. యంత్రము లవతరించెను. పశుపోషణ తగ్గెను. జీవహింస జీవనధర్మమాయెను.

అయ్యో! ఇంకేమిచెప్పుదును! మనదేశ దౌర్భాగ్యస్థితి! జాతీయవికాసమునకు దోడ్పడిన పశుసంతతి — ఆర్థికాభ్యుదయమునకు సహాయపడిన పశుసంతతి — వ్యవసాయమునకు మూలాధారమైన పశుసంతతి — తుదకు ప్రాణాధారమైన పశుసంతతి — కృశించి - నశించుదినములు వచ్చెనుగదా? ఋషులు పూజించిన ధేనువులు — కసాయివాని నిశితఖడ్గమునకు గురికావలసివచ్చెనుగదా? హరిహరీ! శ్రీహరీ!! ఎక్కడనున్నావురా! భారతదేశమున కెంతదుర్గతి సంభవించెనురా! కృష్ణా!! గోపాలా!!! రాక్షసకృత్యముగా దలంచిన గోహత్య — రౌరవాది నరకహేతువుగ పరిగణించిన — గోవధ నేడు నిత్యకృత్య మాయెనుగా! కలికాలము!! వినాశకాలము!!!

మంచిమంచి గోవులు — మంచిమంచి కోడెలు — తరుణవయస్సులోనున్న మంచిమంచి పెయ్యలు — విదేశీయ వధ్యస్థానములందు "అంభా" యని అడలుచున్నవి, ఎక్కడచూచిన పశుగోల! కడుపునిండ మేత లేదు — తిరుగుటకుతగిన స్థలములు లేవు — నిలువ నీడలేదు. ఆబృందావనారణ్యము లేదాయెనో! ఆయామాద లెచ్చటనున్నవో! ఆగోపాలు రేమయిరో? నేడు అరణ్యములన్నియు ఛేదింపబడుచున్నవి. బీళ్లన్నియు సేద్యములగుచున్నవి. కాని ఆశకంతము లేదు — మన దారిద్ర్యమునకు దరిలేదు. కఱువులకు లెక్కలేదు — పెద్దలు చెప్పినమాట వ్యర్థమగునా? పశువులగోల యున్నంతకాలము మనకు జయములేదు. పశుగోలయున్న దేశమందు — శిశువుల గోల తప్పదు. శిశుగోలయున్న దేశము క్షీణించును. ఒకప్రక్క పశుగోల — మఱియొకప్రక్క శిశుగోల! ఇంక దేశమెట్లు బాగుపడును? బిడ్డలకు కమ్మని పాలు లేవు. కమ్మని పెరుగు లేదు కమ్మని వెన్న లేదు — కమ్మని నేయి లేదు ఇంక జాతినిర్వీర్యము గాకుండునను? రోగములేల పీడించకుండును? మృత్యుదేవత నృత్యమేల సేయదు? బిడ్డలకు పాలుకావలసిన డబ్బాపాలు! నేయి కావలసిన క్రొవ్వుతో నిండిన నేయి! పశుగోల లేని దేశమే — శిశుగోల లేని దేశమే — స్వర్గతుల్యము. ఆదేశమందు లక్ష్మి తాండవమాడుచుండును. విజ్ఞానము వెల్లివిరియును — స్వాతంత్ర్యదేవత ప్రత్యక్షమగును. ఆజాతి భాగ్యభోగ్యము లనుభవించును. ఇందుకు తార్కాణము జర్మని ఆస్ట్రేలియా, అమెరికా దేశములే.

కాబట్టి మనదేశము స్వర్గతుల్యముగ నుండవలెనన్న సుభిక్షముగ నుండవలెనన్న — పాడిపంటలతో నిండి తులతూగ వలెనన్న — పశుసంరక్షణ గావింపవలయును. మంచిమంచి ఆబోతులను పెంచవలెను అందువలన పశుసంతానము వృద్ధి యగును బలముగల కోడెదూడలు — జన్మసామర్థ్యముగల ఎద్దులు — చక్కని అందచందములుగల గిత్తలు — నేడు దొర కుట కష్టము. కారణము మన అశ్రద్ధయే — అలక్ష్యమే — అజ్ఞానమే — పూర్వులు మరివిధిగా మంచి శుభలక్షణములుగల ఆబోతులను — ప్రతిగ్రామమందును — కరము భక్తిశ్రద్ధలతో పోషించెడివారు. ఇప్పుడాశ్రద్ధలేదు, ఆబోతులున్నను వానిని పోషింపక మీదుమిక్కిలి ఏగంగిరెడ్లవానికో — ఏలంబాడీలకో తరుముదురు. అందుచేత మనకీగతిపట్టినది.

పశుపోషణకై ప్రభుత్వమువారు శ్రద్ధవహించుట — పరమధర్మము, పూర్వము చంద్రగుప్తుని రాజ్యములో — అశోక చక్రవర్తి సామ్రాజ్యములో ప్రతిపల్లెయందును — ప్రతిపట్టణ మందును — గోశాలలు — పశుచికిత్సాలయములు నెలకొల్ప బడెను, పశువులమేతకై విశాలమైనబయళ్ళుండెడివి. ఇది చరిత్ర ప్రసిద్ధమైన విషయము. ఇప్పుడిప్పుడే మన ప్రభుత్వము వారు కూడ నచ్చటచ్చట జంతువైద్యశాలలను నెలకొల్పుచున్నారు. సంతోషము! కాని ఏడులక్షలు గ్రామములుగల భారతదేశ మందు ఏ ముఖ్యపట్టణములందో పశు వైద్యాలయములను స్థాపించిన ఏమి ప్రయోజనమో కొంచె మూహింపుడు. ప్రభుత్వమువారింకను తగుశ్రద్ధవహించి విరివిగా పశువైద్యశాలలను స్థాపింపవలసియుండును. ప్రభుత్వముమీద అధారపడియుండుట



కంటె ప్రజాశక్తిస్వశక్తితో నిట్టికార్యమునకు బూనుటసర్వవిధముల శ్రేయస్కరమని విశ్వసించుచున్నాను. ప్రభుత్వము లక్షలు ఖర్చుపెట్టి చేయుకార్యము ప్రజలు వ్యయముగా-సులభముగా-సకాలములలో-నిర్వర్తించుకొనగలరు. కొంచెము విచారించి చూడుడు. కోట్లుఖర్చుపెట్టి దేవాలయములు కట్టించిన దెవరు? తటాకములు త్రవ్వించిన దెవరు? ధర్మశాలలు నిర్మించిన దెవరు? ప్రజలు! అమాయకులగు ప్రజలు!! ఈ కలియుగ మందు సంఘశక్తియే ప్రజాశక్తియె! నిజమైన దైవశక్తి!!

కాబట్టి రైతుసోదరులారా! మీ సాంఘిక శక్తిని వెల్లడింపుడు — పశువైద్యాలయములను స్థాపింపుడు — పెద్ద రోగము — పారుడు రోగములతో మొదలు మొదలు వ్యాపించుచున్నను, ఏమి చేయుటకు దోచకున్నది సకాలములో చికిత్సచేయుటకు తగిన పశువైద్యులు లేరు. మంచి మంచి మందు మాకులు లేవు. ఇక దైవముమీద భారము వేయుదురు. అమ్మవారికి మ్రొక్కుబడులు కట్టుదురు. జాతర! పోలేరమ్మజాతర!! కాని కొలుపులు కొలిచెదరు. వేలకు వేలు గుమిగూడుదురు. వందలకు వందల జీవములను కొని పోషింతురు. అమ్మవారి సంబరమున కై గణాచారులు పూనుదురు. నిరపాయకరములైన నోరులేని గొఱ్ఱెలను, మేకలను, దున్నలను, కోళ్ళను నిర్దయులై — కఠినాత్ములై — కలుషాత్ములై — యమకింకరులై — దాయులై నరుకుదురు. రక్తపుటేరులు ప్రవహించును. గ్రామములు దుర్గంధ భూయిష్ఠములగును. పశువుల జాఢ్యములు పోయినను, పోకున్న నా-కలరాదేవత తిరిగి ప్రత్యక్షమగును. ఇది వాస్తవము. ఇంత కంటె ఘోరరాక్షసకృత్యమేమున్నది? ప్రజలకున్న ఈమూఢత్వ

ము! దురాచారము! రూపుమాసిపోవుటకు తగినజ్ఞానమును భగవంతుడు ప్రసాదించుగాక!

పశుసంరక్షణనుగూర్చియు — పశువైద్యమును గూర్చియు — తేటతెల్లముగా తెలుగు గ్రంధములు మనమాతృభాషలో మిక్కిలి అరుదుగానున్నవి. ఆకొరంతను దీర్చగలందులకై “ఈ పశువైద్య చింతామణి” యనుపేర నొక సద్గ్రంధమును రచియింపబూనుకొంటిని. భగవదనుగ్రహమున నేటికి నాసంకల్పము సిద్ధించినది. ఈగ్రంధము ప్రతిరైతునొద్దనుండదగిన గ్రంధము. సామాన్యముగ పశువులకు వచ్చుచుండు రోగములనుగూర్చి చక్కగా దెల్పును. దేశీయపద్ధతితో చికిత్సలు చేయవచ్చును. ఆంగ్లేయౌషధములను కూడ నుపయోగింపవచ్చును. ఈగ్రంధముయొక్క ప్రయోజనము పాఠకులకే విశదమగును.

ఈ గ్రంధరచనకు దోడ్పడిన గ్రంధకర్తలకు నాకృతజ్ఞతాపూర్వక వందనములు. “జీవధనరక్షణి” “సహదేవ శాస్త్రము” అశ్వచికిత్సాసారము” సివిల్ వెటనరీ డిపార్టుమెంటువారు ప్రకటించిన కరపత్రములు, వ్యవసాయ మాసపత్రికలు” మొదలగునవి ఈ గ్రంధమునకు కొంతవరకు సహాయపడినవి.

ఈగ్రంధమును తగినరీతిని సంస్కరించి మెఱుగుబెట్టిన మ. రా. రా. శ్రీ డాక్టరు టి. సుబ్రహ్మణ్యము చౌదరిగారికి నా హృదయపూర్వక వందనములు. ఈ గ్రంధరచనకై నన్ను



ప్రేరేపించి ప్రోత్సాహమొసంగిన శ్రీరమేశ బాలభక్త భజన సమాజమువారికిని, ఈ గ్రంధమును సకాలములో నచ్చొత్తించి యిచ్చిన శ్రీబాల సరస్వతీ ముద్రణాలయమువారికిని నావందనములు. అచ్చటచ్చటగల తప్పులను పాఠకులు మన్నింతురుగాక!

ఆంధ్రరైతు సోదరులారా! ఈ పశువైద్య చింతామణిని ఆదరింపుడు. దీనిప్రయోజనము బాగుగా లోకమునకు వెల్లడింపుడు. జీవకారుణ్యమును ప్రదర్శింపుడు. పశు సంరక్షణకు పూనుడు. పుణ్యాత్ములుకండు. ఇదియే నా తుదిప్రార్థన! భారతవర్షము భాగ్యభోగ్యములతో తులతూగుచుగాక! తరుగని పాడిపంటలతో వరలునుగాక.

ఇట్లు విధేయుడు,
గ్రంథకర్త.





# పశువైద్య చింతామణి

## ప్రథమ భాగము.

మనము

పశువైద్యమున

ముఖ్యముగ, గమనింపవలసిన విధులు.

(1) పశువు లారోగ్యముగా నుండుటకై, తినుటకు మంచిమేతయు, త్రాగుటకు మంచినీరును, ఉంచుటకు తగిన కొట్టములును, పీల్చుటకు పరిశుభ్రమైన వాయువును లభించు నటుల చేయుట మన కర్తవ్యము. ఈరీతిగ పశువులను జాగరూకతతో కాపాడుచున్న యెడల నెట్టి వ్యాధులును రాజాలవు. ఆహార విహారములందును, పాటుబడునప్పుడును పశువులను మిగుల జాగరూకతతో చూచుచుండవలయును

(2) పశువులను ఎండలోనుంచక, వర్షమునకు తడవ నీయక కాపాడుచుండవలయును.

(3) పశువుల కొట్టముయొక్క భూమిమట్టము, చు

ప్రక్కలకంటె నెత్తుగానుంచి, యేటవాలుగా మల మూత్రాదులు క్రిందికిజారునట్లు బసంతు వేయవలయును.

(4) చలిగాలి తగులకుండునట్లు పశువులకు చావడులు కట్టించవలెను. కిటికీలు చాలినంత వెలుతురువచ్చునవిగ నుండవలెను.

(5) కొట్టములో పేడ, తొక్కుడు గడ్డి నిలవ యుంచరాదు. ఆయెరువునంతను పశువులుండు స్థలమునకు చాలదూరముగా లోతైన గోతులు త్రవ్వి వానిలో వేయుంచవలెను. ఇట్లు చేయుటచే దోమలు మొదలగునవి రాజాలవు.

(6) వ్యవసాయమునకు పనికివచ్చు పశువులను, తదితర పశువులతో చేరనియక ప్రత్యేక సలములు కట్టివేసి చక్కగా మేపవలెను. వారమురోజుల కొకసారి పశువులను నీటితో పరిశుభ్రముగా కడుగవలెను.

(7) పశువులు క్రిక్కిరిసి యుండరాదు. ప్రతి పశువునకు పరుండుటకు స్థలము విశాలముగానుండవలెను.

(8) పశువుల కొట్టములు ప్రతి దినము పరిశుభ్రము చేయుచుండవలెను. గొడ్లకుచిట్లు, తవుడుమున్నగు నాహారపదార్థములు పెట్టుటకు పేడపూసినబుట్టల నుపయోగించవలెను.

(9) కుడితి, నీరు త్రాగుటకు రాతితొట్లు వాడుటకంటె సత్తుతొట్ల నుపయోగించినచో, యవి తోముటకు, కడుగుటకు మాటిమాటికి శుభ్రపరచుటకు నెక్కువ వీలుగానుండును.

(10) పలువులు కురుచగా నుండవలెను. లేనిపక్షమున పశువు లొకదానినొకటి గాచుకొని, పొడుచుకొని, త్రాళ్ళు తెంపుకొని అల్లరిచేయును.



(11) గుంజకును గుంజకునుమధ్య నాలుగడుగుల దూరముండవలెను. పలువులు కొంచెము పొడుగుగా నుండినగాని పశువులు పండుకొనుటకు, లేచుటకు వీలుగానుండదు. గుంజలు పాతుటకంటె, గాడితొట్లలో, నినుపరింగు లమర్చి వానికి పశువులతెమ్మెలు పెట్టుటమంచిది.

(12) పశువుల తోకలను నరుకగూడదు. అందుచే పశువులకు కోపము, క్రౌర్యము కలుగును లేదా అవి మొద్దుపారి పోవును.

(13) పాడిగొడ్లకుమినుములు, పెసలు, వివిపొట్టు, తెలిక పిండి, ప్రత్తివిత్తులు మొదలగునవిపెట్టి బాగుగా మేపవలెను.

(14) జబ్బుగా వున్న పశువులకు తగినమేత మేపవలెను గంజి, జావ, పచ్చిమేత మొదలగునవిపెట్టవలయును. ఇంతియే గాక ఆపశువును నీడగలస్థలమునందుంచి, నాగవంతమైనట్టియు, సులభముగా జీర్ణమగునట్టియు ఆహారమును పెట్టుచుండవలెను.

(15) జబ్బుగానున్న పశువు లుండిన కొట్టములోని అడుగుభాగమును చక్కగా పారతోగికించి మరల క్రొత్తమన్ను పోయించి దిమ్మెసతో కొట్టించవలయును. తరువాత గోడలకు సున్నముకొట్టించవలయును

(16) ఆరోగ్యముగానుండు పశువులయొక్క శరీరోష్ణము 101, 102 డిగ్రీలవరకునుండును.

(17) పశువు నిమిషమునకు 15, 18 పర్యాయములు శ్వాస (ఉచ్ఛ్వాస నిశ్వాసములు) విడుచుచుండును.

(18) దాని నాడి నిమిషమునకు 44 మొదలు 50 పర్యాయములవరకు కొట్టుకొను [illegible]

నుండునెడల పశువు అనారోగ్యముగా నున్నదని గ్రహింప వలెను.

(19) అంటువ్యాధులు సోకిన పశువులను ప్రత్యేక స్థలమునందుంచి తగిన చికిత్సలు చేయవలెను.

(20) రోగముతోనున్న పశువుల మలమూత్రాదులు ప్రతిదినము తీసివేసి అచ్చటి చెత్తను కాల్చి శుభ్రముచేయవలెను.

(21) ఆపశువుల పేడతో పిడకలుచేయరాదు. ఊడ్చిన స్థలమందు కర్పూరతైలముగాని, యూకలిప్టసు ఆయిలుగాని చల్లవలెను.

22, అంటువ్యాధిగల పశువు చనిపోయినచో మాదిగవాండ్రతో కోయించక, దూరముగా తీసికొనిపోయి సున్నము, ఉప్పు, వేసి పాతిపెట్టించవలయును.

(23) రోగముతోనున్న పశువులకు దగ్గరగానుండు వ్యవసాయ సామగ్రులు, గుంజలు, గాడి, మొదలగు పనిముట్లు సున్నపునీటితో చక్కగా కడుగవలెను.

(24) ఔషధములు త్రాగించునపుడు పశువులయొక్క తలను ఎత్తిపట్టుకొని నోరు తెరచి ఒక్కొక్క గ్రుక్క చొప్పున త్రాగించవలెను.

(25) దగ్గునట్లు పశువు కనబడనేని పట్టువిడచి దగ్గనిచ్చి తరువాత మందు నోటిలో పోయవలెను. లేనియెడల ఊపిరి కాలువలోనికి మందు పోయి దగ్గలేక కొన్ని పశువులు మృతినొందును.



దున, వేసవికాలమునందున, పశువులకు హెచ్చుతగ్గులులేక సమానముగా మేత మేయవలెను.

(27) ఆమేత సులభముగ జీర్ణమగునదిగను సారవంతమగునదిగను ఉండవలయునుగాని, నిస్సారమైనట్టియు, బూజు పట్టియుండునట్టియు, తుక్కుగడ్డి, ముక్కుగడ్డి, మొదలగునవి మేపరాదు.

(28) వేసవికాలమందు సరియైన మేత దొరకకపోవుటచే క్షుద్బాధకు ఓర్వలేక విషవంతములైన ఆకు, అలములు తిని పశువులు పలువిధములైన వ్యాధులకు లోనగును.

(29) పశువుల పుండ్లు శుభ్రముగా నుంచవలెను. దినమునకు రెండుసార్లు వేడినీటితో కడుగవలెను. తరువాత గాయములకు కట్లు కట్టవలయును.

(30) చాల పెద్ద గాయములుగాని, కాలిన పుండ్లుగాని యున్న యెడల వాని కట్లను ఒకేసారి బలవంతముగా తీయరాదు. అట్లు తీయుటచే గాలిలోనుండు సూక్ష్మజీవులు ప్రవేశించి పురుగులు పడవచ్చును. కట్లు రసితో అంటుకొనిన యెడల వానిమీద నీరుపోసి తడిపి మెల్లగా తీయవలెను. పశువులకు వయస్సును బట్టి మందు మోతాదు యియ్యవలయును. హెచ్చు మోతాదులిచ్చినచో ప్రాణాపాయముకూడ రావచ్చును.

పశువులు సుఖస్థితియందు ఉన్నపుడు గుంపులో కలసి, మెలసి, వలసినపుడు మేత మేయుచు కాలమెరిగి నెమరువేయుచుండును. చెవులు మాటిమాటికి ఆడించుచుండును. ముక్కు,

కాంతిగను ఉండును. చర్మము మృదువుగ నుండును. వెండ్రుకలు చర్మముమీద వ్రాలియుండును. పశువులు ఒకదానినొకటి నాకికొనుచు కాలోచితముగా పేడ వేయును. ఆపేడ మృదువుగా నుండును. ధారాళముగా గంజరము పోయును.

సర్వాంగములయందు వాపుగాని, కుంటుగాని లేకయుండును. ఈ లక్షణములన్నియు సుఖజీవితమును తెలుపుచున్నవి

అట్లుండక మందవిడిచి దూరముగా పోయి నల్లకవ్వు కముకొనియుండినయెడల ఆగొడ్డు జబ్బుపడినదని తెలుసుకొనవలయును.

కొమ్ములు వెచ్చగాను, ముక్కు ఎండి, మూతి చెమ్మలేక వెచ్చగా నుండి, నీరును పసుపునీళ్ళవలె కొంచెముకొంచెముగా పోయుచు, పేడ గట్టిగా వేసి, మేతమాని మిక్కిలి దాహముగొనియుండెనేని అట్టి పశువునకు జ్వరము తగిలెనని గ్రహించవలెను.

## పశుసంరక్షణ

పశువుల నెంతశుభ్రముగా నుంచిన, నంత ఆరోగ్యముగా నుండునని ఎల్లరకు తెలిసిన విషయమే. కాబట్టి పశువులుగల ప్రతి కృషీవలుడు వానిని శుచిగా కడుగుచు సుభ్రమైన స్థితియందుంచుట అత్యంతావసరము. వేసవికాలములలో వారమునకు రెండుసార్లును, శీతాకాలములో నెలకొకసారియును, పశువులను చెరువులోనికి, గుంటలలోనికి, దింపి



శుభ్రముగా తోమి కడిగి శరీరమారునంతవరకు ఎండలో త్రిప్పవలెను. పశువును తడి ఆరునంతవరకు ఎండలో త్రిప్పకపోయినచో, చలిదొమ్మ తగులును. పాడిగొడ్లను శీతాకాలమునందెక్కువగా నీటితో కడుగరాదు. ఎండలువేయుచున్న సమయములోనే కడుగవలెను. ఆరునెలలకు తక్కువగానుండు దూడలను స్నానముచేయించరాదు.

మంచి పశువుల శరీరము బ్రష్‌తో తుడిచినయెడల గోమారులు, పేలు, పిన్నల్లులు మున్నగునవి పట్టక పరిశుభ్రముగా నుండును. పశువులను బహిరంగ ప్రదేశములలో శరీరపరిశ్రమ కలుగుటకు త్రిప్పవలెను.

### కాలానుగుణ్యముగ పశువులను కాపాడువిధము.

ప్రతిసంవత్సరము ఆశ్వయుజ మాసము మొదలు, ఫాల్గుణమాసము వరకు (అక్టోబరు మొదలు మార్చివరకు) శీతాకాలమందురు. ఈకాలము పశువులకెక్కువ ఆహారము పెట్టవలెను. రాత్రులందు బైట కట్టక కొట్టములలో కట్టి వరిగడ్డి పక్క వేయవలెను. మద్యాహ్నవేళతప్ప తక్కినవేళలందు మాత్రము పశువులను బైటకట్టవచ్చును. చలిగాలి తగులనీయరాదు. ఈకాలములో పచ్చిగడ్డి, ఎండుగడ్డి, సమృద్ధిగా లభించును.

ఫాల్గుణమాసము మొదలు ఆషాఢమాసమువరకు (మార్చినెల మొదలు జూలైనెలవరకు) వేసవికాలము. ఈ కాలమున భూమిమీద పచ్చిగడ్డియుండదు. ప్రత్యేకముగా ఎండుగడ్డిమాత్రము మేపవలయును. సరియైన మేత లేక అనేకపశువులు చచ్చి

పోవును. ఈకాలములో పశువులను మధ్యాహ్నపు యెండలో త్రిప్పరాదు. రాత్రిపూట విశాలమైనస్థలములలో కట్టవలయును. ఈకాలము చెరువులలో నుండు నీరు చాల మురికిగా నుండునుగాన ఆనీటిని పశువులకు పోయక బావినీటిని త్రాగించవలెను.

ఆషాఢమాసము మొదలు ఆశ్వయుజమాసము వరకు (జులై మొదలు అక్టోబరువరకు) వర్షాకాలము. ఈ కాలము తొలకరి వానలచే అన్నిప్రదేశములలోను పచ్చిక పట్టును పశువులకు కావలసినంత గడ్డి దొరకును. ఈకాలములో పశువులను రాత్రివేళ బైటకట్టరాదు.

## బీడుభూములు.

పశువుల మేతకై భూమి సాగుచేయక బీడుగా విడిచి పెట్టుట చాల ప్రాముఖ్యమైన విషయము పూర్వము ధాన్యమునకు వెలలేనప్పుడు ప్రతిగ్రామమందును తుమ్మచెట్లుండెడివి. ఆచెట్లక్రింద మంచిగడ్డి కావలసినంత పట్టి బీడుగా నుండుటచే పశువులకు ఆహారము లభించుచుండెడిది. అందులోని గడ్డిని కోసితెచ్చి రాత్రిబవళ్లు పశువులకు మేపుచుండెడివారు. పశువులు తుమ్మకాయలు తిని బలముగా నుండెడివి. తుమ్మాకు మేకలు తినుచుండెడివి. రైతులు ఎండిన తుమ్మకొమ్మలను తెచ్చి వంటకట్టెక్రింద నుపయోగించుచుండెడివారు.



కాటనుప్రభువు ఆనకట్టలుకట్టి అపరదైవమువలె నీళ్లు దేశమంతట వెదజల్లెను. అందుచే రైతు ప్రతిభూమిని సాగుచేయ నారంభించెను. రైలుమార్గములువచ్చి పండినపంట నంతయు దశదిశలకు వ్యాపింపచేయ మొదలుపెట్టెను. ధాన్యమునకు వెల గలిగినకొలది భూమియంతయు వ్యవసాయముక్రిందకు వచ్చినది. పశువులకు తగినంత బీడుభూమి లేకపోవుటచే పశుసంతతి క్షీణించుచున్నది. ఇప్పటికిని మెరకభూములలో మేయు పశువులకును, పల్లపుభూములలో మేయు పశువులకును చాల వ్యత్యాసముండును కాలువగట్లమీద నుండు గడ్డిని రైతులు దొంగతనముగా పశువులకు మేపుకాలము తప్పి చివరి కడుపునిండ మేత దొరకక వేలకువేలు మృతినొందుచున్నవి. కాని ఈ మహావిపత్తును గమనించువారలు లేకున్నారు. గవర్నమెంటువారు, జమీందారులు, రైతులు, ప్రతిగ్రామమునందు పశువులకు తగినన్ని బీళ్ళు నుంచగలందులకు నేను ప్రార్థించుచున్నాను.

## పశుశాలలు

మనము నివసించు గృహము లెంత శుభ్రముగా నుండవలెనో, పశువులు గట్టునట్టి శాలలుకూడ నంత పరిశుభ్రముగా నుండవలెను. కొట్టములు అనారోగ్యములుగా నున్నయెడల అందుండు జంతువులకేగాక ఇతరులకు నాపురమునందుండు మనుష్యులకుకూడ అనారోగ్యము కలుగుట మనకందరికి తెలిసిన విష

యుండును. కాబట్టి అట్టిశాలలు తేమలేనివిగను, చక్కని గాలి వచ్చునవిగను, పశువుల మలమూత్రాదులు కడిగివేయుటకు వీలు గలవిగను, ఉండవలెను. ఆకొట్టములో ఒక్కొక్క పశువునకు గ 1½ వెడల్పు గ 3, 4, నిడివిగల స్థలముండవలెను. కొట్టమును మిగుల ఎత్తుగా నిర్మించరాదు. దానిలో పశువులు గడ్డితినుటకు వీలగునట్లు రాళ్ళతోగాని దూలములలోగాని, ఒక గాడిని తయారుచేయించవలెను. అట్లు చేసినచో పశువులు గడ్డినిత్రొక్కి పాడుచేయవు. ఆశాలకు సుమారు 7, 8, గజముల విస్తీర్ణముగల ఖాళీస్థలము, ముందుభాగమున నుండవలెను. దానిచుట్టును ఆవరణము ఉండవలెను. ఈ ఆవరణములో పాడియావులు, దక్కిటెద్దులు తక్కు తెక్కువన్నియు నుండును. అచటనే వానికి నీరుత్రాగుటకై ఒకతొట్టి పెట్టించవలెను. కొట్టముల సమీపమున పేడకుప్పలుండిన యెడల అంత ప్రమాదము లేదుకాని దానిమీద వర్షము కురిసినపుడు విషవాయువులు బయలుదేరును. ఆ వాయువులమీద ఈగలు, దోమలు మున్నగునవి పోగగును. ఈ ఈగలే అంటువ్యాధులను వృద్ధి చేయునుగాన సమీపమున అట్టికుప్ప లుంచరాదు. పశువు లధికముగా కలవారు వానిని అడ్డదిడ్డముగా కట్టివేయక గోడలవద్ద రెండు వరుసలుగాగాని, లేక చాల విశాలమగుస్థలమందుగాని కట్టవలెను. పశువుల కాళ్ళవైపునుండు భూమి తూటవాలుగా నుండి మధ్య కాలువగా ఏర్పరచవలెను. పశువులు విడుచు మలమూత్రాదులు ఈ కాలువలో జేరుటచే అస్థలము పొడిగను, ఆరోగ్యముగ నుండును.

---



# పశువుల వయస్సు కనుగొనుట

మన రైతులు పశువులను కొనునపుడుగాని, అమ్మునపుడుగాని, వయస్సు తనిఖీచేయు ఆచారమున్నది. పశువుల వయస్సు కనుగొనుటకు రెండు ఆధారములున్నవి. (1) కొమ్ముల పైచారలు చారలుగా చిన్న వుంగరములవంటి గీతలు చుట్టి యుండును. ఈ గీతలనుబట్టి యేమన వారు సులభముగా వయస్సు కనుగొందురు. (2) లోపలిపండ్లనుచూచి కనుగొనుట.

సామాన్యముగా పశువులకు మూడు వత్సరములైన తరువాతగాని కొమ్ములురావు. అప్పుడు వయస్సు కనుగొనవలెనన్న లోపలిపండ్లను బట్టియే గ్రహించవలెను. కొమ్ములపైని ఆరు వలయములు చుట్టియున్నచో పశువునకు ఎనిమిది వత్సరములనియు, పండ్రెండు వలయములున్నచో పశువునకు పదునాలుగు వత్సరములనియు ఈ మాదిరిగా లెక్కించుచు వయస్సు కనుగొనవచ్చును.

కాని కొమ్ములనుబట్టి వయస్సు చెప్పుటకంటె పండ్లను బట్టి చెప్పుట సులభము. కాని మధ్య రెండు పాలపండ్లు వచ్చువరకు వయస్సు కనుగొనుట దుర్లభము. ఐదవ సంవత్సరమున సంపూర్తిగా పండ్లు వచ్చునపుడుగూడ వయస్సు కనుగొనుట కష్టము. ఆరవ సంవత్సరమున ఎనిమిది పెద్దపండ్లు పూర్తిగా వచ్చి సమానముగానుండును. ఇదియే పశువుల యొక్క వయస్సు కనుగొనుటకు మొదటి యాధారము.

అక్కడ నుండి క్రమముగా ముసలితన మారంభమగును. ఆకుకల్సినవియైన తరువాత వయస్సు కనుగొనుటకు మార్గము లేదు. కాని అనుభవశాలురు మాత్రము పండ్లయొక్క అరుగుదలనుబట్టి తెలిసికొందురు.

దూడ పుట్టినపుడు, లోదవడయందు మాత్రము రెండు పాలపండ్లుండును. రెండవవారమునకు నాలుగువచ్చును. మూడవ వారమునకు ఆరువచ్చును. ఇట్లొక నెలలో ఎనిమిదివచ్చును. ఆరు నెలలవరకీపండ్లు సమానముగా నుండును. తరువాత క్రమముగా కంగుమారి అరుగుటకు మొదలుపెట్టును. ఎనిమిదవ నెలలో మొదటనున్న రెండు పాలపండ్లు ఊడిపోవును. సంవత్సరమునకు నాలుగరుగును. సంవత్సరమున్నరలో ఆరు అరుగును. తరువాత మరల క్రొత్తపండ్లు వచ్చును. మూడు వత్సరములకు నాలుగుపండ్లును, నాలుగు సంవత్సరములకు ఆరుపండ్లును, అయిదు వత్సరములకు ఎనిమిది క్రొత్తపండ్లును వచ్చును. అక్కడనుండి క్రమక్రమముగా పండ్లూడిపోవును. పశుప్రకృతిని ఆహారమునుబట్టి పండ్లమన్నిక యేర్పడును.

## మంచి ఆవుల లక్షణములు.

పాడిఆవు ఆకారము ముక్కోణమువలెనుండును. మంచి ఆవు అవయవములు వదులుగానుండును. శరీరము పెద్దదిగానుండి పలుచనైనదిగాను, నొసలు విశాలముగాను, చర్మము మెత్తనై నునుపుగాను, తోక పలుచగానుండి వంగునట్టిదిగాను, దాని



చివర మృదువైన వెండ్రుకల కుచ్చుగలదిగాను, ఉండును. కొమ్ములు వెనుకకు తిరిగియుండును. ముందునకు వంగిన కొమ్ములుగల ఆవులలోగూడ కొన్ని మంచివిగానుండుటయు కలదు. ముందటి కాళ్ళు లేసుగను, వెనుక కాళ్ళు పెద్దవిగను, బరువైనవిగను ఉండవలెను. పొట్టి, కొమ్ముల భాగము విశాలముగా ఉండును. తొడలొకదానితోనొకటి యొరసికొని పోవునట్లు గాక ఎడముగా నుండును. ఇట్టి రూపముగానున్న ఆవులకు మంచిపాడు గేర్పడును. మంచి ఆవుల అవయవములన్నియు నగలుగను విశాలముగను ఉండును. కండపట్టి నునుపుదేలిన ఆవు తినెడు మేత పాలుగా మారుటకు బదులుగా క్రొవ్వుగా మారును. మంచి ఆవు నెమ్మదిగలిగియుండును. దూడను హింసచేయునపుడు, ఇతరులు దూడను క్రూరముగా జూచునపుడు మాత్రము ఆవు ఎంతో చిరాకుగానుండి కోపమును వెలిబుచ్చును. నలుపు, జేగురు, ఎఱుపురంగుగల ఆవులు బలముగాను, ఆరోగ్యముగాను ఉండును. ఎర్రఆవుపాలు తియ్యగానుండి, మంచి జీర్ణశక్తి కలిగించును. మన దేశములో బూడిదరంగు తెలుపుగల ఆవులు విస్తారముగానున్నవి. కొన్ని ఋతువులలో ఈరంగు తెలుపుగాను, మరికొన్ని ఋతువులలో నలుపుదేరిన బూడిదరంగుగాను మారుచుండును. బూడిదరంగు పసుపువర్ణముగలపశువులు బాగుగ నేయి యిచ్చును. చెవులయందును, డొక్కలయందును, వర్ణముగల ఆవులు వెన్నను కొంచెముగ జేయును. నునుపైన వెండ్రుకలుగల ఆవులు కూడ ఎక్కువగా పాలిచ్చును. ఉత్తమజాతి పశువులకు నాలుగు చన్నులు సమదూరమునందుండును. ఈ చన్నులు వాటి సూక్ష్మములును, నాళికములుగాక అన్నిటను పాలువచ్చునవియుగను ఉండ

వలెను! పాలురుపుట్టించు నరమొకటి పొత్తికడుపున నుండును. దీనిని చక్కగా గనుగొనవలయును. ఇట్టి లక్షణములుగల యావు బాగుగ పాలిచ్చును. దూడను తొలుత విడిచి కుడువ నిచ్చి ఆవుకు పాలు చేపునకు వచ్చినతరువాత దూడను దూరముగా తీసి పాలు పిదకవలెను. పాలన్నియు బాగుగా పిదుకుకొని తరువాత నాదూడను మరల విడువవలెను. తొలుత పిండెడు పాలకన్న కడపటపిండు పాలు మిక్కిలి రుచికలిగి యుండును. దూడను సమీపమునందే కట్టియుంచి పాలుపిదుకుట మఱియొక పద్ధతి. అప్పుడావు దూడను నాకుచుండును. కాన పాలు చక్కగా చేపుకువచ్చి శాంతముగా పాలు పిండుకొనుట కవకాశము గలుగును. పాలు పిదుకునపుడు జనుపకట్టెలు, తవుడు మొదలగు నాహారపదార్థములు పెట్టుట మంచిది.

## ఎద్దులు-మంచి లక్షణములు.

మంచి ఆబోతు లక్షణములే ఎద్దులకుండవలెను. కాని ఆబోతులంత బలముకలవిగా నుండవు. తోకను తాకినచో బాగుగా పరుగెత్తు స్వభావముగల ఎద్దే మంచిజాతిది. ఎఱ్ఱని పెదవులును, ఎఱ్ఱని దవడలును, చిన్న పొత్తికడుపు, సన్నని నాలుక, నిలువుగానుండు చెవులు, ఒండొంటితో కలసియుండు డెక్కలు, విశాలమగు నొసలు, పెద్ద మూపురము, నునుపైన చర్మము సన్నని కొమ్ములు, భూమిపైన వ్రేలాడు సన్నని



తోక, చిన్న గంగడోలు, మంచినడక, తెల్లనిరంగు లేక మిశ్రమవర్ణముగల యెద్దు శ్రేష్ఠమైన జాతిదని చెప్పుదురు.

ఎద్దులు బరువుమోసి, దున్ని వచ్చిన వెంటనే మేతగాని, దాణాగాని పెట్టరాదు. అధమము రెండుగంటలాగి పెట్టుట మంచిది. పాటుపడు పశువులకు ఉదయ సాయంకాలములందు చిట్టు, తవుడు, ఉలవ గుగ్గిళ్ళు మొదలగునవి పెట్టుచు మధ్యాహ్నమందు కడుపునిండునంత జొన్న, వరిగడ్డి, కుడితి పెట్టవలయును. త్రాగుటకు నీరు కావలసినంత యుండవలెను, లేనియెడల తినిన మేత అఱుగక అజీర్తి కలుగును. రాత్రిపూట పశువుల డొక్కలు ఆహారముతో, నిండినది లేనిది చూచుట ముఖ్యావసరము. కొందఱి బండియెద్దులను జూచినచో వానియందు లక్ష్మీకళ తాండవమాడుచుండును. ఇట్లుండుటకు కారణము తల్లిపాలు తృప్తిగా త్రాగుటచే ఆయాకారము వచ్చినదని తెలిసికొనవలయును.

## గిత్తల శుభ లక్షణములు

ఆవులతో కలసిన ఆబోతులను బట్టి మంచి సంతానము కలుగును. రైతులు సాధారణముగా లేతగిత్తలను, కోడెలను, ఆవులపైకి విడచిపెట్టుదురు. అట్లువిడచిపెట్టుట గొప్పపొరపాటు. అందుచే పశుసంతానము మిగుల బలహీనమై జీవించుటకే కష్టతరమగును. ఆవుదూడపుట్టగానే దూడయసియు, తరువాత

కోడెయనియు, అటుపైని గిత్తయనియు, బుడ్డకొట్టినతరువాత ఎద్దనియు చెప్పుదురు.

మంచికోడెకు ఎద్దుకొమ్ము వెడల్పుగాను, వెనుకవైపు విశాలముగాను కళేబరము పొడవుగాను, కాళ్లపైభాగము కండ కలిగి బలముగాను, మూపురము వ్రక్కకు వంగక పెద్దదిగాను ఉండును. పొడుగుకాళ్లుండుట మంచిది. చెవులు పొట్టిగానుండవలెను. మంచికోడెకు గడ్డము క్రిందనుండి గంగడోలు ఆ క్రింది భాగము పొట్టవరకు పైకోలు వదులుగానుండును. నుదురు విశాలముగా, కన్ను లొకదాని కొకటి ఎడముగానుండవలెను. ముక్కు పొట్టిగా పైకి దిరిగియుండవలెను. సాధువు పెద్దదిగా పైకుబికి యుండవలెను సంఘమును జూచియే కోడె ముందెంత యగునదియు తెలిసికొనవచ్చును.

## గొడ్డుబోతు ఆవులు

ఆబోతులతో ఆవులు కలియక చిక్కులు పెట్టుట చేతను, శరీరములో జబ్బు కలుగుట చేతను, అతి విస్తారముగా ఆహారము తినుటచేతను, వేడియాగు మేత మేయుటచేతను, మేత ఎక్కువగా పెట్టి పాలెక్కువగా తీయుటచేతను, గర్భము దించుకొనపోవుటచేతను, గొడ్డుబోతుతనము కల్గును. ఇటువంటి ఆవులను పొలములకు దోల పని చేయించవలెను. ఆహారము తగ్గించవలెను. ఎండుగడ్డి మాత్రము పెట్టవలయును. దున్న [illegible]గాగుట. ముక్కుపుటములు చేయించవలెను. దినమునకు



5, 6, గ్రెయినుల వలిగారమువంతున 5, 6, రోజులు పెట్టవలయును.

## ఆవు ఋతుకాలము

ఈనిన మూడునెలల పర్యంతము ఆబోతుదరికి ఆవును చేరనీయరాదు. అప్పుడు కడుపు పచ్చిగానుండి గర్భము ధరించుటకు వీలుండదు. కొన్ని పెయ్యలు $1\frac{1}{2}$ సంవత్సరమునకు ఆబోతుతో కలియును. మరికొన్ని మూడేండ్లవరకు ఎదకావు. రెండువత్సరముల మూడు మాసములకు ఋతుకాలము. పాలు తగ్గుట, ఆవు చిరాకుగానుండుట, పేడ విస్తారముగా వేయుట, అరచుట, నీడలో నిలబడుట, తోక నెత్తుకొనుట, ఆకలి లేకుండుట, కనులెర్రబడుట, పలుచని స్రావము కలుగుట, ఇతరఆవులపై కెక్కుట, కాలు నేలరాచుట, త్రాడు తెంపుకొనుట, పొడుచుట మొదలగునవి ఋతుకాల లక్షణములు. ఈ లక్షణములు గంట లేక రెండుగంటల కాలమునకంటె నెక్కువగా నుండవు. అప్పుడు ఆబోతుతో కలవక పోయినచో మూడు వారముల తరువాత తిరిగి ఈ లక్షణములు కనిపించును. గిత్తలతో మాత్రము ఎన్నటికిని కలుపరాదు.

## ఆవు ఈనుట

నిండు చూడియావు ఈనునపుడు శ్రమపడవలసిన అవసరముండదు. ఈనుటకు కొన్ని దినములకుముందు దానియందు

కొన్నిమార్లు తేర్పును. తోంటి క్రిందభాగము గుల్లపాయును. పొట్ట, రొమ్మునైపునకు క్రుంగును. కొన్ని పశువు లీనుసమయమున మూత్ర పురీషావయవములను కదలించును. మాటిమాటికి పేడవేయుటకై ప్రయత్నించును. కరినుండి తెల్లని తీగెలు వేయును. తీగెలు వేయగానే పశువులను పొలములకు తోలక యింటనే యుంచవలెను. పశువు బహిరంగ ప్రదేశములలో ఈనుటచే శీతరోగము తగులును. కొన్ని పశువు లీనుటకు పదిదినములు ముందుగనే పాలు పొదుగునిండి పాలు కారుచుండును. ఇట్టి వేళలలో చలిగాలి తగులనీయరాదు. కొన్ని పశువులకు ఈనుటకుముందే పాలు చేపునకు వచ్చును. ఆవు రెండుగంటలకుముం దీనుననగా ముఖమున దైన్య మేర్పడును. దృష్టి చురుకుగానుండును. కన్నులు గుంటలుపడును. పశువు ఎడమప్రక్క పండుకొనును. అప్పుడు వరిగడ్డి పరచివేసి పచ్చిగడ్డి, నీటితో కలిపిన తవుడు మొదలగునవి పెట్టవలెను. పురాళ్ళమీద పండుకొని లేచుచుండు సమయమే ఈను సమయము. అప్పుడే దూడతల కనిపించును. తల కానుపించిన రెండుమూడు నిమిషములలో శరీరము, తల బైటికివచ్చును. క్రింద పడగానే ఆవు, దూడను శుభ్రముగా నాకును. ఈనిన ఆవుయొక్క కరిని కాకులు పొడువకుండ చూచుచుండవలయును. మాయను పశువును తిననీయరాదు. దానిని తినిన పాలెండిపోవును. ఈనినవెంటనే నీరు త్రాగించరాదు. ఈనిన మొదటివారములో తెలికపిండి, ప్రత్తిపిత్తులు పెట్టరాదు. ఈనిన రెండు దినములకు ఒకతులం మల్లార్ ఇంగువ పెట్టిన వాతము హరించును.



# దూడలు—వాని పోషణ

మన దేశములో అనేకులకు దూడలను పోషించుమార్గము తెలియకపోవుటచేత వేలకొలది దూడలు వృథాగా మృతినొందుచున్నవి. దూడలు చనిపోయినను జీవించియున్నను, గృహస్థు లనేకులు నిర్లక్ష్యముగానుందురు. మరికొందరు దూడచనిపోయిన పాలన్నియు తామే త్రాగివచ్చు ననుకొనెదరు. దేశమిట్టి హీనస్థితిలోనున్నది. సాధారణముగా పెయ్యదూడలకంటె, కోడెదూడలధర ఎక్కువ. గిత్తలు మూడు నాలుగేండ్ల వయస్సునం దెక్కువధరకలుగును. పుట్టినదూడకు పదునైదుదినములైనతరువాత బాగుగా నలగవిసరిన ఉలవలు, గోధుమలు పెట్టవచ్చును. పాలుచీకుటకు దూడను రెండుగంటలసేపైన నుంచవలయును. ఇట్టివిధముగ రెండు నెలలు చేయవలెను. తరువాత మేతపట్టును. ఇంగ్లాండు మున్నగు దేశములలో దూడలను తల్లులదగ్గర నుంచరు. దూడకు గరికయొక్క లేతచిగుళ్ళు కొంచెము నోటికందించవలయును. ఎండుగడ్డి, చిట్టు, తవుడుమాత్రము పెట్టరాదు. ఎదిగినకొలది తెలికపిండి కొంచెము పెట్టవచ్చును. దూడకు పావుసేరు ఉలవలుగాని, పావుసేరు తవుడుగాని, పావుసేరు తెలికపిండి రెండుపూటల పెట్టుచు, లేత పచ్చిగడ్డి మేపుచుండవలెను. మూడు నాలుగు నెలలు చేయుచుండవలెను. ఆరునెలలు వచ్చినతరువాత దినమునకు ఒకసేరు ఉలవల వంతున మేపవలెను. దూడలను పెద్దపశువులదగ్గర నుంచక ప్రత్యేకముగా చిన్నపాకలలో నుంచవలెను. పెయ్యదూడలను నాలు

గైదుమాసములు గడచినతరువాతను, కోడెదూడలను ఆరుమాసములైనతరువాతను కట్టివేయవలెను. మనుజునిజూచి పారిపోవుట, పొడుచుట, తన్నుట మున్నగునవి దూడలకు దుర్భ్యాసములు. ఇవి చెడిపోవుటవలనకలిగిన గుణములేకాని వేరుగావు.

## వాతలవలన పరితాపములు

పశువులకు వేయు వాతలనుగురించి యేమియుజెప్పకుండ నీగ్రంథము పూర్తిజేయుట యుక్తియుక్తముగా గన్పట్టదు. సామాన్యముగా నీదేశమందు మాటిమాటికిని ప్రతిజంతువునకును యేదో ఒకవ్యాధి వచ్చుటచే వాతలువేయు దురాచారము ప్రబలియున్నది. ప్రతిజిల్లాలోను రైతు సోదరులెల్లరు వాతలవలన పశువులకు దృష్టిదోషము పోవుననియు, ఎట్టివ్యాధులు రావనియు, గుడ్డివిశ్వాసముగా నమ్ముచున్నారు. ఏవిధమైన వ్యాధులు రాకుండగనే కాల్పులు కాల్చుట నిరుపయోగమనియు, మహాపాతకమనియు, జంతుశాస్త్రవేత్తలు ఉద్ఘోషించుచున్నారు. మన రైతుసోదరులకుగల ఈమూఢత్వముతగ్గవలెనన్న తగినవిద్యాభివృద్ధి కలిగినగాని మారునట్లు తోచదు. హిందువులు గోసంరక్షణమునందెంతయు దయార్ద్రహృదయులు.

పశువులను కాల్చుట మంచిపనికాదు. కాల్చునపుడు పశువులు క్రిందపడి గిలగిల తన్నుకొనుట మనకు వినోదమా? అకటా ఎంతక్రూరము! ఎంతఘోరాచారము! మీశరీరములమీద నొక్కసారి అంటించుకొని చూడుడు! అప్పుడా పశువులనుభ



వించుబాధ మీకు బాగుగా వ్యక్తమగును. ఈదేశములో నోరులేని జంతువుల విషయమై తగుశ్రద్ధవహించకపోవుట చాలవిచారకరమైనసంగతి. ఈ ఘోరాన్యాయమంతయు రైతులకు పశువులనుగూర్చియు, వాని జబ్బులనుగూర్చియు, బొత్తుగా తెలియకుండుటవలననే సంభవించుచున్నది. ఉదారస్వభావులగు రైతులును, భూతదయగల పుణ్యాత్ములును, యీదురాచారమును సాధ్యమైనంతవరకు తొలగించి పుణ్యము కట్టుకొందురుగాక! పశువులకు వాతలు వేయనిచో జీవితకాలము సుఖకరమును, పాపభీతిచే కాకపోయినను, కాల్పులులేనిచర్మము ఎక్కువధర కమ్ముడుపోవుననియైనను గ్రహించి పశువులకు వాతలు వేయకుండుటెంతయు శ్రేయోదాయకము. కాబట్టి లోకబాంధవులు, దీనదయార్ద్రహృదయులు, పశుపోషణాపరాయణులు అగు రైతుసోదరులందరును పశుసంతానాభివృద్ధికై పలువిధముల ప్రయత్నించి, యీ దురాచారమును రూపుమాపి, దేశాభివృద్ధికై తోడ్పడుదురుగాకయని ప్రార్థించుచున్నాను.

## బుడ్డకొట్టుట

యూరపుదేశములో కోడెదూడలకు మూడు సంవత్సరములలోపలనే, గింజలుతీసెదరు. ఇంత చిన్నతనములో నస్తరు చేయుటచేత కోడెలకు బాధలేకుండును. పైగా నొకవిధమైన అందముకూడ కలుగును. సాధారణముగా మనదేశములో రెండువత్సరములు మొదలు అయిదేండ్లవయస్సులోగాని గిత్తకుబుడ్డ

కొట్టుదురు. ఈగిత్తలకు బుడ్డకొట్టునప్పుడు పైమాదిరిగా నస్తకుచేయుదురు. ముందు గిత్తలకు తాళ్ళుగట్టి క్రిందపడవేసి, వృషణములను గట్టిగాపట్టుకొని వానిపైనున్న నరమును చేతితో క్రిందికిజారదీయుదురు. తరువాత వృషణములకు పైభాగమున నొకరోకలిని క్రిందిభాగమున నొకరోకలినిబెట్టి వృషణముపైభాగము నెత్తి రెండవనరమును కసుపులోనికి తోయుదురు. తరువాత పైనున్న నరమును రోకళ్ళమధ్యనుండి వృషణములోనికి జారదీసి క్రింద కొట్టెదరు. అంతట వృషణములలోని మూలపదార్థము (కండసరాయు) నలిగి పిండివలెనగును. తరువాత రోకళ్ళుతీసివేసి వృషణములపైని ఆవుపేడ, పసుపు, కలిపిరాసి, పశువును వదిలివేసి వెంటనే కోడిగుడ్లు పెట్టెదరు.

ఈపద్ధతి మంచిదని ఆంగ్లేయులుకూడ సమ్మతించిరి. వృషణముల పైభాగ ముబ్బి పది పదునైదు దినములకు దాని లోపలి పలుకులు లయమై తిత్తిమాత్రమే వ్రేలాడుచుండును. యూరోపాదేశములో చేయు నస్యపు పద్ధతి కంటె యీపద్ధతియే చాలమంచిది రెండువత్సరములలోపుగా గిత్తలకు బుడ్డకొట్టరాదు బుడ్డలుకొట్టునప్పుడు లోపలి పలుకంతయు పూర్తిగానలుగునట్లు కొట్టినచో ఆపులమీదికి పోజాలదు. బుడ్డ కొట్టినతరువాత ఇరువదిపాళ్ళనేతిలో ఒకపాలు కార్బాలిక్ ఆసిడ్ అనుమందు కలిపి కొన్నిదినములు ఆపుండు మీదరాసిన శాంతించును.

# పశుజాతులు గర్భమునుధరించు కాలనిర్ణయము.

| జంతువు | గర్భము ధరించు కాలము | సాధారణముగా ఎన్నిదినములు గర్భము కలిగియుండును. | ఈ కాలముకంటె తక్కువకాలములో పిల్లల నీనవు | ఈ కాలముకంటె ఎక్కువకాలము పిల్లలు కడుపులో నుండవు. |
|---|---|---|---|---|
| ఆవు | 9-9½ మాసములు | 285 రోజులు | 242 రోజులు | 313 రోజులు |
| గుఱ్ఱము | 11-12 ,, | 345 ,, | 315 ,, | 360 ,, |
| బఱ్ఱె | 10-12 ,, | 310 ,, | 290 ,, | 330 ,, |
| గాడిద | 12 ,, | 365 ,, | 365 ,, | 391 ,, |
| మేక | 5 ,, | 155 ,, | 148 ,, | 165 ,, |
| పంది | 4 ,, | 115 ,, | 109 ,, | 143 ,, |
| గొఱ్ఱె | 21 వారములు | 150 ,, | 145 ,, | 160 ,, |
| కుక్క | 2 నెలలు | 60 ,, | 55 ,, | 63 ,, |
| పిల్లి | 50 రోజులు | 50 ,, | 45 ,, | 56 ,, |
| కోడిగ్రుడ్డు | 19-24 రోజులు | 21 ,, | 19 ,, | 23 ,, |

## ప్రథమ భాగము
సంపూర్ణము.

# పశువైద్య చింతామణి.

## రెండవ భాగము.

## (Rinderpest)

### పెద్దరోగములు

వీనినే మనవారు పెద్దజాడ్యము, మునర, సరకు, పిల్లి మునర, పిల్లిసరకు, విషజ్వరములనిచెప్పెదరు. వీనినే మనవారు "అమ్మవారని" చెప్పి కొలుపులు కొలిచెదరు.

స్వభావము : వ్యాపకము :— ఈ వ్యాధి ఒక విధమగు సూక్ష్మ జీవులవలన కలుగు చుండును. ఈ సూక్ష్మ జీవులు సాధారణముగా, గాలిమూలమున పశువుల శరీరములో ప్రవేశించి వ్యాధిని కలిగించును. వ్యాధి తగిలిన పశువుయొక్క చొంగలోను, మలమూత్రములలోను ఈ సూక్ష్మజీవులుండును. కనుక జబ్బుతోనున్న పశువు మలమూత్రములు విసర్జించిన ప్రదేశములందెల్లెడలను ఈ వ్యాధి వ్యాపించును. అందువలన జబ్బుగానుండు పశువులను జబ్బులేని పశువులకుండి విడదీసి

వానికై యేర్పాటుచేయబడిన ప్రత్యేకస్థలమునందుంచవలెను. జబ్బుతగిలిన పశువులకును, మంచిపశువులకును, ఒకేస్థలమందు నీరుగాని, మేతగాని పెట్టరాదు. వ్యాధితగిలిన 5, 6, దినములలోపుగా వ్యాధిలక్షణములు బయటికి కనుపట్టవు.

లక్షణములు:-- వ్యాధి ప్రారంభించినతరువాత తీవ్రమైన జ్వరము (104, 105, డిగ్రీల వేడిమి) తగులును, మేతమేయుట నెమరువేయుట, నీరుత్రాగుట మానును. మందముగానుండును. నోరుగాని, కన్నుగాని, పరీక్షించినయెడల ఎర్రగా కందియుండును. ఈస్థితిలో నోరుపరిశీలించినయెడల తెల్ల పొక్కులుకనబడును. ఈపొక్కులే జాడ్యమునకు ముఖ్యమైనగుర్తు. పైతీవ్రజ్వరమువలన పశువునల్లకప్పువేయును. ఇంకను ఇతర లక్షణములుకనపడకుండగనే మృతినొందవచ్చును. లేనియెడల కన్నులవెంట, ముక్కులగుండ, నీరుకారుట, దాహముయెక్కువగానుండుట తరువాతపారుకొనుట కనుపడవచ్చును. ఈస్థితియందు రోగముతగ్గినయెడల పశువునకు ఆరోగ్యము కలుగవచ్చును. రోగము తిరుగనియెడల కండ్లుపుసులుకట్టును. ముక్కురంధ్రములలో చీమిడి ఉండలుండలుగా గడ్డలుకట్టును. పశువు కొసి దగ్గుదగ్గును. నోటిలోపల ప్రథమదశలో కనుపడిన తెల్లనిపొక్కులుపగులుటచే ఎర్రని పుండ్లుగనుండును. పశువుశరీరముమీద వెంట్రుకలులేనిచోట అనగా పొదుగు, తొడలమధ్య చోట్లనుండు పొక్కులు చితికి పుండ్లగును. తర్వాత ఒకటిరెండుదినములలో విరేచనములందు జిగట కూడకనుపడవచ్చును. క్రమముగా పశువు నీరసపడి లేవలేనిస్థితికి వచ్చి చివరకు చనిపోవును. ఈ



వ్యాధి ప్రారంభించినది మొదలు చనిపోవువరకు సామాన్యముగా ఒకవారముదినములుపట్టును.

## చికిత్సలు

పరా :— ఈవ్యాధికి ఔషధసంబంధమైన చికిత్సలకన్న సంరక్షణ సంబంధమైన చికిత్సలు ముఖ్యముగా చేయవలెను. పశువునకు చలిగాలి తగులనీయక, వర్షమునకు తడియనీయక, గాలి వెలుతురు ఉండు ప్రదేశములలో కట్టియుంచవలెను.

జాడ్యము ప్రారంభమైన వెంటనే

1 పాతచింతపండు — 15 తు
ఉప్పు — చేరెడు ( 15 తు )
పులినీరు — చాలినన్ని
కలిపిగొట్టముతో పోయవలెను.

లేనియెడల

2 సీమ అవిసెనూనె — 25
మంచినూనె — 25

కలిపి త్రాగించవలెను.

షరా:—పచ్చిమేత మెత్తనిది వేయవలెను. ఎండి గడ్డి గాని, గట్టిపదార్థములుగాని పెట్టగాదు.

విరేచనములు ఎక్కువై పశువు బలహీనమగునేని

1 కార్బాలిక్ ఆసిడ్ — $\frac{1}{6}$ తు
వరిగంజి — పావుసేరు
కలిపి రెండు పూటలు ఇయ్యవలెను.

పైవస్తువులు దొరకనిచో

2 పొటాసియం పర్మాంగనేటు $\frac{1}{4}$ తు
నీరు పావుసేరు

పశువుయొక్క వయస్సునుబట్టి కలిపి గొట్టముతో ఉదయ సాయంకాలములందు ఈయవలెను.

వేడినీటిలో గుడ్డనుముంచి ఆ గుడ్డను పిండి, కండ్లను, చీమిడి మొదలగునవి లేకుండ శుభ్రముగా తుడిచివేయవలెను.

నోటిలోని పుండ్లకు

పటిక — $2\frac{1}{2}$ తు
నీరు — 50 తు
కలిపి నోరుజాగ్రత్తగా కడుగవలయును.

ఆహారవిషయమై యెక్కువ శ్రద్ధకలిగి యుండవలెను. మేతమేయుచో కొంచెము పచ్చిమేత వేయవలయును. లేనియెడల బియ్యపునూకల జావగాని, బార్లి బియ్యపుగంజిగాని, ఒకటి రెండుసేర్లవంతున అప్పుడప్పుడు దినమునకు రెండు మూడుసార్లు పెట్టవలెను. పశువు తినకుంటె తాను త్రాగిన



యెడల విస్తారముగా లోపలికి పోయకూడదు. కొంచెము బలవంతముమీద పెట్టవచ్చును.

షరా:—వ్యాధి తగిలిన పశువు మలమూత్రములు విడిచిన స్థలములలో కొంచెము చెత్త మొదలగునవి వేసి తగులబెట్టవలెను. చనిపోయిన పశువును కోసినయెడల జాడ్యము వృద్ధియగునుగాన పూడ్చిపెట్టుటయే మంచిది.

ఇంకను తదితర చికిత్సలు.

1 ఎలుగుబంటి నెత్తురు — అరతులం
(షాపులలో దొరకును)
కలినీరు — అర్ధసేరు
కలిపి త్రాగించుము.

దొరకనిచో

2 మోదుగ పువ్వు — 3 తు
కల్లుగాని కలినీరుగాని — అర్ధసేరు
కలిపి పోయుము.

లేక

సీమసున్నము — 3 తు
కవిరి — $2\frac{1}{2}$ తు
మాచికాయలు — $2\frac{1}{2}$ తు
కలినీరు — అర్ధసేరు
కలిపి త్రాగించుము.

# దొమ్మరోగము.

## ( *Anthrax* )

ఈ వ్యాధియే పలువిధములుగ నుండును.

దీనినే ప్లీహాసంబంధమైన జ్వరమందురు.

స్వభావము, వ్యాపకము;— ఈ వ్యాధి కలిగించు సూక్ష్మజీవులు మట్టిలో కలిసియుండును. ఈరోగములు జ్యేష్ఠాషాఢ మాసములలో ఎక్కువగానుండును. సూక్ష్మజీవులు బురదగానుండు నేలలో జేరి మిక్కుటముగానుండును. ఈసూక్ష్మజీవుల గుడ్లు సీలుచేసిన గొట్టములో పెట్టి కాపాడగా 22 వత్సరములవరకు బ్రతికియుండెనని లూయిపాస్టరు దొరగారు చెప్పుచున్నారు. పల్లపునేలలోనుండు గడ్డివేళ్ళను ఈ సూక్ష్మజీవులంటుకొనియుండి పశువులు మేయునపుడు ఆగడ్డితో కూడ శరీరములోనికి ప్రవేశించును. అప్పుడు ఈరోగము తటస్థించును.

లక్షణములు:— ఈవ్యాధిలక్షణములు కనపడకుండగనే అకస్మాత్తుగా చనిపోవుటయు కలదు. అట్లుగాక లక్షణములు కన్పడిన యెడల జంతువు తీవ్రమైన జ్వరము (106, 107 డిగ్రీల వేడిమి) వలన కదలుటకు ఇష్టములేక వణకుచుండును.

వెండ్రుకలు నిక్కబొడుచుకొని యుండును. చొంగ కారును. నెత్తురుపారుకొనును, కొన్నిటికి కడుపుబ్బును. అప్పుడు



కండ్లు తెరచి ఊపిరి ఆడకపోవుటచే నాలుక జారవిడుచును. ఈ లక్షణములు చనిపోవుటకు ముందు కలుగును. చచ్చినవెంటనే (1) కడుపు బాగుగా ఉబ్బును. (2) కండ్లు మూతపడక కయో నీరు కారుచుండును. పై రెండు గుర్తులు కనుపడినయెడల దొమ్మవల్ల చనిపోయినదని తెలిసికొనవలెను. తరువాత ఆపశువును ఏమాదిగవానికిని కోయించక పాతిపెట్టించవలెను.

## చికిత్సలు.

పశువులకువచ్చు ఈ దొమ్మరోగమునకుకూడ టీకాల రసము తయారుచేసి బొలుసుగాదిరి చర్మముక్రింద ఎక్కించిన యెడల సంవత్సరమువరకు ఈ వ్యాధి రాదనియు, హాంగేరి దేశములో దొమ్మవ్యాధి తీవ్రముగా నున్నపుడు ఈటీకారసము 750 పశువులకు ఇంజెక్షన్ చేయబడినదనియు, అట్లుచేసినపిదప నూటికి 1 వంతున మాత్రమే మృతినొందుచుండెననియు, అంతకుపూర్వము నూటికి 25 వంతున మృతినొందెననియు శ్రీ ఎడ్వర్డుజెన్నరు దొరగారు చెప్పుచున్నారు. కనుక రైతులందరు దీనిని గమనించి పశువులకు టీకాలువేయింతురుగాక!

1

| | | |
|---|---|---|
| వెల్లుల్లిపాయలు (ముద్ద) | — | 1 తు |
| మిరియపుకాయల పొడి | — | 1 తు |
| ఆవాలు ముద్ద | — | 1 తు |
| వేడినీరు | — | పావుసేరు |

కలిపి పెట్టవలెను.

(2)

| | | |
|---|---|---|
| కార్బాలిక్ ఆసిడ్ | — | ⅛ తు |
| వరిగంజి | — | అర్ధశేరు |

కలిపి త్రాగించవలెను.

(3)

| | | |
|---|---|---|
| కర్పూరతైలము | — | 2½ తు |
| సీమ అవిసెనూనె | — | 50 తు |

కలిపి యియ్యవలెను.

(4)

| | | |
|---|---|---|
| ఫినైల్ (ఇంగ్లీషుమందు) | — | ⅛ తు |
| వరిగంజి | — | అర్ధశేరు |

కలిపి పెట్టవలెను,

వరా:—1, 2 గాని 2, 3 గాని 3, 4 గాని ఒక్కొక గంట వ్యవధిగా యియ్యవలెను. వీనిలో నేదోయొకటి మాత్రమే వాడినయెడల ప్రయోజనముండదు. పైనవ్రాసిన ఇంగ్లీషు మందులన్నియు బజారు కొట్లలోను, ఫార్సీ షాపుల లోను దొరకవచ్చును.

## ఇతర చికిత్సలు

"జీవధనరక్షణ" నుండి

వెల్లుల్లిపాయలు
వస



(5)

ఓమము
దుష్టుపాకు
వాయింటాకు
తుమ్మిఆకు
బాడిసపాకు

సమాన భాగములుగా తెచ్చి నూరి రసముతీసి పశువు యొక్క రెండుముక్కురంధ్రములలో పోయవలెను. అరగంట సేపుండి ముచ్చిలిగుంటమీద అడ్డముగా ఒకవాత, నిలువుగా మరియొకవాత (అనగా + ఈగుర్తువలె వేయవలెను.)

తరువాత వెంటనే
నల్లజీలకర్ర
మిరియాలు
పసుపు
వెల్లుల్లిపాయలు
వేపాకు
కుప్పింటాకు
వస

సమభాగములుగా తెచ్చి నూరి పిడుచలు చేసి తినిపింపవలెను

"సహదేవపశుశాస్త్రము" నుండి

(1)

| | | |
|---|---|---|
| కరక్కాయలు | — | 1 తు |
| తాడికాయలు | — | 1 తు |
| ఉసరిక పప్పు | — | 1 తు |
| శొంఠి | — | 1 తు |

పిప్పళ్లు — 1 తు
మిరియాలు — 1 తు

తెచ్చి నూరి సోలెడు గేదెపేడ రసములో కలిపి, కాచి మూడు గొట్టములు పోసిన దొమ్మలు మానును.

లేనియెడల

(2) ఎలుగుగొడ్డు నెత్తురు ... ½ తు
ఉప్పు ... చేరెడు
సొంఠి పొడి ... 2 తు
కరిదూపము ... చేరెడు
నల్లమేక పంచితము ... సోలెడు

కలిపి ఇచ్చినచో దొమ్మలు పోవును.

(3) లేక

మోదుగ పువ్వు ... 3 తు
కలినీరు ... అర్ధశేరు

కలిపి తాగించవలెను.

4) లేక

కరిదూపము ... పిడికెడు
సున్నము ... 2 తు
నీరు ... అర్ధశేరు

కలిపి తాగించవలెను.

అట్లు కానిచో

ఎడమప్రక్క ఎముకసందున, రొమ్మున, ముక్కుమీద తోకక్రిందను, వాతవేసిన నెమ్మదియగును.



(5) వాడుకలోనున్న చికిత్సలు

తుంగుడుకాయల రసము ... 2 గొట్టములు
లోపలికి పోయును.

(6) లేక

సారాయి ... అర్ధసీసా
తెచ్చి గొట్టముతో పోయును.

(7) కారవునీరుగాని, సున్నపు తేటగాని, పశువులయొక్క జబ్బునుబట్టి గొట్టముతో లోపలికి పోయును.

లేక

(8) కల్లుబెల్లము — సవాసేరు
వేయించిన ఉలవలు — సోలెడు
వేడినీళ్ళు — సేరు

తెచ్చి కలిపి గొట్టముతో పోయవలెను.

లేక

(9) కల్లుబెల్లము — సవాసేరు
మనుష్యుల మూత్రము — అర్ధసేరు
వేయించిన వులవలు — సోలెడు

కలిపి పెట్టవలెను.

వావులు కాన్పించిన యెడల నిమ్మముల్లుగాని, బలుసు ముల్లుగాని తెచ్చి ఆవావు పైన సూక్ష్మముగా గుచ్చుము.

# నెరడిదొమ్మ

## (Anthrax)

పశువులకు ఈవ్యాధి కలిగినయెడల మేత, నెమరు మానును. నెరడిగుండె వాచును. క్రమక్రమముగా చిక్కిపోవును. సరియైన చికిత్సచేయనియెడల రొమ్మునకడ్డముగా తిరికి వూపిరియాడక చనిపోవును. ఈవ్యాధి 24 గంటలు మొదలు 7, 10, 30 రోజులవరకు పశువులను బాధించును.

### చికిత్స

కొబ్రిపిండి — 4 తు
కలిదూపము — 2 తు

తెచ్చి నూనెలో కలిపి ముక్కులలో పోయవలెను తర్వాత వెనురాకు పసరు దినమునకొక గొట్టమువంతున పది దినములు త్రాగించవలయును.

లేక

(౨) మోదుగపువ్వు — 3 తు
కలినీరు — ½ సేరు

కలిపి త్రాగించును.

లేక

(౩) దిరిసెనచెక్క రసము — 10 తు
ఆవుపాలు — ¼ సేరు
కల్లీరు — ¼ సేరు

కలిపి దినమునకొకసారి 7 దినములు త్రాగించును.



# గుండెదొమ్మ

## (Anthrax)

దీనినే మనవారు తిరుగుడు దొమ్మ, మిడిదొమ్మ, గుండెదొమ్మ అని చెప్పుదురు.

స్వభావము, వ్యాపకము;—ఇదియొకవిధమైన సూక్ష్మజీవివలన కలుగును. ఈసూక్ష్మజీవి ప్రాణవాయువు లేనియెడల జీవించజాలదు. జీర్ణకోశము తగినంతపని చేయకపోవుటచే ఈవ్యాధి కలుగును. ఈవ్యాధి తగిలిన పశువు అకస్మికముగా చచ్చిపోవును. లేదా ఒకటిరెండు దినములకు తర్వాత తీక్ష్ణమైన గుణములు పుట్టి మృతినొందును. ఈవ్యాధి తగిలిన పశువులు సామాన్యముగా బ్రతుకవు.

లక్షణములు:—గుండె చెడిపోవును. ముక్కులవెంట చొంగ కారును. ముక్కు రంధ్రములమీద నొకవిధమైన వాపు పుట్టి క్రమముగా పెద్దదగును. మూతియు లావుపాటును. అప్పుడు ఊపిరి పీల్చుట కష్టముగానుండి చొంగ ఎక్కువగా పడును. పశువు సల్లకష్ట వేయును. జ్వరము తీవ్రముగానుండును. కొన్ని పాటుకొనును. ఇక రెండుగంటలకు చచ్చిపోవుననగా నొకవిధమైన గొంతుకుప్పి ఊపిరియాడదు.

### చికిత్స

ఈవ్యాధికి ముఖ్యమైన గుర్తు మూతిమీద వాపైయున్నది. ఈవాపు పుట్టకముందే చికిత్సచేయవలెనుగాని తరువాత లాభములేదు. గుణము కనిపెట్టి మందు వేయవల

యునుగాని తెలిసి తెలియని వైద్యులను తీసికొనివచ్చి అనవసరముగా మందులు వేయించుటవలన, అపాయముకూడ రాగలదు.

### వాపు పుట్టకముందు

(1) కర్పూర తైలము — $2\frac{1}{2}$ తు
సీమ అవిసెనూనె — 50 తు
కార్బాలిక్ ఆసిడ్ ... $\frac{1}{8}$ తు
వరిగంజి — అర్ధసేరు
కలిపి యియ్యవలెను.

### పైక

(2) ఎలుగుబంటి నెత్తురు — $\frac{1}{2}$ తు
కలినీరు ... $\frac{1}{2}$ సేరు
కలిపి త్రాగించుము.

### వాపుకు

ఆవాలపిండి, వెల్లుల్లిపాయలు, వేడినీళ్ళతో చిక్కగా కలిపి, దట్టమైన గుడ్డమీదగాని, కాగితముమీదగాని సూక్ష్మముగా పూయవలెను. తరువాత ఆపట్టీవేసి, పైన ఒక కంబళి గుడ్డకు కోసి కట్టి అరగంటసేపుంచి తీసి పైన కొబ్బరినూనె రాసిన తగ్గవచ్చును.

### పైక

సూరేకారం ... 2 తు
పొగాకు ... $\frac{1}{4}$ తు
కర్పూరం ... $\frac{1}{2}$ తు



ఆముదము ... 20 తు
కలిపి వాపుమీద పట్టు వేయుము

## చలిదొమ్మ
## (*Anthrax*)

ఈరోగము తొలకరి వర్షములు కురిసినతరువాత ఆరంభమగును. పర్రినేలలందును, బురదనేలలందును ఈవ్యాధి ప్రబలును. ఈవ్యాధిగల పశువు కడుపులో సూక్ష్మజీవులు ప్రవేశించును. తరువాత అవి రక్తములో చేరి వ్యాధిని వృద్ధి చేయును. పశువునకు 106, 107 డిగ్రీలవరకు జ్వరముండి అపరిమితమైన చలిచే బాధపడును. పశువు గజ గజ వణకుట, వెండ్రుకలు నిక్కబొడుచుట, కండ్లు గిర గిర త్రిప్పుట, పారుట, బొబ్లుకార్చుట మొదలగు లక్షణములుండును.

## చికిత్సలు

"జీవధన రక్షణి" నుండి

(1) కప్పల ఇగుళ్ళు
కక్కపాలాకు
గాడిదగడపాకు
జటామాంసి
తెల్లగడ్డలు
} పిడికెడు వంతున.

తెచ్చి అర్ధసేరు వేడినీటిలో కలిపి త్రాగించుము.

శేర

(2) పెద్దజంతువునకు ... బుడ్డి (50 తు) సారాయి
చిన్నజంతువునకు ... (అరబుడ్డి 25 తు) ,,
దూడకు ... పావుబుడ్డి (12½ తు ,,
ఇచ్చువలయును.

శేర

(3) ఆవు పంచితము మానెనుగాని, సోలెనుగాని, పశువు యొక్క వయస్సునుబట్టి లోపలికి పోయును.

## పాలదొమ్మ
## (Anthrax)

ఇదిదూడలకు తరచుగా సంభవించురోగము. పాలుకుడుపులో పీరుకొనుటచే నిదురపాజాలదు. ఆలసిపోవును. మందమతిగానుండును.

చికిత్స

గలిజేరాకురసము — 4 తు
పెన్నేరుగడ్డ — 4 తు
కలినీరు — ¼ సేరు

తగినంత కలిపి త్రాగించవలెను.

మరా:—అంత్రకు నెమ్మది కానిచో రక్తులువేయుట మంచిది.



## జబ్బవాపు
## (Black Quarter)

దీనినే కురమ, జబ్బవాపు, మూడవాపు, అనిపలుతెరంగులుగా చెప్పుదురు.

స్వభావము; వ్యాపకము:—ఇదియును ఒకవిధమైన అంటువ్యాధి. ఈవ్యాధిని కలిగించు సూక్ష్మజీవి నీరునిలిచి బురదగానుండు పల్లపు ప్రదేశములలోనుండును. అట్టిప్రదేశములలో మొలచిన గడ్డి మేయుటవలనగాని, నిలిచియున్న నీరు త్రాగుటవలన గాని ఈరోగము శరీరములో ప్రవేశించును. కాబట్టి తరచుగా ఈవ్యాధి వర్షాకాలములో ఆరంభమై శీతాకాలము వరకుండును. అనగా శ్రావణమాసము మొదలు మార్గశిరమాసము మధ్యవరకు కనబడును. ఈరోగము తరచుగా లేతవయసులోనున్న పశువులకు తీవ్రముగాసోకును.

లక్షణములు:—వ్యాధిగలిగిన పశువు మిగిలినవానితో నుండక, ప్రత్యేకస్థలమందుండును. పశువు మేతమేయక మందముగా నుండును. నడచునపుడు కొంచెము కుంటును. జాగ్రత్తగాచూచినచో, ముందుజబ్బలమీదగాని, వెనుకతొడలమీదగాని, ఇంకను శరీరముయొక్క భాగమునైననుగాని, కొంచెము వాపుపుట్టును. ఆవాపు ఎక్కువ వేడిగానుండును. అదిత్వరలో చుట్టును వృద్ధిపొంది పశువును కదలకుండునట్లు చేయును.

మరికొంతసేపటికి ఆవాపు పైకి పొంగినట్లు కనబడును. అప్పుడు ఆవాపుమీద చేతితో తట్టినయెడల బురబురలాడును. వాచిన ప్రదేశముయొక్క చర్మముక్రింద గాలియున్నట్లు స్పష్టముగా తెలియును. కోసి చూచినయెడల అచ్చటి మాంసమంతయు క్రుళ్ళియుండును. పులిసిన నురుగువంటి ద్రవము కారును. ఈవాపునుబట్టియే జబ్బవాపు అని పేరు కలిగినది. పశువు వణకుచుండుట, పేడ ఉండలుండలుగా వేయుట, పైచర్మము బిగిసియుండుట, నీరు త్రాగకుండుట, ఊపిరి వడిగా విడుచుట, జంతువు మూలుగుట, వాపు నల్లనివర్ణముగా నుండుట మొదలగు లక్షణములతో కూడుకొని యుండును. వాపే ఈవ్యాధియొక్క ముఖ్యలక్షణము.

## చికిత్స

(1) కార్బాలిక్ ఆసిడ్ — $\frac{1}{8}$ తు
వరిగంజి — పావుసేరు
కలిపి త్రాగించవలెను.

పరా :—వాచిన ప్రదేశమును కత్తితోకోసి క్రుళ్ళిన మాంసమును తీసివేసి కర్పూరతైలము రాయవలెను. కొంచెము కార్బాలిక్ లోషనుతో కడుగవచ్చును. కాని సాధారణముగా ఈ వ్యాధితగిలిన పశువుయొక్క రోగము తిరుగుట బహు కష్టతరము. అందుచే ఎక్కువ చికిత్సలవల్ల ఉపయోగము లేదు.



"జీవధన రక్షణి" నుండి

(1) జిల్లేడాకు పసరు — పావుసేరు
దుష్టపాకువసరు — పావుసేరు
కలిపి లోపలికి పోయుము.

వాపు పైకి కనపడిన యెడల జిల్లేడుపాలు, ఆముదము, కలిపి ఆవాపుపైనరాచి సూదముల్లుతోగాని, పేనాకత్తితోగాని ఆవాపుమధ్యగా చీల్చవలయును. తరువాత పైరెండు పసరులు కావలసినంతవరకు తీసికొని తడిసున్నము ఎక్కువగా దానిలో కలిపి పశువుదేహమంతటను పూయవలెను.

## ఇతర చికిత్సలు.

(1) పుట్టమన్ను
వాపిలాకు పసరు
కలిపి ఆవాపుమీద రాయుము.

లేక

(2) దుష్టపాకు పసరు శరీరమునకు పూతపూసి ఆకాడలు కంటె లాగున మెడకుచుట్టుము.

లేక

(3) ఉమ్మెత్తాకు పసరు బాగుగా వాపులకుపట్టించుము.

"సహదేవ శాస్త్రము" నుండి

(1) మేకపాలులో పసుపు పొడిచేర్చి పశువునకు త్రాగించిన వెంటనే రోగమునశించును.

లేక

2) దుష్టపుతీగె, గాడిద ఎముక తెచ్చి మంటలోకట్టి ఎడమవైపున పిడికిబూడిద రుద్దవలెను.

లేక

(3) దుష్టుపాకురసము — పావుసేరు
సారాయి — రెండు డ్రాములు
కలిపి త్రాగించవలెను.

# గురకరోగము.

దీనినే గొంతుకవాపు, గొంతుమాద, కంఠమాద, గొంతురోగము అని పలువిధములుగా చెప్పుదురు.

స్వభావము, వ్యాపకము:— ఇదియొక అంటువ్యాధి. ఇదియొకవిధమైనసూక్ష్మజీవిచే కలుగుచున్నది. ఈసూక్ష్మజీవి పల్లముగను, అనారోగ్యముగను, తేమగను ఉండునట్టి పర్రనేలలలో కాన్పించును. అట్టిప్రదేశములో మొలచు గడ్డిలోగాని, త్రాగునీటిలోగాని యుండి పశువుయొక్క శరీరములో ప్రవేశించును. ఈవ్యాధి ముఖ్యముగా గేదెలకును, దున్నలకును, లేగలును. అందువలన దీనిని దున్నల ప్లేగని చెప్పుదురు. వర్షాకాల ప్రారంభములోనే ఈవ్యాధి కనపడును.

లక్షణములు:— పశువునకు తీవ్రమైన జ్వరము (106, 107 డిగ్రీలవఱకు) వచ్చును. మేతమానును. మందమతిగానుండును. ఊపిరియాడుట కష్టముగానుండును. గొంతుకవద్ద



కొంచెమెక్కువ వేడిగానుండి స్వల్పమైన వాపుకనబడును. ఆ వాపు త్వరలోనే హెచ్చును. వాపుహెచ్చినకొలది పశువునకు ఊపిరి యాడుట కష్టముగానుండును. ఈబాధవలన పశువు త్వరలో చనిపోవును. ఈవాపు గొంతుకవద్ద కలుగుటవల్ల ఈ రోగమునకు గొంతుకమాదయనియు ఊపిరి యాడకపోవుట వల్ల గురకరోగమనియు చెప్పుదురు. ఈవ్యాధియందుకొన్నిపశువులకు ప్రేగులు తీవ్రముగా కందిపోయి, మలద్వారమున నెత్తురు కూడ బయలువెడలును.

మరా;— వ్యాధితగిలినపశువును ఆరోగ్యముతో నున్న పశువులతోనుంచక దూరముగానుంచు ప్రత్యేకస్థలము లందుంచుట శ్రేయస్కరము.

## చికిత్సలు.

ఈరోగము సామాన్యముగా చికిత్సకులొంగదు. ఈవ్యాధి ఆరంభించిన త్వరలోనే పశువు చనిపోవును.

అవకాశము కలిగినపుడు

(1) కార్బాలిక్ ఆసిడ్ — అరతులం
వరి గంజి — పావుసేరు
కలిపి వెంటనే త్రాగించవలెను.

అది దొరకనియెడల

(2) పొటాసియం పర్మాంగనేటు — $1\frac{1}{2}$ తులం
నీరు — అర్థసేరు

కలిపి వెంటనే త్రాగించవలెను.

ఇదియును దొరకనియెడల

(3) ఫెనైల్ (ఇంగ్లీషు మందు) — 3 తు
గంజి పావుసేరు

కలిపి పశువుయొక్క వయస్సునుబట్టి మోతాదు ఇయ్యవలెను.

పారుడు ఎక్కువై నీరస స్థితిలోనున్న పశువునకు

| | | |
|---|---|---|
| సారాయి | — | 10 తు |
| సొంటిపొడి | — | $1\frac{1}{2}$ తు |
| నల్ల మిరియాల పొడి | — | $\frac{3}{4}$ తు |
| నూకల జావ | — | 10 చటాకులు |

కలిపి అవసరమున్నయెడల 4-గంటల వ్యవధిలో ఇయ్యవచ్చును.

ప. రా :—పచ్చిమేత వేయవలెను. మేత మేయని స్థితిలో నూకలజావకాచి దానిలో కొంచెము ఉప్పు కలిపి పెట్టవలెను.

మరియొక చికిత్స.

ఆరంభములోనే ఎర్రగా కాలిన యినుప కొడవలితో గొంతుక దగ్గరనుండే వాపుమీద మూడు వాతలు వేయుటవలన అప్పుడప్పుడును మనదేశములో కొన్ని పశువులకు వ్యాధి కుదురుచున్నది.



# గాళ్లు.

## (Foot and Mouth diseases)

కాలికుంటు, కాలిగాళ్ళు, నోటిగాళ్ళు, లేక కాలినోటి గాళ్ళు అని చెప్పుదురు.

స్వభావము, వ్యాపకము:—ఇది అంటు జాడ్యమై యున్నది. ఈరోగము దేశమంతట వ్యాపించి యుండును. ఈజాడ్య సంబంధమగు విషము మేత, నీరు, గాలిమూలముగా దేహములో ప్రవేశించి మూడుదినములు దాగియుండి నాల్గవనాడు బయలుబడును. ఈవ్యాధి కొన్ని పశువులకు కాళ్ళకుగాని, నోటికిగాని రావచ్చును. మరికొన్నిటికి నోటికి, పొదుగునకు, కాళ్ళకుగూడ రావచ్చును.

దీనివలన పశువునకు ప్రాణాపాయములేదుగాని చాల బాధపడును. సేద్యపుపశువులకు ఆటంకము కలుగజేయును. రోగము తగిలిన గొడ్లను కదిలించుట తగదు. అట్లుచేయించినచో కాళ్లయొక్క గొరిజలూడిపోయి కగికిమూలినదగును.

లక్షణములు:—రోగము తగిలిన పశువులకు ప్రథమములో నోరు కొంచెము వెచ్చగానుండును. నోటిలోని చర్మము కందినట్లుండును. నోటినుండి నురుగుకట్టిన చొంగ కారును. చిన్నచిన్నపొక్కులు ప్రారంభమై ఎదిగి కలిసి పెద్ద పుండ్లుగా మారును. కాలిగిట్టల మధ్యనుగూడ ఈపొక్కులుండును. ఈ రెండు లక్షణములను బట్టియే ఈవ్యాధికి పేరు

గలిగినది. నోటిలో పుండ్లుండుటవలన మేత నములకుండును. కాలి గిట్టలలోని పుండ్లవలన నడువలేదు. కొమ్ములోపల పుండ్లున్నయెడల కొమ్ములు వాలిపోవచ్చును. పాడిపశువుల పొదుగులమీద చన్నులమీదగూడ ఈపొక్కులు బయలుదేరును. అట్టి పశువులు పాలీయవు. అజాగ్రత్తగానుండుటచేతను ఆహారము సరిగా పెట్టకపోవుటచేతను, చచ్చిపోవచ్చునుగాని, ప్రత్యేకముగా ఈవ్యాధివలనమాత్రము చావవు. కాలిగిట్టల మధ్యనున్న పుండ్లు జాగ్రత్తగా చూడకపోయిన గిట్టలు రాలిపోవును.

## చికిత్సలు

(1) పెట్లుప్పు — $\frac{1}{3}$ తు
ఉప్పు ... $2\frac{1}{2}$ తు
వేలవేము ... $2\frac{1}{2}$ తు
మంచి బెల్లం ... 10 తు

కలిపి జ్వరము తగ్గువరకు దినమునకు ఒకసారివంతున ఇయ్యవలెను. అవసరమైనయెడల రెండవసారి ఇయ్యవలెను.

(2) పటిక లేక వెలిగారపు పొడి ... $1\frac{1}{3}$ తు
వేడినీరు ... 50 తు

కలిపి దినమునకు రెండుసార్లు నోటిపుండ్లు కడుగవలెను.

వరా:— కాలిపుండ్లకు స్వదేశవైద్యులు రాతిచెక్క, తుమ్మచెక్క తెచ్చి నీటిలోవేసి బాగా కాగించి గోరువెచ్చనినీటితో కాళ్లు పుండ్లు కడిగించెదరు. ఇదియును మంచి పద్ధతియై యున్నది.



### కాలిపుండ్లకు

(1) మైలతుత్తపుపొడి ... $\frac{1}{3}$ తు
వేడినీరు ... 50 తు
కలిపి కడుగవలెను.

### లేక

(2) ఫినైలు — 1 భాగము
నీరు ... 100 భాగములు
కలిపి కడుగవలెను.

### కడిగినతరువాత

మైలతుత్తము — 1 భాగము
తారు — 100 భాగములు

కలిపి పుండ్లమీద రాయవలెను. అట్లు రాచినయెడల ఈగలు మొదలయినవి వ్రాలవు.

వరా:— నోటిలోను కాళ్ళలోను ఉండు పుండ్లమీద ఈగలువాలి పురుగులు పట్టును. కాబట్టి ఈగలు వాలకుండ చూచుట ముఖ్యమైనపని. నోటిలోనిపుండ్లవలన పశువు మేతమేయక క్రమముగా కృశించును. కాబట్టి బలము తగ్గకుండుటకు మెత్తని పచ్చిగడ్డి వేయవలెను. ఆగడ్డి తిననియెడల బియ్యపునూకల గంజి కాచి దానిలో వుప్పువేసి త్రాగించవలెను. అట్లుత్రాగనియెడల కొంచెము లోపలికి గొట్టముతో పోయవలయును.

"జీవధనరక్షిణి" నుండి

## జ్వరము నివారించుటకై

| | | |
|---|---|---|
| సురేకారపు ఉప్పు | — | $1\frac{1}{2}$ తు |
| సముద్రపు ఉప్పు | — | $2\frac{1}{2}$ తు |
| నేలవేము పొడి | — | $2\frac{1}{2}$ తు |
| బెల్లము | — | 10 తు |
| వేడినీరు | — | అర్థ సేరు |

కలిపి రెండు వేళల జ్వరము తగ్గువరకు త్రాగించవలెను.

పొదుగుమీద, గిట్టలసందున, నోటిలోని పుండ్లకు

| | | |
|---|---|---|
| పటిక | — | $1\frac{1}{4}$ తు |
| వేడినీరు | — | అర్థ సేరు |

కలిపి కడుగవలెను.

## ఈగల బాధ ఎక్కువగానున్నచో

కిరసనాయిల్

మంచినూనె

సమానముగా కలిపి పుండ్లమీద పూయవలెను.

"స్వదేశ వైద్యుల" చికిత్స.

పచ్చజొన్నలు — కుంచెడు

మంచి నూనె — వీసెడు

తెచ్చి జొన్నలు తోప (సంకటి)గావండి దానిలో ఈ నూనె కలిపి ముద్దలు చేసి వారము దినములు పెట్టవలెను. దీనినే మనవారు యడ్లకూడు అందురు.



## కాళ్ళజెక్కలకు

తుమ్మచెక్క, రావిచెక్క, తెచ్చి నీళ్ళలో వేసి సల సల కాగనిచ్చి, గోరు వెచ్చగానుండు వరకు ఆరబెట్టిన తర్వాత ఆ నీటితో పుండ్లను ఉదయ సాయంకాలములందు కడుగవలెను. కడిగిన పిదప పుండ్లకు ఆముదము, పసుపు కలిపి రాచినయెడల నెమ్మదించును.

## మరియొక చికిత్స.

ఒకటి రెండు పశువులకు వ్యాధి తగిలిన వెంటనే, వ్యాధి తగలని పశువులకును ఈ దిగువ నుదహరించు చికిత్స చేయవలెను. వ్యాధిలేని పశువులకు వ్యాధి రాకుండ జేయును. వ్యాధి గ్రస్తమగు పశువులకు వ్యాధి నివారణ చేయును.

ఆవుమజ్జిగ — పావు సేరు

మంచినూనె ... నవటాకు

తెచ్చి సోలెడు లేక అరసోలెడు బియ్యపు అన్నములోగాని, ఆరిగ అన్నములోగాని కలిపి రెండు గొట్టములు పోసిన శాంతించును. పశువుల పుండ్లలో బడిన పురుగులు తీసివేసి సీతాఫలపు ఆకు రసముగాని, కర్పూర తైలముగాని, రాసిన పోవును.

లేక గాడిద గడపాకు సైంధవలవణము మిరియముల పొడి కలిపి రాయుము. లేక క్రొత్త సున్నము, ఆముదము కలిపి రాయవచ్చును. లేక నీలిమందు, వేపనూనె కలిపి రాయవచ్చును.

## మరియొక చికిత్స

పశువుల కాళ్ళకు గాలితగిలినపుడు వానిని బురదలో

నడిపించి తీసికొనివచ్చి పశువుల గిట్టలకు పొడిమట్టి కొట్టుట మంచిది.

పురుగులను తీసివేసి వేడినీళ్ళతో కడిగి పుండ్లయందు బాడిదాకు, కరిదూపము, సీతాఫలపుఆకు, హారతికర్పూరము, వీనిని సమభాగములుగా తెచ్చి నూరి పట్టించి కట్టవలెను.

## బొబ్బలతెగులు లేక మశూచి

## (*Variola Sheep*)

స్వభావము; వ్యాపకము;—ఇదియొక విధమైన అంటువ్యాధి. సాధారణముగా అన్నిరకములైన జంతువులకు వచ్చును. ఈవ్యాధి మనుష్యులకు అంటినపుడు మశూచి అనియు లేక స్ఫోటకమనియు చెప్పుదురు. ఈవ్యాధియే పశువుల నుండి మనుష్యులకు వ్యాపించును. ఈరోగముల పశువుతో మందికశువులు కలియుటవలనను పశుల కాపరులు, పాలుపితుకువారు, జబ్బుపశువులను తాకివచ్చి మంచిపశువులను తాకుటవలనను ఈరోగము వ్యాపించును.

లక్షణములు:—జ్వరము కొంచెము వచ్చును. కండ్లనుండి, నోటినుండి నీరుగారును. మేతమేయకుండును. పాలిచ్చుపశువుల పొదుగుమీదను, చన్నులమీదను, దూడల మూతిమీదను, ఎద్దుల తొడలమధ్యను, వెంట్రుకలు లేనిచోట్లను, పొక్కులులేచి క్రమముగా బఠానిగింజలంతై పక్వమై పలుచబారి పగిలి ఒకవిధమైన రసికారును. వీనినే రసికుండలందురు. మనుష్యులకు వేయు టీకాలరసము ఈరసికుండలనుండియే తయారుచేయుదురు. కండ్లలో పొక్కులు లేచినచో దృష్టిపోవును ఈవ్యాధిగొఱ్ఱెకు కనుపడునపుడు వానిదేహముమీద పొక్కులు నాలుగైదు వంతున కలిసిపోయి పెద్దపుండ్లగును. ఈస్థితిలో కొన్ని చచ్చుటయు కలదు. ఈవ్యాధి తగిలి నెమ్మదియైనతర్వాత సాధారణముగా మరల వ్యాధిరాదు.



## చికిత్స

### పేడసరిగా వేయుసియెడల

ఖేదిఉప్పు — 30 తు

సొంటి పొడి — $1\frac{1}{8}$ తు

నీరు — అర్థ సేరు

కలిపి త్రాగించవలెను.

### పుండ్లకు

కర్పూరము — 1 భాగము

కొబ్బరినూనె — 4 భాగములు

కలిపి రాసినతరువాత

వెలిగారపు పొడి

బొగ్గు పొడి

సొంటి పొడి

మైలతుత్తపు పొడి

కలిపి ఆపుండ్లకు అంటించినయెడల వెంటనే మానును.

షరా ;—రోగము ప్రారంభించిన తరువాత పచ్చిమేత మెత్తనిది వేయవలెను. ఆ మేత తినని యెడల జావవంటి పదార్థము ఇయ్యవలెను.

## రక్తమూత్రము (*Red Water*)

దీనినే గోమారులవల్ల గలుగు జ్వరమందురు.

స్వభావము; వ్యాపకము:—ఇది రక్త సంబంధమగు నొక అంటు వ్యాధి. ఒక జాతి గోమారులవల్ల ఈ వ్యాధి ఒక పశువునుండి మరియొక పశువునకు సంక్రమించును. ఈ గోమారులొకవిధమైన విషపదార్థము కలిగియుండును. ఈ రోగము తగిలిన పశువుయొక్క చర్మముమీద ఆ గోమారులు పాకి గాయపరచి ఆ విషపదార్థము ఈ గాయములో వదలివేయును. ఈ వ్యాధివల్ల పశువు వెంటనే చావక క్రమముగా బలహీనత చెంది కొన్ని నాళ్ళకు చనిపోవును.

లక్షణములు :—తాపజ్వరముండును. పశువు గజ గజ వణకును. మేతమానును. దేహము ముడుచుకొనును. మూత్రము నెత్తురువలె ఎఱ్ఱగ వచ్చును. మొదట మలబద్ధకమునుండి తరువాత పలుచగా పారుకొనును. రెండు మూడు దినములలోనే పశువు బలహీనమై పోవును. నాలుగైదు దినములైన తరువాత చనిపోవును.

ఈ వ్యాధి దీర్ఘముగానున్న యెడల కొంచెము జ్వరముండును. అరమేత మేయును. మందముగానుండును. మలబద్ధక



మేర్పడును. ఒకప్పుడు మూత్రము కొంచెమెరుపు రంగుగా నుండును. మధ్య మధ్య పశువు అస్వస్థతగా నుండును. కొద్ది కాలములో పశువు బలహీనమై పోవును.

## చికిత్స

దీనికి "ట్రిపాన్ బ్లూ" అను ఇంగ్లీషుమందులోపలికి ఇంజెక్షన్ చేయుటయే చికిత్స. ఈపనిని మనరైతులు నేర్చుకొనజాలరు. కనుక పశువును పోషించుటయే మనముఖ్యకర్తవ్యము.

**తేలిక విరేచన మగుటకు**

ఎప్సన్ సాల్టు — 80 తు
సొంటిపొడి — $1\frac{1}{3}$ తు
నీరు — $\frac{1}{2}$ సేరు

కలిపి తాగింపవలెను.

**బలమునకు మందు**

అన్నభేది — $1\frac{1}{3}$ తు
ముసిడి విత్తులపొడి — $\frac{1}{3}$ తు
నేలవేము పొడి — $2\frac{1}{2}$ తు
జావ — $\frac{1}{2}$ సేరు

కలిపియివ్వవలెను

మరా:—సీమ అవిసెగింజలు నలుగగొట్టి రెండుసేర్ల నీటిలో కలిపి, కాచి త్రాగుటకు ఇయ్యవలెను. లేనియెడల బార్లిగింజలు నీటిలో వేసి జావకాచి త్రాగించవలెను. గడ్డితినని యెడల నూకలజావపెట్టవలెను.

### తదితర చికిత్సలు

(1) నేరేడుచెక్కఊట — ½ సేరు
నువ్వులనూనె ... ¼ సేరు
కలిపి మూడుపూటల పెట్టవలెను.

లేక

(2) మోదుగపువ్వు ... 5 తు
కలినీరు ... ½ సేరు
కలిపి త్రాగించవలెను.

లేక

(3) పెసర గుగ్గిళ్ళు — సోలెడు
పేరిన నెయ్యి — అర్ధసేరు
కలిపి మూడుపూటలు పెట్టవలెను.

లేక

(4) సారాయి ... 2½ తు
అల్లం ... 5 తు
నల్లమిరియాలు ... ½ తు
నీరు — అర్ధసేరు
కలిపి త్రాగించవలెను.



లేక

(5) వేపచెక్క ... 2½ తు
లవంగపట్ట ... 2½ తు
నూరి పెట్టవలెను.

లేక

(6) కావిరాయి అరగదీసి మూడుగొట్టములు పోయవలెను.

## క్షయ (*Tuberculosis*)

స్వభావము ; వ్యాపకము:—ఇదియొకవిధమైన అంటువ్యాధి. ఈవ్యాధి వివిధమగు జంతువులలోను వ్యాపించును. ఈవ్యాధికి ముఖ్యమగు కారణము సూక్ష్మజీవియే. ఆహారపదార్థముల మూలమునను, గాలిమూలమునను ఈసూక్ష్మజీవి పశువుయొక్క శరీరములో ప్రవేశించును. వ్యాధితగిలిన పశువుయొక్క చొంగలోను, కళ్లెలోను, మలమూత్రములలోను పాలలోను రక్తములోను ఈసూక్ష్మజీవి కన్పడవచ్చును. జబ్బుపశువులు మంచిపశువులతో కలసియుండుటచే ఈవ్యాధి విచ్చలవిడిగా విజృంభించును. కనుక జబ్బుపశువులను వేరుపఱచి ప్రత్యేకస్థలమునందు ఉంచవలెను. ఈసూక్ష్మజీవికి పశువుశరీరము వెలుపల కూడ జీవించుశక్తిగలదు. పశువులకొట్టములు అనారోగ్యకరముగను, అపరిశుభ్రముగను ఉండుటచేత ఈరోగము ప్రబలును. ఈవ్యాధి కొన్నిదినములుగాని, వారములుగాని, యు

<u>లక్షణములు :—</u> ఈ వ్యాధి ముఖ్యముగా శ్వాసకోశములలో వృద్ధిపొందును. దగ్గు ముఖ్యలక్షణము. ఆ దగ్గు మొదట కొద్దిగానుండి క్రమముగా హెచ్చును. పని చేసినపుడు ఎక్కువ ఆయాసముగా నుండును. శరీరము శుష్కించును. జీర్ణశక్తి తగ్గును. అందుచే ఆహారము నెంతపెట్టినను నీరసముగా నుండి కృశించును. నీరసము, దగ్గు, ఆయాసము, క్రమముగా నెక్కువై మృతినొందును. జ్వరముకూడ అప్పుడప్పుడు ఉండుటకలదు. ఈ వ్యాధి తగిలిన పశువు చచ్చిపోవుటకు కొంతకాలముపట్టును. పైన వ్రాసినట్లు శ్వాసకోశములయందేగాక జీర్ణకోశమందు గూడ అభివృద్ధినొందును. అప్పుడు పలుచగా పేడవేయుట, మేత జీర్ణము చేసికొనలేకపోవుట మొదలగు లక్షణములు కనపడును. పాడిపశువైనయెడల పొదుగు గట్టిపడి వాచియుండును. ఆ పొదుగులో పాలు పలుచగను, నీరువలెనుండి ఒకవిధమైన పచ్చసి రంగుకలిగి యుండును. పొదుగు పూర్తిగా చెడునప్పుడు పాలేమియును డవు. ఈ వ్యాధి ముదిరినకొలది ఎముకలు, కీళ్లు ఉబ్బునడుట, బలహీనతచెందుట నడచునపుడు కుంటుట మొదలగు లక్షణములు కనుపడును.

## చికిత్స

ఈ వ్యాధి నిర్ధారణచేయుట బహుదుర్లభము. అందుకొరకు ప్రత్యేకముగా తయారుచేయబడిన 'ట్యూబర్క్యులిన్" అను ఇంగ్లీషు మందొకటి కలదు. అది శరీరములో ఇంజెక్షను చేసినందుచే శరీరమునందు కలుగు మార్పులనుబట్టి ఈ వ్యాధిని కనిపెట్టవచ్చును.



అట్టి పనిని మనవారు చేయజాలరుగాన దానిని గురించి సవిస్తరముగా వ్రాయలేదు. ఈ వ్యాధి గుర్తించిన తరువాత తగు చికిత్సలేదు కాని వ్యాధినిగురించి జాగ్రత్త తీసికొనకపోయినయెడల చాలా నష్టము సంభవించును. ఎందుచేత ననగా ఒక పశువునుండి మరియొక పశువునకు వ్యాపించుటయేగాక, ఈ వ్యాధి తగిలిన పాడిపశువు (ఆవు, గేదె) పాలు ఉపయోగించుటవలన మనుష్యులకును, ముఖ్యముగా చంటి బిడ్డలకును ఈ వ్యాధి తగిలి వారికపాయము కలిగించును. ఇదియే మనము ముఖ్యముగా గమనింపవలసిన విషయము. ఈ సంగతి తెలియజెప్పుటకొరకే ఈరోగమును గురించి యింత శ్రద్ధగా వ్రాయవలసివచ్చినది. కాబట్టి ఈ వ్యాధి తగిలినపశువులను తదితర పశువులతో కలియనీయక దూరముగానుండు ప్రత్యేకస్థలమునందుంచవలెను.

## పొదుగువాపు (Garget)

దీని చేపాలసేర్లు, నాలుకసేర్లు అని చెప్పుదురు

<u>స్వభావము : వ్యాపకము :—</u> ఈ వ్యాధి అంటు సంబంధమైన సూక్ష్మజీవులచే కలుగును ఈ వ్యాధి పాడిపశువులకే తగులును. సాధారణముగా పాలు పితుకునపుడు వాని చేతికి పదునైన గోరుండి అవి గ్రుచ్చుకొనుటచేతను, దూడలు పాలు త్రాగునపుడు కరచుటచేత కలిగెడి గాయములవలనను, లేక పాల ద్వారములవలనను, ఈ సూక్ష్మజీవులు పొదుగులో

ప్రవేశించును. ఏచన్నులో ప్రవేశించునో, ఆ ప్రక్కనంతటను వ్యాధికలుగును. ఇంకను పశువులయందు కొట్టములు మొదలగునవి అశుభ్రతగానుంచుటవలనను, పాలుపితుకువాని చేతులు శుచిగా లేకపోవుట చేతను ఈసూక్ష్మజీవులు పొదుగులో ప్రవేశించును. కొన్ని జంతువులకు పాలు నిలవకట్టుటవలనను, చలిగాలిలోనుంచుటవలనను ఈ వ్యాధి రావచ్చును. ఈనినజంతువుల పొదుగునుండి పాలు తీయనియెడల ఈ వ్యాధి తటస్థించును. ఇది అంటురోగమువలనకూడ కలుగవచ్చును. అందు ముఖ్యముగా క్షయరోగము వలన కలుగును.

లక్షణములు:—జంతువునకు తీవ్రముగా వ్యాధి తగిలినయెడల శరీరమునకు ఎక్కువ జ్వరముకలుగును. మేత, నెమరువేయును. పొదుగు ఎర్రగా కంది చన్నులలో ఒకటిగాని, ఎక్కువగాని, గట్టిపడి, పాలువచ్చుట కష్టముగా నుండును. క్రమముగా పాలు తగ్గును. పాలు పితుకునప్పుడు మొదటకొంచెము పసుపువర్ణముగానుండి తరువాత రక్తపుజీరకలిగియుండును. ఇంకను రోగము హెచ్చినపిదప పాలు చీముగా మారవచ్చును. అప్పుడు పొదుగు క్రుళ్ళి కురుపు ఏర్పడినదని తెలిసికొనవలెను. ఈస్థితిలో పొదుగుయొక్క వేడిమి తగ్గి, చల్లగానుండి, ఆకుపచ్చరంగుగా కనపడును. ఇంకను ఈ వ్యాధి ఎక్కువగా ముదిరిన యెడల చచ్చిపోవచ్చును. కొన్నిపశువులలో ఈ వ్యాధి అంతతీవ్రముగా నుండక పశువు మేతమేయుచు ఆరోగ్యముగానే యుండునట్లుండును. కాని పొదుగు మాత్రము కొంచెము గట్టిగానుండి మామూలుకన్న కొంచెము పాలుతగ్గుచుండును. కొన్నిసాళ్ళకు తిరిగి మనవారు చేయు



వైద్యము వల్లనైనను మామూలు స్థితికి వచ్చుటయు కలదు. ఈ వ్యాధి దీర్ఘముగా నున్న యెడల పొదుగంతయు క్రమముగా చెడిపోయి ఒకటి, రెండు లేక నాలుగు చన్నులనుండియు పాలు రాక ఒక విధమైన పసుపు పచ్చగాపేరిన ఉండలవలెనుండు పదార్థమురావచ్చును. కొద్దికాలమునకు చన్నులవెంబడి ద్రవముకారును. పొదుగు ఎండిపోయి గట్టిగా నుండును.

## చికిత్స

**జ్వరము తీవ్రముగానుండి పేడ వేయనిచో**

| | | |
|---|---|---|
| భేది ఉప్పు | — | 30 తు |
| సొంటి పొడి | — | $1\frac{1}{3}$ తు |
| నీరు | — | అర్థ శేరు |

కలిపి త్రాగించవలెను.

**పశువు మేత మేయక నీరసముగా నున్నచో**

| | | |
|---|---|---|
| నాటుసారాయి | — | 10 తు |
| నల్ల మిరియాలపొడి | — | $1\frac{1}{3}$ తు |
| నూకల జావ | — | $1\frac{1}{4}$ తు |

కలిపి త్రాగించవలెను.

పరా:—నీటిని ఆవిరి వచ్చునంతకు మరుగ కాగనిచ్చి ఒక కంబళి గుడ్డనందుముంచి నీళ్ళుపోవునట్లుగా పిండి ఆ గుడ్డతో పొదుగునకును, చన్నులకును ఒక అరగంటసేపు కాపు తీయవలెను.

పాలురాతి చన్నులు గట్టిపడినపుడు పాలగొట్టము (ఇది పశువుల హాస్పత్రిలో నుండును) పెట్టి చన్నులలోనుండు మలిన పదార్థములు తీయవచ్చును. ఇట్టిపనిని మనవారు చేయజాలరు. పొదుగు చీము పట్టినయెడల పొదుగుకోసి మందు వేయవలసి యుండును. ఇట్లు చేయుట మనకు సాధ్యముకాదు. ఇట్టి ప్రమాదకరమగు వ్యాధులువచ్చినపుడు పశువులను హాస్పత్రులలోనికి తీసికొని పోవుటయే మిక్కిలియుక్తము.

అయోడిన్ తైలమును (Iodine ointment) పొదుగునకు మర్దనచేయవలెను. లేక ఉమ్మెత్తాకులు నీటిలో మరగించి పొదుగునకు వేడికాపు తీయవలెను. ఈరోగము తగిలినపశువును దూరముగానుండు ప్రత్యేకస్థలమున నుంచవలెను. రోగముతగిలినపాడిపశువు పాలుపితికి వెంటనే మందుద్రావకముతో చేతులుశుభ్రపరచుకొనవలెను. అట్లుచేయక ఆచేతులతోడనే ఆరోగ్యముగానుండు పశువుల పాలుపితికిన యెడల వానికి నిష్కారణముగా ఈవ్యాధి సంభవించును. ఈసమయము నందెన్నడును ఏమఱియుండకూడదు.

"సహదేవశాస్త్రము"నుండి

పొదుగు పుచ్చినతోడనే పాలపిండి ఎండలోచూపి పారబోయవలెను.

తరువాత

మిరియాలు — ½ తు
సముద్రపుఉప్పు — ½ తు



వెల్లుల్లి — 1 పాయ
ఉత్తరేణియాకు — ½ పిడికెడు
తెచ్చిమెత్తగానూరి పుండునకు పూయుము.

పరా:— ముఖ్యముగ పుండ్లను కాకులు పొడువగూడదు. పుండ్లమీద ఈగను ముసరనీయగూడదు. ఆపశువును నాకనీయగూడదు. ఇట్లు జరుగుచో పుండ్లుశీఘ్రముగా మానిపోవును.

మనవారు ఈపొదుగువాపునే దృష్టిదోషమని యెంచి వేపచిగురు, ప్రత్తిగింజలు, ఉప్పు తెచ్చికలిపి, పశువునకు ముమ్మారు దిగదుడిచి నిప్పులనుండు వేసినయెడల ఆపశువునకు దృష్టిదోషము తొలగిపోవుననియు తరువాతనుండి చక్కగా పాలిచ్చుననియు చెప్పుదురు.

లేక

నెయ్యి, ఉప్పు, మెత్తగానూరి చూర్ణముచేసి ఆగాయముమీద చల్లి, కొంతసేపుంచిన తరువాత మనుష్యుని సీగుడుతోగాని, వేపాకు కాచిన నీటితోగాని ఆ గాయమును కడుగవలెను.

## నోటిపూత

స్వభావము :— ఇది నాలుగు విధములుగా కలుగుచున్నది. మొదటిది సామాన్యమైనదిగా నుండును. రెండవది

నోరంతయు పెద్ద పెద్ద పుండ్లుగా నగును. మూడవది యొక విధమైన పురుగువల్ల కలుగును. నాల్గవది పాదరసము మొద లగు విషపదార్థములు తినుటచేత రావచ్చును.

లక్షణములు:—నోటిలోపల పలుచని పొరలు ఊడి పోయి పుండ్లు పడును. పశువు చొంగ నెక్కువగా కార్చును.

## చికిత్సలు

నోటిపూత సామాన్యముగా నున్నను, నోటియందంతటను పెద్ద పెద్ద పుండ్లు పడినను వెలిగారముగాని, బోరిక్ ఆసిడ్ అను ఇంగ్లీషు మందుగాని, లేదా పొటాసియం క్లోరేట్ యనునది గాని తేనెలో కలిపి నోటికి పూయవలెను.

పురుగు సంబంధమైన నోటి పూత అప్పుడప్పుడు చిన్న దూడలకు కలుగును. దీనికి వెలిగారము తెచ్చి తేనెతో లేహ్యమువలె కొంచెము గట్టిగా నుండునట్లు కలిపి నోటికి పూయవలెను.

పాదరస సంబంధమైన నోటిపూత విస్తారముగా, పాదరసమును నోటిలో పెట్టుటవలన కలుగును. దీనికి పొటాసియంక్లోరేట్ కలిపిన నీళ్ళతో కడుగవలెను.

పథ్యము:—ఈ వ్యాధిముఖ్యముగా ఆహారవిషయములో కడుజాగ్రత్త తీసికొనవలెను. శాలిధాన్యము దొరకనియెడల



## నెమరుపోట్లఅజీర్ణాహారముతో దట్టమైయుండుట.

(Impaction of the ruman)

స్వభావము:—పశువునకు జీర్ణము కాని మేతతినుటచే ఈవ్యాధి కలుగును. ఆమేత నెమరుకతిత్తిలో నిలిచియుండుటచే, ఆ తిత్తియొక్క చర్మపు బిగువు చెడిపోవును. ప్రతిదినము మేతదొరకక పోవుటవలనను, దొరకిననాడు మితిమీరి తినుటవలనను, ఈవ్యాధి రావచ్చును. పశువు మేతమేసిన తరువాత కావలసినన్ని నీళ్ళు దొరకనియెడల ఈ వ్యాధి రావచ్చును.

లక్షణములు;—పశువు మేత, నెమరు మానును. దేహము ముడుచుకొని యుండును. ఎడమప్రక్క డొక్క ఉబ్బినట్లుండును. అచ్చట వ్రేలుతో నొక్కిన యెడల మెత్తగాగుంట యేర్పడును. ఒక్కొక్కపుడు ఆడొక్క రాయివలె గట్టిగా నుండును. పేడ వేయదు. ఊపిరి ఆయాసముగా విడుచును. కొన్ని జంతువులు గట్టిగా మూలుగును. జీర్ణముకాని ఆహారము మేతతిత్తిలో పులిసిన యెడల గ్యాసుపుట్టి ఆయెడమప్రక్కడొక్క పొంగును. వెంటనే తగిన చికిత్సచేయనియెడల ఊపిరి తిరుగక వెంటనే చనిపోవును.

## చికిత్స

ఈ వ్యాధికి ముఖ్యముగా విరేచనములకు మందియ్య వలెను.

(1) భేదిఉప్పు — 40 తు

సొంటిపొడి — $\frac{1}{3}$ తు

వేడినీరు — $\frac{3}{4}$ సేరు

కలిపి నోటనే త్రాగించవలెను.

పైమందిచ్చిన రెండుగంటలతరువాత

కర్పూర తైలము — $2\frac{1}{2}$ తు

(2) సీమఅవిసెనూనె — 50 తు

కలిపిఇయ్యవలెను.

విరేచనముకానియెడల పైఔషధము మరునాడు ఇయ్యవలెను.

పేడ బాగుగా వేయనియెడల

(3) నాటుసారాయి ... 10 తు

సొంటి పొడి ... $1\frac{1}{3}$ తు

నల్ల మిరియాల పొడి ... $\frac{1}{3}$ తు

తెచ్చి వరిగంజిలోకలిపి ఇయ్యవలెను.

లేక

నవాసాగరము ... $1\frac{1}{3}$ తు

సొంటి పొడి ... $1\frac{1}{4}$ తు

ముసిడివిత్తుల పొడి ... $\frac{1}{3}$ తు

వరిగంజిలో కలిపి త్రాగించవలెను

మరి:— అవసరమునుబట్టి నాలుగైదుగంటల వ్యవధిగా ఇయవచ్చును. పేడవేసి కొంచెము నెమరు వేయుట ప్రా



రంభించిన తర్వాత మెత్తని పచ్చిగడ్డి వేసి, కాచిననీరు త్రాగించవలెను.

తర్వాత క్రమముగా జీర్ణశక్తి వృద్ధిపరచుటకు

ఈ దిగువమందియ్యవలయు.

(4) పెట్లుప్పు — $1\frac{1}{3}$ తు

వాము — $1\frac{1}{3}$ తు

నేలవేము — $2\frac{1}{2}$ తు

ముసిడి విత్తుల పొడి — $\frac{1}{3}$ తు

తెచ్చి పొడిచేసి వరిగంజిలో కలిపి దినమున కొకసారి వంతున కొన్నిదినములవరకు ఇయ్యవలెను.

"జీవధనరక్షిణి"నుండి

(1) బొగ్గు పొడి — 3 తు

మిరపకాయల పొడి — $1\frac{1}{2}$ తు

సారాయి ... 2 డ్రాములు

సున్నపు తేట ... అర్థసేరు

కలిపి మూడుగంటల కొకసారిఇయ్యవలెను.

నొప్పి తగ్గినతరువాత

(2) ఆముదము ... అరసీసా

ఉప్పు ... 4 తు

వేడి నీరు ... అర్థసేరు

తెచ్చి ఉప్పును వేడినీటిలోకరగించి ఆముదము చేర్చి ఇయ్యవలెను.

దీర్ఘకాలవు జాడ్యమైన యెడల

(౩) చీకిరని చెక్కఊట — అర్ధసేరు

సున్నపుతేట — అర్ధసేరు

కలిపి రెండువేళల ఇయ్యవలెను.

దీనివలన నెమ్మది లేనియెడల ఎడమ డొక్కమీది నుండి, బొడ్డు క్రిందుగా కుడి డొక్కమీదికి వాత వేయవలెను. ఆ వాతలు చక్రాకారముగనుండవలెను.

పెద్ద పొట్ట బలహీనమై నందుకు

| | | |
|---|---|---|
| (౪) | సొంటి | ... 1 తు |
| | మిరియాలు | ... 1 తు |
| | కురాసాని వాము | ... 1 తు |
| | మైసాక్షి | ... 1 తు |
| | వావిలి చిగుళ్ళు | ... 1 తు |
| | సారాయి | ... 2 డ్రాములు |

తెచ్చి కలిపి రెండువేళల త్రాగించవలెను.

రెండు దినములైన తరువాత సారాయి తగ్గించి తక్కిన వస్తువుల నిచ్చుచుండవలెను.

పథ్యము :— మెత్తని సారవంతమైన మేత పెట్టవలెను.

# కడుపుబ్బు

## (*Tympanitis*)

స్వభావము :— జీర్ణముకాని పదార్థములు నెమరు పొట్టలో నిలవయుండుటవలన అవి పులిసి ఒకవిధమైన గాలి



పుట్టి కడుపు పొంగును. పశువు మేతలేక దూరప్రయాణము చేసి, వెంటనే నేద్రైన మేత తిని తర్వాత కుడిగి మొదలగు పదార్థములు త్రాగుటవలనను, ఎక్కువగా ఉలవలు చిట్టు మొదలగునవి తినుటవలనను, ఆహారము గొట్టములో తాటి పండ్లు, ఎముకలు మొదలగునవి అడ్డుపడుటవలనను ఈవ్యాధి రావచ్చును.

లక్షణములు :— ఎడమడొక్క ఉబ్బియుండును. ఆ ఉబ్బుమీద వ్రేళ్ళతో తట్టినయెడల గాలియున్న తిత్తివలె మ్రోగును. సకాలములో తగు చికిత్స చేయకపోయినచో తలకు నెత్తురు ఎక్కువగా వ్యాపించును. అప్పుడు ముఖము మీది రక్తనాళములు ఉబ్బును. కన్నులు కనుపడవు. కాళ్ళు స్వాధీనములేక తూలుచు నేలబడి ఊపిరియాడక మూల్గుచు పశువుచచ్చిపోవును. ఈవ్యాధి కొన్నిటికి దీర్ఘముగా నుండును. అట్లుండుటకు అజీర్ణియే కారణము. అట్టిస్థితిలో పశువునకు ప్రాణాపాయము కలుగదు.

# చికిత్స

కడుపు విస్తారముగా పొంగి, శ్వాస ఆడక మూలుగు ఎక్కువగానుండినయెడల ఎడమప్రక్క నడుముఎముక, కడపటి ప్రక్కఎముక, తొంటిఎముక, ఈమూడు ఎముకలకుమధ్య



ఆకారముగా నుండు భాగములో అనగా రమారమి గుంటగానుండు ఎడమడొక్కకు మధ్యస్థానమున యేదైన

పదునుగల ఒక చిన్న చాకువంటి కత్తితో గ్రుచ్చి పావు అంగుళముకంటె ఎక్కువగను, అరంగుళముకంటె తక్కువగను ఉండని రంధ్రముగల ఒక గొట్టమును ఆకత్తితో గ్రుచ్చిన రెజ్జములోనుండి, కడుపులోనికి త్రోసివేసి, అది లోపలికి పోకుండునట్లు పైన చేతితో పట్టుకొనియుండవలెను. అట్లు చేసినయెడల కడుపులోనుండు గాలి, గొట్టమునుండి బయటికి పోవును. అందువలన పశువుయొక్క బాధ చాలవఱకు నివర్తియగును. తరువాత గొట్టము తీసివేయవలెను.

## తరువాత

| | | |
|---|---|---|
| కర్పూర తైలము | — | 3½ తు |
| ముసిడివిత్తుల పొడి | — | ⅓ తు |
| అవిసెనూనె | — | 50 తు |

కలిపి లోపలికి పోయుము.

దీనివలన కొంతవరకు విరేచనము కావచ్చును. అట్లు కానియెడల

| | | |
|---|---|---|
| భేదిఉప్పు | — | 10 తు |
| సొంటిపొడి | — | 2½ తు |
| ముసిడివిత్తుల పొడి | — | ¼ తు |
| వేడినీరు | — | ½ సేరు |

కలిపి త్రాగించవలెను.

పై వస్తువులు దొరకనియెడల

| | | |
|---|---|---|
| మిరపకాయల పొడి | — | 1 తు |



| | | |
|---|---|---|
| సొంటిపొడి | — | 1 తు |
| సారాయి | — | 10 తు |

కలిపి ఇయ్యవలెను.

ఈ వ్యాధి తగిలిన తరువాత పశువుయొక్క జీర్ణశక్తి సరి చేయుటకుగాను :—

(1)

| | | |
|---|---|---|
| పెట్లుప్పుపొడి | — | 1 తు |
| వాము పొడి | — | 1 తు |
| సొంటి పొడి | — | 1 తు |
| ముసిడి విత్తులపొడి | — | ⅓ తు |
| నీరు | — | అర్ధసేరు |

కలిపి త్రాగించవలెను.

పరా :—వ్యాధి కొంచెము తగ్గిన సమయములో బియ్యపు నూకల గంజి, జావ మొదలగునవి పెట్టవలెను. బాగుగాతగ్గినతరువాత పచ్చిగడ్డి పెట్టవలయును.

### "జీవధన రక్షణి" నుండి

ముఖము మీఁది రక్తనాళములు ఉబ్బి పశువునకు శ్వాస కష్టతరముగా నున్నయెడల పదనుగల ఒక పేనా కత్తితో నాళములను నిలువునకు ఒక అంగుళము పొడుగున చీల్చి నెత్తురు తీసివేసినయెడల పశువునకు నెమ్మది కలుగును. రక్తము విశేషించి వచ్చుచున్న యెడల మెత్తని బూడిద గాయమునకు పట్టింపవలెను.

తరువాత

(1) బొగ్గు పొడి — 3 తు
మిరెపకాయలు — $1\frac{1}{2}$ తు
సారాయి — 2 డ్రాములు
సున్నపు తేట — $\frac{1}{2}$ సేరు
మూడుగంటలకొకపర్యాయము ఇయ్యవలెను.

నొప్పి తగ్గిన తరువాత

(2) ఆముదము — $\frac{1}{2}$ బుడ్డి
ఉప్పు — 4 తు
వేడి నీరు — $\frac{1}{2}$ సేరు

తెచ్చి ముందు ఉప్పును వేడినీటిలో కరగించి ఆముదముతో చేర్చి ఇయ్యవలెను భేదిమూలముగా కడుపులోనిమైల పోవును.

"సహదేవశాస్త్రము" నుండి

పాతజొన్నదంటు కాల్చి మసిచేసి ఆమసిని నీళ్ళలో కలిపి త్రాగించినయెడల తగ్గును. లేక కడుపు బాగుగా ఉబ్బినయెడల వేకువజామున పక్షులు వేయు రెట్టలను తెచ్చి నీటిలో కలిపి మూడు గొట్టములు త్రాగించినయెడల తగ్గును.

తదితరచికిత్సలు.

కొబ్బరినూనె- సవాసేరు
తెచ్చి గొట్టముతో లోపలికి పోయుము.

కుప్పలు నూర్చునప్పుడు పశువులు ధాన్యపుకంకులు తినినయెడల నాలుగైదు వంకాయలు పెట్టుదురు. ఈ చికిత్స



అంత తృప్తికరమైనది కాదు.

లేక

(2) సొంటిపొడి $1\frac{1}{3}$ తు
మిరియాలపొడి $\frac{3}{4}$ తు
మెంతులపొడి $1\frac{1}{3}$ తు
కలిపి త్రాగించవలెను.

లేక

(3) సోపుపొడి $1\frac{1}{3}$ తు
జీలకర్ర $1\frac{1}{3}$ తు
ఇంగువ $\frac{6}{4}$ తు
నీరు $\frac{1}{2}$ సేరు
కలిపి త్రాగించవలెను.

లేక

(4) మెంతులపొడి $1\frac{1}{3}$ తు
ఓమము $\frac{3}{4}$ తు
ధనియాలపొడి $1\frac{1}{3}$ తు
నీరు $\frac{1}{2}$ సేరు
కలిపి త్రాగించవలెను.

## అజీర్తి

## (*Indigestion*)

స్వభావము ;— జీర్ణకోశములు చెడుటచే అజీర్తి యేర్పడును. నెమరువేయు ప్రతిజంతువునకు నాలుగు పొట్టలుంగలవు.

కావున అజీర్తి యేర్పడినపుడు నాలుగు పొట్టలలోను జబ్బు యేర్పడవచ్చును లేదా ఒకటి రెండు పొట్టలలో మాత్రమే జబ్బు కలుగవచ్చును. వ్యాధిలక్షణములను బట్టి నాలుగు కోశములలో ఏకోశము చెడిపోయినదియు నూహింపవచ్చును. గడ్డి, చెట్లకొమ్మలు, కల్లుదుబ్బులు, మొదలగువానిని పశువులు తినుటచే, వానిలోని సారవంత పదార్థములు జీర్ణము కాక క్రమముగా జీర్ణకోశములు చెడిపోవును. ఇట్లు జీర్ణకోశములు చెడుటచే అజీర్తి వ్యాధి కలుగుచున్నది,

లక్షణములు ;—ఆకలి తగ్గును. అరమేత మేయును. చక్కగా నెమరువేయదు. పేడ సరిగా వేయదు. కడుపు వెన్నునంటియుండును. క్రమముగా మేతమేయుట, నెమరు వేయుట, పూర్తిగా తగ్గిపోవును. చర్మము నల్లకప్పు వేయును. నోరు దుర్వాసన గలిగియుండును. పశువు నీరసపడి పనిచేయలేదు. నీరసమిట్లు నానాటికి హెచ్చి చివరకు పశువు చచ్చిపోవును.

## చికిత్స

మరా ;—పూర్తిగా మేత మానినయెడల బియ్యపు నూకలగంజిగాని లేక సీతు అవిసెగింజల జావనగాని త్రాగించవలెను. రాతిఉప్పు దొరికినయెడల పశువునకు తరచుగా పెట్టవలెను. మలబద్ధకమెక్కువగా నున్నయెడల విరేచనమునకు మందియ్యవలెను,.

పశువులను జాగ్రత్తగా మేపుచుండవలెను. పశువులకు



వేయు మేత బలమైనదిగను, మెత్తనిదిగను, సులభముగా జీర్ణమగునదిగను ఉండవలెను.

(1) భేదిఉప్పు ... 20 తు
సొంటి పొడి ... 1 తు
వేడినీరు ... ½ సేరు
కలిపి త్రాగించవలెను.

జీర్ణకోశములను బలపరచుటకు

(2) సోడాఉప్పు ... 1 తు
అన్నభేది ... ⅛ తు
నేలవేము పొడి ... 1½ తు
సొంటి పొడి ... 1½ తు
వాము పొడి ... 1½ తు
పెట్లుప్పు పొడి — ¾ తు
నవాసాగరము ... $\frac{1}{10}$ తు
కలిపి రెండు వారములు పెట్టవలెను,

"జీవధనరక్షిణి" నుండి

(3) రేప్పాల ఇగుళ్లు 1 పిడికెడు
పుల్లజెముడు ఇగుళ్ళు 1 పిడికెడు
తెల్లగడ్డలు 1 తు
విషకంటకాలు 1 తు
ఆవుపంచితము ½ సేరు
నూరి ఆవుపంచితములో కలిపి ప్రతిదినము ఉదయము
[illegible] మూడుదినములు పెట్టవలెను.

### తదితర చికిత్సలు

(4) సొంటిపొడి $1\frac{1}{3}$ తు
మిరియాలపొడి $\frac{3}{4}$ తు
మెంతులపొడి $1\frac{1}{3}$ తు
నీరు $\frac{1}{2}$ సేరు
కలిపి త్రాగించవలెను.

లేక

(5) సోపుపొడి — $1\frac{1}{3}$ తు
జీలకర్ర — $1\frac{1}{2}$ తు
ఇంగువ — $\frac{3}{4}$ తు
నీరు — $\frac{1}{2}$ సేరు
కలిపి ఇయ్యవలెను.

లేక

(6) మెంతులపొడి — $1\frac{1}{3}$ తు
ఓమము — $\frac{3}{4}$ తు
ధనియాలపొడి — $1\frac{1}{3}$ తు
నీరు — అర్థ సేరు
కలిపి త్రాగించవలెను.

లేక

(7) సీమసున్నము — $2\frac{1}{2}$ తు
కవిరి — $1\frac{1}{4}$ తు
వాము — $1\frac{1}{4}$ తు
వరిగంజి — అర్థ సేరు
కలిపి రెండుపూటలు పెట్టవలెను.



లేక

(8) సున్నపు తేటయైనను
కొబ్బరినూనెయైనను
ఒకటి లేక రెండు గొట్టములు త్రాగించుము.

లేక

(9) పచ్చి కొబ్బరికాయ తెచ్చి ముక్కలుచేసి తరిగి నీళ్లతో త్రొక్కి మూడుసోలలు పాలుతీసి, మిగిలిన పిప్పికూడ అందులో వేసి త్రాగించవలెను.

### "సహదేవ శాస్త్రము" నుండి

(10) కల్లుప్పు — 1 తు
మజ్జిగ — అర్థ సేరు
ఆవపిండి — 1 తు
ఉల్లగడ్డలు — 2 తు

పశువునుబట్టి మోతాదు దినమునకు ఒక గొట్టము వంతున 15 దినములు పోసిన అజీర్తిపోవును.

## కడుపునొప్పి (*Colic*)

స్వభావము:— పశువులు ఎండుగడ్డి, పచ్చిగడ్డి, వెంట వెంటనే మేయుటచేతను, ఆతురతతో నోటికందిన ముండ్లచెట్లు మొదలగునవి తినుటచేతను, మిక్కిలి చల్లనినీళ్ళు త్రాగుట

చేతను, ఈ వ్యాధి కలుగుచుండును. పశువు పారుకొనుచుండెనేని నొప్పి చాలవరకు తక్కువగానుండును. మలబద్ధక మెక్కువగా నున్నచో నొప్పి తక్కువగానుండదు.

లక్షణములు :—పశువు మేతమానును. నెమరువేయదు. ఏమియు తోచక పండుకొనును. పండుకొని కాళ్ళు చాపి గిలగిల తన్నుకొనును. మూలుగుపెట్టును. పండ్లుకొరకును.

## చికిత్స

(1) సీమ అవిసెనూనె ... 50 తు
కర్పూరతైలము ... $8\frac{1}{2}$ తు

తెచ్చి పశువుయొక్క బాధ ననుసరించి మోతాదు ఇయ్యవలెను.

,,జీవధన రక్షిణి" నుండి

(పారుకొనుచుండినయెడల)

(2) మిరెపకాయలు ... 6 తు

తెచ్చి ఒక పడి నీటిలో ఉడికించి పిసికి తేట వంచుకొని, ఆ తేట ఒక అర్ధసేరును, సారాయి రెండు డ్రాములు కలిపి ఇయ్యవలెను.

విరేచనము కానియెడల

(3) మిరెపకాయల తేట ... అర్ధ సేరు



చేదుబీరాకు పసరు ... అర్ధ సేరు
కలిపి త్రాగించవలెను.

లేక

(4) విషకంటగాలపొడి ... 4 తు
(6) మిరెపకాయల పొడి — 1 తు
వేడినీటిలో కలిపి త్రాగించవలెను.

లేక

(5) ఊడుగచెక్క వేడినీళ్ళతో రోటవేసి దంచిన రసము పావుసేరు, సురేకారము ఉప్పు 2 తు॥ కలిపి ఒకపూట మాత్రమే పెట్టవలెను.

" సహదేవ పశుశాస్త్రము " నుండి

పశువు కడుపునొప్పివలన క్రిందపడుచు, లేచుచుండినయెడల రోకలితో మూడు లేక నాలుగు మారులు చక్కగా అదిమి దొర్లించినచో నొప్పి మానును.

లేక

(1) జిల్లేడు పువ్వులు — పిడికెడు
ఎండుమిరెపకాయలు — 1 తు
నీరు — అర్ధ సేరు
నూరి త్రాగించవలెను.

లేక

(2) వావిలాకు పసరు — పావు సేరు
దిరిసెనాకుపసరు — పావు సేరు
తంగేడాకు పసరు — పావు సేరు

| | | |
|---|---|---|
| వేపాకు పసరు | — | పావు సేరు |
| ఆముదము | — | 1 సేరు |
| నెయ్యి | — | 1 సేరు |
| నూనె | — | 1 సేరు |

తెచ్చి కాచి పొంగురాగానే దింపి చల్లార్చి దినమునకు తవ్వెడువంతున ఇయ్యవలెను.

లేక

(3)

| | | |
|---|---|---|
| పొగాకు | ... | 2 తు |
| ఆముదము | ... | 1 సేరు |
| ఇంగువ | ... | 1 తు |

నూరి ఈయవలెను.

## తదితర చికిత్సలు.

(4)

| | | |
|---|---|---|
| తమలపాకులు | ... | 5 తు |
| మిరియాల | ... | $\frac{8}{4}$ తు |
| పొగాకు | ... | $\frac{3}{4}$ తు |

నూరి ముద్దచేసి పెట్టవలెను.

లేక

(5)

| | | |
|---|---|---|
| ఉమ్మెత్తాకులు | ... | 5 తు |
| మిరియాలు | ... | 1 తు |
| వెల్లుల్లిపాయలు | ... | 1 తు |

కలిపి ముద్దచేసి పెట్టుము.



లేక

(6)

| | | |
|---|---|---|
| పొగాకు | ... | $2\frac{1}{2}$ తు |
| ఆముదపు వేరు | ... | $2\frac{1}{2}$ తు |
| మిరపకాయలు | ... | $2\frac{1}{2}$ తు |
| ఇంగువ | ... | 1 తు |

కలిపి రెండు భాగములుచేసి, గంటగంటకు మూడు పర్యాయములు ఇయ్యవలెను.

లేక

(7)

| | | |
|---|---|---|
| వాము | ... | 2 తు |
| చేదుజీలకర్ర | ... | 2 తు |
| ఉప్పు | ... | 2 తు |

తెచ్చి వేడినీటితోగాని, కలితోగాని పోయవలెను.

లేక

(8)

| | | |
|---|---|---|
| దుష్టపాకు రసము | ... | 1 మానెడు |
| పులికలినీరు | ... | 1 సేరు |

కలిపి పోయుము.

(9)

| | | |
|---|---|---|
| పెండలపువేళ్ళ రసము | ... | పావు సేరు |
| కలినీరు | ... | పావు సేరు |

కలిపి త్రాగించుము.

## భేదులు (*Diarrhoea*)

(విరేచనములు)

స్వభావము :—ఈ వ్యాధి మితిలేని శోధనములవల

కలుగును. కొన్ని సమయములలో ఈ వ్యాధియే పారుడు రోగము, పెద్దరోగము, క్షయ, మొదలగు అంటువ్యాధులకు గల లక్షణములలో రావచ్చును. లేతదూడలకు కడుపులో ఒక విధమైన నులిపురుగు లుండుటవలన ఈ వ్యాధి కలుగును. వర్షముకురిసిన తరువాత నేలమీదవచ్చు లేత పచ్చికను ఎక్కువగా తినుటవలనకూడ కలుగును.

లక్షణములు :—పలుచని పేడ వేయుటయే ఈవ్యాధికి ముఖ్యలక్షణము. కడుపునొప్పి యుండును. కొన్ని సమయములలో ఆపేడలో ఒక విధమైన దుర్వాసన యుండును. పారుకొనుట ప్రారంభించిన వెంటనే ఈ దిగువమందియ్యవలెను.

| | | | |
|---|---|---|---|
| (1) | భేదిఉప్పు | — | 20 తు |
| | వేడినీరు | — | 1 సేరు |

కలిపి త్రాగించవలెను.

దీనివలన కడుపులో జీర్ణముకాకుండనుండు పదార్థము పోవును.

తరువాత

| | | | |
|---|---|---|---|
| (2) | కవిరి | — | $1\frac{1}{2}$ తు |
| | వాముపొడి | — | $2\frac{1}{2}$ తు |
| | నూకలజావ | — | అర్థశేరు |

కలిపి ఇయ్యవలెను.

విరేచనములు వాసన యున్న యెడల

| | | | |
|---|---|---|---|
| (3) | పొడిచేసిన మైలతుత్తము | — | $\frac{1}{8}$ తు |

పైమందులో కలిపి త్రాగించవలెను.



అప్పటికిని విరేచనములు తగ్గక నీరసపడుచున్న యెడల

| | | | |
|---|---|---|---|
| (4) | నల్లమందుపొడి | — | $\frac{1}{2}$ తు |
| | ఇంగువపొడి | — | $\frac{1}{2}$ తు |
| | సొంటిపొడి | — | $\frac{1}{2}$ తు |
| | హారతికర్పూరము | — | $\frac{1}{4}$ తు |
| | నాటుసారాయి | — | 10 తు |

కలిపి ఇయ్యవలెను.

ఆహారా :—మేత తినని యెడల నూకలజావ మొదలైనవి పెట్టవలెను. నీరు నొకేసారి త్రాగినంత ఇయ్యక కొద్ది కొద్దిగా దాహము తీరునట్లు పెట్టవలెను.

లేతదూడలకు విరేచనములు ప్రారంభమైన వెంటనే

ఆముదము — 5 తు మొదలు 10 తు వరకు

దూడ వయస్సునుబట్టి ఇయ్యవలెను. తర్వాత పైన పేర్కొనబడిన మందులు మోతాదులు తగ్గించి దూడలకు వాడవలెను. పైన పేర్కొనబడిన మోతాదులలో నాల్గవవంతు చాలును.

"జీవధన రక్షణి" నుండి

| | | |
|---|---|---|
| తుత్తురాకు | — | 2 పిడికెళ్ళు |
| తీండ్రకొనలు | — | 2 పిడికెళ్ళు |
| పైడి తంగేడుకొనలు | — | 1 పిడికెడు |
| ఎఱ్ఱగడ్డలు | — | 1 పిడికెడు |
| కరక్కాయ | — | 1 |

పథ్యము :— లింగ్రదొంనలు ముదురువి తెచ్చి నీళ్లలో వేసి కాచి ఆనీరు చల్లారనిచ్చి పెట్టవలెను.

లేక

సీమసున్నము ... 1 తు
ఇంగువ ... 1 తు
నేలవేము ... 1 తు
బెల్లము ... 2 తు

తెచ్చి పిడుచచేసి అర్ధసేరు పులినీళ్ళలో కలిపి పెట్టవలెను.

## తదితర చికిత్సలు

(1) కాచు — $\frac{3}{4}$ తు
నేలవేము — $1\frac{1}{2}$ తు
మెంతులు — $1\frac{1}{2}$ తు
వరిగంజి — అర్ధసేరు
కలిపి త్రాగించవలెను.

లేక

(2) కవిరి — $\frac{3}{4}$ తు
కర్పూరము — $\frac{3}{4}$ తు
మారేడుపండ్లపొడి — $1\frac{1}{2}$ తు
కలిపి త్రాగించుము.



లేక

(3) మాచికాయ పొడి — $\frac{3}{4}$ తు
సీమసున్నము — $1\frac{1}{2}$ తు
నల్లమందు — $\frac{1}{8}$ తు
గంజి — $\frac{1}{4}$ సేరు
కలిపి త్రాగించవలెను.

లేక

(4) దానిమ్మకాయల తొక్కలు తెచ్చి కషాయముకాచి ఇయ్యవలెను.

లేక

(5) వాము — 2 తు
కాచు — 1 తు
సోపు — $2\frac{1}{2}$ తు
నూరి ఇయ్యవలెను.

లేక

(6) రోగము వచ్చిన మొదటిపూటనే 2 గింజు ఖర్జూరకాయలు పెట్టి

తరువాత

(7) కవిరి (కాచు) — 3 తు
సీమసున్నము — 3 తు
మాచికాయలు — 3 తు
గంజి — అర్ధ సేరు
కలిపి త్రాగించవలెను.

లేక

(7) సొంటి — 2 తు
పిప్పలి — 1 తు
మిరియములు — 2 తు
మజ్జిగ — అర్ధసేరు

కలిపి త్రాగించవలెను.

లేక

(8) కాచిన మజ్జిగలో పైడిపత్తి ఆకు నూరి కలిపిపోయుము.

## రక్తవిరేచనములు (*Dysentery*)

స్వభావము ;— పశువులు క్రొత్తగడ్డి తినునపుడు, క్రొత్త కాల్వల నీరు త్రాగునపుడు, సాధారణముగా ఈ వ్యాధి కలుగును. అప్పుడు వాని పేడ పరీక్షించితిమేని తినినపదార్థ మరుగక దానిలో కన్పించును. కొన్ని సమయములలో అతి దారుణముచేసి విరేచనములందు రక్తమెక్కువగా పడును. జీర్ణముకాని పదార్థములు జీర్ణకోశములో నిలువయుండుట వలనను, ఒకవిధమైన పురుగులు జీర్ణకోశములోను, ప్రేగులలోను ఉండుటవలనను ఈ వ్యాధి కలుగును

లక్షణములు:—ఇది ఆకస్మికముగా కలుగును. పశువునకు చల తగులును. మలమువెంట చీము, నెత్తురు, బంక పడును. ముడ్డి తీపు పుట్టును. కడుపునొప్పి బాధచే పండ్లు కొఱకును. పశువు ఆయాసముతో నుండి మూలుగును.

## చికిత్స



"జీవధన రక్షిణి" నుండి

తుత్తురాకు ... 5 పిడికిళ్ళు
తంగేడు చెక్క ... 5 పిడికిళ్ళు
నల్లపులుగుడు చిగుళ్ళు ... 5 పిడికిళ్ళు
కందులు ... పావు సేరు
నీరు ... 3 పళ్ళు

వేసి కాచి ఆరాత్రి నిలువయుంచి ఉదయమున పై తేటను ఇయ్యవలయును.

## తదితర చికిత్సలు

1) మోదుగపువ్వు ... 5 తు
కలినీరు ... $\frac{1}{2}$ సేరు

కలిపి త్రాగించవలెను.

లేక

(2) పెసరగుగ్గిళ్ళు ... సోలెడు
పేరిననెయ్యి ... $\frac{1}{2}$ సేరు

కలిపి మూడు పూటలు పెట్టవలెను.

లేక

(3) మాచికాయలు ... $\frac{1}{2}$ తు
సీమసున్నము ... $1\frac{1}{2}$ తు
నల్లమందు ... $\frac{1}{3}$ తు
గంజి ... $\frac{1}{2}$ సేరు

కలిపి త్రాగించవలెను

లేక

4) ఉడకబెట్టిన నీరుల్లిపాయలు ... 5 తు
కవిరి ... 1 తు
నల్లమందు ... ½ తు
నూరి ముద్దచేసి పెట్టవలెను.

లేక

(5) ఉప్పు ... 5 తు
ఆవిసెవిత్తులు ... ½ సోలెడు
బియ్యము ... ½ సోలెడు
కలిపి నూరి మూడుగంటల కొకసారి పెట్టవలెను.

## కార్జమునకు ఒకవిధమైన పురుగు వల్ల కలుగు వ్యాధి.

## (LIVER RAT)

స్వభావము:— ఈవ్యాధి పల్లపు ప్రదేశములలోను, వట్టినేలలలోను, మేయు పశువులకు ముఖ్యముగా కలుగును. జబ్బుపడిన జంతువుయొక్క కార్జములో నొకవిధమగు(Flukes) పురుగులుండుటచే ఈవ్యాధి యేర్పడును. ఈవ్యాధి ఎక్కువగా చిన్న పశువులకు వచ్చుచుండును.

లక్షణములు:— ఇది మిక్కిలి దొంగరోగము. దీనిని మొదట కనిపెట్టుట కష్టము. జబ్బుపడిన జంతువుయొక్క నడుముమీద చెయిపెట్టి నొక్కినయెడల చర్మముక్రింద పెటపెట



మను శబ్దము కలుగును. కన్ను, నోరు, ముక్కు వీనిలోని మృదువగు పొరలు పాలిపోవును. పైబొచ్చు రాలిపోవును. కండ్ల దృష్టి తగ్గవచ్చును. గొంతుకలో నీరుపట్టి ఉబ్బు కనబడవచ్చును. పెద్దపొట్ట విస్తరించును. విరేచనములు ప్రారంభమగును. పశువు నీరసపడి మృతినొందవచ్చును.

## చికిత్స

ఈరోగమునకు మందులవలన అంతగా లాభము కనుపడదు.

కాని ఈదిగువమందియ్యవచ్చును.

(1) అన్నభేది ... ¾ తు
సొంటిపొడి ... 1¼ తు
నేలవేము పొడి ... ½ తు
వేడినీరు ... అర్ధ సేరు
కలిపి త్రాగించవలెను.

లేక

(2) నవాసాగరము — 10 తు
వాముపొడి — 1 తు
నీరు — 1½ సేరు
కలిపి త్రాగించవలెను.

మరి:— చాలినంత ఎండిన మేతను బాగుగా ఉప్పుతో కలిపి పెట్టవలెను.

"జీవధన రక్షిణి" నుండి

(1) అత్తిచెక్క
ఇప్పచెక్క
నేరేడుచెక్క

సమభాగములుగా తెచ్చి పులినీటిలో ఊరవేసి యుంచవలెను. ఆయూట అర్ధసేరు వంచుకొని తరువాత

| | | |
|---|---|---|
| (2) నల్లజీలకర్ర | ... | 1½ తు |
| వస | ... | 1½ తు |
| తాటిబెల్లము | ... | 6 తు |

పొడిగొట్టి ఆయూటలో కలిపి గొట్టముతో పెట్టవలెను. ఈవిధముగా మూడుదినములు చేయవలెను. దినమునకు రెండు పర్యాయములు ఇయ్యవచ్చును.

లేక

ఉదయమున బెల్లపుపానకము చేసి పోయవలెను కొంచెము సేపుండి ఒకసేరు సున్నపుతేటను యిమ్ము; సాయంకాలము మఱియొకసారి ఒకసేరు సున్నపుతేటను త్రాగించుము. ఇట్లు మూడుదినములు యిచ్చినచో కార్జమునందుగల పురుగులు చచ్చి మలమువెంట పడిపోవును.

# మలబద్ధకము (Constipation)

స్వభావము:—ఈవ్యాధి అనేక కారణములవల్ల



రావచ్చును. ఆహారము సరియైనది కాకపోవుటచేతను, వేళకు నీళ్ళు పెట్టకపోవుటచేతను రావచ్చును.

లక్షణములు:—పశువు నాలుకపై ఒక విధమైన పూత క్రమ్మును. ఊపిరి విడుచుగాలి దుర్వాసనగా నుండును. పేగుల లోని పేడ ఉండలుగా కట్టి బైటికి వచ్చుటకు అడ్డు కలుగుచున్నది. ఒకవేళ వచ్చినప్పటికిని వెంటికలుగా వచ్చును, వానికి బంక చుట్టుకొని యుండును. కొన్ని సమయములలో నెత్తురు కూడ కలసియుండును. బలిసియున్న పశువులకు వెంట పేగులో ముద్దలు ముద్దలుగా క్రొవ్వుచేరి మలమును పూర్తిగా అడ్డగించును.

## చికిత్స

| | | |
|---|---|---|
| (1) ఉప్పు | ... | 8 చటాకులు |
| తంగేడుచెక్క | ... | ¾ తు |
| వరిగంజి | ... | అర్ధ సేరు |

కలిపి త్రాగించుము.

లేక

| | | |
|---|---|---|
| (2) ఆముదము | — | 50 తు |
| గంధకపుపొడి | — | 10 తు |
| సారాయి | — | 7½ తు |

కలిపి త్రాగించవలెను.

లేక

| | | |
|---|---|---|
| (3) చింతపండుపులుసు | — | పావు సేరు |

ఉప్పు — చేరెడు

కలిపి త్రాగించవలెను.

పథ్యం:— మామూలుగా పశువుతినెడు మేత మార్చి మెత్తని మేత వేయవలెను.

## అంగ్లు పెరుగుట.
## (Pharyngeal Polypus)

దీనినే కప్పవాలుక, అంగిటిముండ్లందురు. అంగిటిలో ఒకవిధమైన బంకపొరయుండును. ఆహారదోషకారణముచేతనైన న [illegible] ఒకవిధమైన ముండ్లేర్పడును. ఆనొప్పిచే గొంతుక వాచును. మేత తినలేక క్రక్కును.

### చికిత్స.

గొంతుక వాచినయెడల గాంముండ్లు తెచ్చి ఆవాపుమీద ఆముదముపెట్టి రెండువాతలు వేయవలెను.

లేక

అంగిటిలో ఉన్నముండ్లు కత్తిరించవలెను. తర్వాత వడ్లదంపి చేటలోవేసి చెరగకుండ కొంచెము ఉప్పుకలిపి మూడుపూటలు [illegible]మిన నెమ్మది యగును.

## కామాల. (Jaundice)

స్వభావము:— పిత్తరసము, పిత్తాశయము (Galt Bladder) నుండి మొదటిపేగులోనికి జారక అదిరక్తములో ప్రవేశించుటచే, ఈవ్యాధి ఏర్పడుచున్నది.

లక్షణములు:— నోటిలోపలిభాగము, కన్నులు మొదలగునవి [illegible] పచ్చగా [illegible]



ని ఉండును. విరేచనబద్ధకము కలుగును. నీరువు నల్లజేగురురంగుగానుండును. కన్నులువాచి నీరుగారుచుండును.

(1) నవాసాగరము — 1 తు

నీరు ... $\frac{1}{2}$ సేరు

కలిపి త్రాగించవలెను.

"జీవధనరక్షణి" నుండి.

(1) ఊడగపట్టవేరు రసము — 3 తు

మజ్జిగ ... $\frac{1}{2}$ సేరు

కలిపి త్రాగించుము.

"సహదేవ పశుశాస్త్రము" నుండి

పిప్పలి ... $\frac{1}{4}$ తు

మిరియాలు ... $\frac{1}{4}$ తు

తెచ్చి నూరి కన్నులకు తగినంత పెట్టిన నీరు కారుట మానును.

లేక

గుంటగలిజేరాకు రసము కాటుకగాచేసి కండ్లకు వారము దినములు పెట్టుము.

## రొంప (Catarrah)

స్వభావము:— పశువులను బహిరంగప్రదేశములో కట్టుటవలనను, గాలి, వెలుతురు లేక ఇరుకుగానుండునట్టి కొట్టములలో పశువుల పెక్కింటిని కట్టుటవలనను, వానకు మంచు.

చలిగాలి తగులుటవలనను, అధికశ్రమ కలుగునట్లు పనిచేయించుటవలనను ఈవ్యాధి కలుగును.

లక్షణములు:—ముక్కురంధ్రములలోని పలుచనిపొరకు నెత్తురు ఎక్కువగా చేరుటవలన ఆపొర ఎఱ్ఱబడును. ఆముక్కురంధ్రములవెంబడి పలుచని ద్రవముకారును. లేదా ముక్కురంధ్రములవెంబడివచ్చు ద్రవపదార్థము చిక్కబడి ముద్దగట్టును. ఈస్థితిలో పశువునకు కొంచెము జ్వరమువచ్చును. మేత తిన్నగా మేయకుండును. కొంచెము దగ్గుకలిగియుండును. ఇంకను అశ్రద్ధచేసినయెడల శ్వాసకోశములలోనికి వ్యాధివ్యాపించి దగ్గు, జ్వరము ఎక్కువై పశువు చాలబాధపడును. శ్వాసకోశములుచెడి వ్యాధిహెచ్చినయెడల పశువునకు ఆరోగ్యము కుదురుట మిక్కిలి కష్టముగనుక మొదటనే జాగ్రత్తపడి తగిన చికిత్స చేయుట మంచిది.

## చికిత్స

ఎక్కువగా చలిగాలి తగలని ప్రదేశములో పశువునుంచవలెను. తర్వాత కొంచెము యూకలిప్టసు ఆయిలుగాని, కర్పూరతైలముగాని బాగుగా బుడగలువచ్చునట్లుగా కాగిననీటిలో వేసి ఆనీటినుండివచ్చు ఆవిరిని పశువు ముక్కురంధ్రములలోనికి వెళ్ళునట్లుగా మూతియొద్దపెట్టి తలమీదనొకగుడ్డ కప్పవలెను. పశువును వెంటనే పనిచేయించుట మానవలెను. దగ్గు విస్తారముగానుండి మింగుటకు కష్టముగానున్నయెడల కుత్తుకవద్ద కొంచెము ఆవాలపట్టు వేయవలెను.



తరువాత

| | | | |
|---|---|---|---|
| పొటాసియంక్లోరేట్ | ... | 10 | తు |
| కర్పూరము | ... | 2½ | తు |
| మంచిబెల్లము | ... | 20 | తు |

తెచ్చి లేహ్యముగాచేసి దినమునకు 2 తులములవంతున నాలుకమీద రాసి నాకించవలెను.

జ్వరము ఎక్కువగానున్నయెడల

| | | | |
|---|---|---|---|
| భేది ఉప్పు | ... | 15 | తు |
| సురేకారము | ... | 1 | తు |
| నవాసాగరము | ... | 1 | తు |

పొడిచేసి తాగునీటిలో చేర్చి ఈయవలెను.

మరి; — పశువునకు బలవంతముగా మందును లోపలికి పోయరాదు. మేత బాగుగా తిననియెడల బార్లిబియ్యముగాని అవిసెగింజలుగాని నీటిలో వేసి జావగా కాచి పెట్టవలెను.

తదితర చికిత్సలు.

| | | | |
|---|---|---|---|
| నల్లమందు | ... | ⅓ | తు |
| కర్పూరము | — | ¾ | తు |
| కర్పూరతైలము | — | 2½ | తు |
| నీరు | — | 1 | సేరు |

కలిపి తాగించుము-

లేక

| | | | |
|---|---|---|---|
| బెల్లము | — | 2 | సేర్లు |
| అల్లము | — | 2 | సేర్లు |

తెచ్చి వెలగకాయంత ముద్దలుచేసి వారము దినములు పెట్టుము.

## దగ్గు (Cough)

స్వభావము :— ఇది ఊపిరిగొట్టములోని పొరకందుట వలనగాని, లేక ఊపిరితిత్తులలోనుండు పొర కందుటవలనగాని ఈవ్యాధి కలుగవచ్చును. పశువునకు చలిగాలి, మంచు తగులుటవలనను, మిక్కిలి అలసిపోవునటుల పనిచేయించుటవలనను, అలసియున్నపుడు వర్షమునకు మంచునకు తడియుట వలనను ఈవ్యాధి రానచ్చును. ఇదికూడ రెండు విధములుగా నుండును. అందు మొదటిది ఊపిరిగొట్టములోని పొర కందుటవలన కలుగును. రెండవది ఊపిరి తిత్తులలోని పొర కందుట వలన కలుగును. ఈ రెండు విధములుగాక ఊపిరి గొట్టములో ఒకవిధమైన పురుగులుండును. వానివలన ముఖ్యముగా లేత దూడలకు దగ్గు సంభవించును.

లక్షణములు :— దేనిచేవచ్చినను ప్రారంభములో లక్షణములన్నియును ఒకేవిధముగానుండును. అందుచే జాగ్రత్తగా కారణమును కనిపెట్టవలెను. పశువు దగ్గుట, మేత మేయకపోవుట, పని చేయలేక అలసిపోవుట, మొదలగునవి కనుపడవచ్చును. ఊపిరి గొట్టములోకలిగిన వ్యాధికన్న ఊపిరితిత్తిలో కలిగిన వ్యాధి ఎక్కువ భయంకరముగా నుండును. దానికంటె పురుగులవలన కలిగినవ్యాధి ఎక్కువ కఠినతరముగా నుండును. మొదటచెప్పిన కారణమేగాక మిగిలిన రెండు కారణములవలనను జ్వరముకూడ నుండవచ్చును.



## చికిత్స

రొంపకువలెనే దీనికిని మందు వేసి ఆవిరి పట్టవలయును. ఈవ్యాధికి రొంపతగ్గుటకు వాడెడు లేహ్యముకూడ పెట్టవచ్చును. కాని పురుగులవలన కలిగినపుడు మాత్రము పశువుల డాక్టరుగారికి చూపించవలెను. ఒక పశువునుండి మరియొక పశువునకు ఈవ్యాధి వ్యాపించి కొన్ని పశువులు చెడిపోవచ్చును డాక్టరుగారి దగ్గరకు వెళ్ళుట తటస్థించని యెడల జబ్బుతగిలిన దూడలను ఒక గదిలోనుంచి గంధకము పొగవేసి పీల్చునట్లు చేయవలెను.

"సహదేవశాస్త్రము" నుండి

| | | | |
|---|---|---|---|
| (1) | రావిచెక్క | — | 2 తు |
| | పచ్చిపాలు | — | 1/4 సేరు |
| | మిరియాలు | — | 2 తు |

తెచ్చి కలిపి దినమునకు ఒక గొట్టమువంతున నాలుగు దినములు పోయుము.

లేక

| | | | |
|---|---|---|---|
| (2) | దిరిసెనచెక్కరసము | — | 1/4 సే |
| | మిరియాలు | — | 2 తు |

కలిపి ఎడమచెవిలో నాలుగుపూటలు పోయుము.

లేక

| | | | |
|---|---|---|---|
| (3) | సొంటి | — | 15 తు |
| | నల్లమందు | — | 1 తు |

నూరి మూడు ముద్దలుచేసి పూటకు ఒకటివంతున తినిపించవలెను.

లేక

(4) వాయువిడంగములు — 1 తు

బాడిదచెక్క — 2 తు

బాడిదపుఆకు — 20 తు

సైంధవలవణము — 1 తు

సొంటి — 1 తు

కుంకుమపువ్వు — ½ తు

తేనెతో వారముదినములు తినిపించవలెను.

లేక

ఆవాలు ... 1 సేరు

వెల్లుల్లిపాయలు — 1 సేరు

జిల్లేడు పువ్వు — ఒకటి

నేలవాకుడు చెట్టు — ఒకటి

తెచ్చి ముందు జిల్లేడుపువ్వును వెచ్చవచ్చిగా వేయించి, తరువాత వాకుడుచెట్టు బాగుగా వేయించి, వెల్లుల్లి పాయలు మెత్తగానూరి నిమ్మకాయంత ఉండలుచేసి ఉలవగుగ్గిళ్లతో కలిపి పెట్టవలెను.

లేక

(5) కటకరోహిణి — ½ తు

మిరియాలు — ½ తు

అల్లము — 1 తు

తమలపాకులు — 2 తు



నూరి ముద్దలుగాచేసి ఇయ్యవలెను.

లేక

జీలకర్రను జిల్లేడాకు పసరులోనానవేసి తినిపించవలెను.

లేక

నీరుల్లిపాయలు — ¼ సేరు

నీరు — 1 సేరు

నీరుల్లిపాయలు నలగగొట్టి నీటిలోకలిపి దాహమునకు ఇయ్యవలెను.

లేక

పెన్నేరుదుంపలపొట్టు — ¼ సేరు

పుల్లని చల్ల — ½ కుంచము

కలిపి వారముదినములు పెట్టుము.

## కసిమిరి (*Asthma*)

దీనినే ఉబ్బసము, వగర్పు అని చెప్పుదురు.

స్వభావము:—ఇది శ్వాసకోశములలో చిన్నతిత్తులు పెద్దవి యగుటవలన కలుగును. పశువులకు సారము తక్కువైన పిప్పివంటి, జీర్ణముకాని పదార్థముల మేపుటవలనను, కొన్ని పని లేక సోమరితనముగా నుండుటవలనను, మరికొన్ని విస్తారముగ మేతమేయుస్వభావముగలవిగా నుండుటవలనను, ఈరోగము ఉత్పత్తి యగుచున్నది. కాని, నోటిగాళ్ళు తగిలి నెమ్మదించినపశువులకు తరచుగా ఈవ్యాధి కనుపడు

<u>లక్షణములు</u> :— పశువునకు స్థిరమైన దగ్గుండును. పశువు పనిచేయునపుడు విస్తారముగా శ్వాసవిడుచును. శరీరము మీఁది వెండ్రుకలు సులభముగా రాలిపోవును. రాలిపోఁగా మిగిలిన వెండ్రుకలు బాగుగా పెరిగి నిక్కబొడుచును. పశువు బలహీనముగా నుండును. ఎటువంటి మేత మేపినను త్వరలో పుష్టిచేరదు.

## చికిత్స.

వ్యాధికలిగిన పశువు పూర్తిగా ఆరోగ్యము చెందుట కష్టము. అందుచే పశువునకు పెట్టు మేత శుభ్రమైనదిగను, బలము కలుగజేయునదిగను, సులభముగా జీర్ణమగునట్టిదిగ నుండు ఆహారము చూచి పెట్టవలెను. ఆహారము తగ్గించి పెట్టవలెను. పనిచేయించుటకుముందు కొన్నిగంటల వ్యవధి యుండునట్లుగాజేసి మేత తగినంత మేపి పని చేయించవలెను. ఈవ్యాధిగల పశువుచే విస్తారముగా ఎండలో పనిచేయించరాదు. సాయంకాలములందు మాత్రము తేలికగా పని చేయించవలెను. పరుగెత్తించరాదు.

| | | |
|---|---|---|
| పాషాణసంబంధమైన అరఖు | — | 1 తు |
| పొటాసియం అయొడైడ్ | — | ½ తు |
| ముసిడివిత్తుల పొడి | — | 1/16 తు |

కలిపి దినమున కొకసారి వంతున వారము దినములిచ్చి పిమ్మట ఒకవారముమాని మరల ఒకవారమువరకు ఇయ్యవలెను.

ఆయాసము విస్తారముగానున్న మొదల కర్పూరం తైలము



గాని, యూకలిప్టసు ఆయిల్ గాని వేసిన వేడినీళ్ళతో ఆవిరి పట్టవలెను.

పరా:— ఈరోగముగల పశువును నియమితకాలము సంధ్యామాత్రమే పనిచేయించవలెను.

### <u>"సహదేవ పశుశాస్త్రము"నుండి</u>

(1) వెదురాకు — 5 తు

తెచ్చి పదిసార్లు తినిపించవలెను.

లేక

(2) వెంపలియాకు రసము — 1/8 సేరు

కలినీరు — ¼ సేరు

కలిపి ముక్కులలో పోయుము.

లేక

(3) మోదుగాకు పసరు — ¼ సేరు

కలినీరు — ½ సేరు

కలిపి లోపలికి పోయుము.

### <u>తదితర చికిత్సలు.</u>

(4) సొంటి — 15 తు

నల్లమందు ... 1 తు

నూరి మూడు ముద్దలుచేసి మూడుపూటలు పెట్టుము.

లేక

(5) మంచిబెల్లము — 2 సేర్లు

అల్లము — 2 సేర్లు

Acc. No. 3689 Vetapalem.

తెచ్చి దంచి వెలగకాయంత ముద్దలుచేసి వారముదినములు తినిపించవలెను.

లేక

గంటెలు తెచ్చి మడ్డికూడుగావండి అందులో మంచినూనెకలిపి దినమునకు తవ్వెడు లేక మానెడువంతున 40 దినములు పెట్టినచో హరించును.

లేక

6)

| | | | |
|---|---|---|---|
| సబ్బు | — | 1 | తు |
| నల్లమందు | — | 1 | తు |
| గుగ్గిలము | — | 1 | తు |
| తాటిబెల్లము | — | 1 | తు |
| మిరియాలు | = | 1 | తు |

మెత్తగానూరి దినమునకొక ఉండవంతున వారము దినములు పెట్టుము.

## న్యూమోనియా (*Pneumonia*)

### (ఊపిరితిత్తులవాపు)

స్వభావము:— ఇది శ్వాసకోశములకు తగులును. ఈ వ్యాధి తరచుగా చలిగాలి సోకుటవలనను, వర్షమునకు తడియుటవలనను రావచ్చును. కొన్నిటికి అంటుసంబంధమైన వ్యాధిగా సంక్రమించును. ఈ వ్యాధికి ఒక విధమైన పురుగులే కారణము. దీనిని మనరైతులు కనిపెట్టుట కష్టము. పశువు గుండెమీద ఒకవిధమైన పనిముట్టుపెట్టి లోపలనుండు శ్వాసకోశములనుండి వచ్చుధ్వనినిబట్టి ఈరోగము గుర్తించవలెను.



లక్షణములు:— ఊపిరితిత్తులు కందియుండుటవల్ల శ్వాస మిక్కిలి ఆయాసముగా నుండును. కొన్నిటికి జ్వరముండును. మేత, నీరు, మానును. పశువు పనిచేయజాలదు. అంటుసంబంధమైన వ్యాధియైనయెడల దీర్ఘకాలముండదు. ప్రారంభములో ఎక్కువలక్షణములు కనుపడవు. పనిచేయించునపుడు పశువు అలసిపోవును. తదితరపశువులతో నుండక విడిగానుండును. శ్వాసకోశములు కుళ్ళినయెడల ఊపిరి వాసనకొట్టును.

## చికిత్స

దీనికి మనవారు చికిత్స చేయుట బహుకష్టము. కొన్ని మందులు ఇంజెక్షన్ చేయవలసియుండును. అందుచే ఇట్టి లక్షణములుకలిగిన పశువును వెంటనే పశువైద్యశాలకు తీసికొనిపోవుట మంచిది.

అట్లు చేయుటకు వీలులేనిచో, నీరు ఒక పాత్రములో మరిగించి కర్పూరతైలముగాని, యూకలిప్టస్ ఆయిల్ గాని వేసి దానినుండి వచ్చు ఆవిరిని ముక్కు రంధ్రములలోనికి పట్టించవలెను.

కొందరు ఆవాలునూరి పట్టువేయుదురు. ఎక్కువగా వేసినయెడల అపకారము చేయునుగాన [illegible] కట్టు మాత్రమె వేయవలెను. కొందరు ఆవిరివచ్చు [illegible] గుడ్డ ముంచి పిండి, ఆగుడ్డను రొమ్ముమీద కాచెదరు. ఈ గుడ్డకు కూడ నెంతమాత్రము నీరున్నను మోసము చేయును.

షరా:— వ్యాధి తగిలిన పశువును శుభ్రమైన స్థల

ములోనుంచి పరిశుభ్రమైనగాలి తగులునట్లు చేయవలెను. రొమ్ములకు చలిగాలి తగులకుండ వెచ్చని ఉన్నిబట్టలు, గొంగడి, కంబళి మొదలగునవి కప్పవలెను. మేత మేయని పశువుల బలవంతముగా పెట్టరాదు. దైవసంబంధమైన పదార్థములు వేసియు త్రాగింపరాదు. ఏమందైనను లేహ్యముక్రింద నాలుకకు రాయవలెను బార్లిగంజిగాని, నూకలగంజిగాని పెట్టవలెను. పేడ సరిగా వేయనియెడల విరేచనమునకు మందియ్యవలెను

## ముక్కుబంతి (*Catarrh*)

---

దీనినే ముక్కుబంతి, మొగబంతి, అందురు.

<u>స్వభావము</u> :— ఈవ్యాధి రెండు విధములుగానున్నది.

(1) ముక్కు రంధ్రముల లోపలి పై భాగమున ఒక విధమైన మాంసకండ ఒకగుండ్రని కోలగానుండు కాయవలె పెరుగును. అది ముక్కు రంధ్రములలో నుండు శ్లేష్మపు పొరకు ఒకసన్నని కాడవంటిదాని నంటుకొనియుండును.

(2) ముక్కు రంధ్రముల పొడుగున అనగా పైనుండి క్రిందివరకు చిన్న చిన్న గుండ్రబిళ్ళలవలె గాని, ఉండలవలె గాని దుర్మాంసము పెరిగియుండును.

<u>లక్షణములు</u> :— మొదటి విధమైన వ్యాధిగల పశువు దగ్గును. ఉండగాని, కాయగాని గొంతువద్ద అడ్డుపడుటవలన



శ్వాససరిగా ఆడకతన్నుకొనును. ఎక్కువగా తుమ్మును.

రెండవ విధమైన దానిలో దుర్మాంసము పెరిగిన బిళ్ళలుగాని, ఉండలుగాని చితికియుండుట, నల్లగాక్రుళ్ళుట, ముక్కు రంధ్రముల వెంబడి చీమిడివంటి పదార్థము కారుట, శ్వాసతీసికొను సమయములలో విస్తారము శబ్దము కలుగుట, మొదలగు లక్షణములు కనుపడును.

## చికిత్స

మొదటివిధమైన రోగమునకు ఒక దారము జారుముడి వేసి ఒకసన్నని చివర మొద్దుగానుండెడి పుల్లతోగాని. లేక సన్నని తీగతోగాని, ఆముడిలోపలికి తీసికొనివెళ్లి జాగ్రత్తగా సన్నని కాడవలెనుండుచోట తగిలించి ముడిబిగలాగిన యెడల ఆకాడ తెగిపోయి ఉండ బైటికివచ్చును. దీనినే ముక్కుబంతియని చెప్పుదురు. ఈప్రకారము సాధ్యము కానిచో పశువైద్యశాలకు తీసికొనిపోయినయెడల వారు ఒకవిధమైన పనిముట్టు తీసివేయుదురు.

రెండవదానికి మనవారిలో కొంతమంది పశువుముక్కులలో బిళ్ళలవలెనుండుదానికి మైలతుత్తము, కొన్ని పసరులు మున్నగునవి రాయుదురు. కాని వీనివలన లాభము లేదు. వ్యాధి ఒక విధమైన సూక్ష్మజీవివలన కలుగుచున్నదని ఇప్పటి ఆంగ్లేయశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు.

"జీవధనరక్షణి" నుండి

---

పశువు శరీరము నాకికొనుటచే అబాచ్చు పెద్దపొట్టలో

చేసి ఉండకట్టును. దగ్గునపుడు ఆకాయ నేలబడును. దీనినే ముగబంతికాయందురు. ఈకాయను ఆవుపంచితములో కొంత సేపు ఊరవేసి సాంబ్రాణి పొగవేసి జబ్బుపశువు ముక్కు రంధ్రములదగ్గర కొంచెముసేపుంచి తరువాత పశువునకు ముమ్మారు దిగదుడిచి వేయుదురు. ఇదిఒక డాంబికచికిత్స యేగాని పశువునకు, ఈరోగమువలన ప్రమాదము లేదు. మూడుదినములుండి శాంతించును.

„సహదేవ పశుశాస్త్రము" నుండి

పిల్లిపీచరగడ్డ తెచ్చి పొడిచేసి పశువు ముక్కురంధ్రము లలో పెట్టి పీల్పించవలెను.

శే క

(1) నీరుల్లిపాయలు ... 3

రసముతీసి ముక్కురంధ్రములలో పోయుము.

శే క

(2) కుందేలుపెంటికలను కాల్చి పొగ వేసినయెడలనెమ్మది యగును.

## ఇతర చికిత్స

స్నానముచేయునపుడు పురుషులు పెట్టుకొను గోదిగుడ్డ తడిపి ఆనీరుపిండి ఆగుడ్డకు సాంబ్రాణి పొగవేసి ముక్కు దగ్గరపెట్టి పీల్పించవలెను.

రెండవ భాగము.

సంపూర్ణము.

# పశువైద్య చింతామణి

## మూడవ భాగము.

## (Rheumatism)

### వాతము.

స్వభావము:— ఈవ్యాధి పల్లపు ప్రదేశములందును, పట్టునేలలందును, బురదగానుండు ప్రదేశములందును ప్రబలియుండును. ఇది పెద్దజాతువులకు తరచుగావచ్చుచుండును. ఈ సినపశువులకు చలిగాలితగులుటచేతగాని, తదితర వ్యాధులవల్లగాని రావచ్చును. పాడిపశువులను చెమ్మగల ప్రదేశములందు కట్టుటచేత నీవ్యాధి వానికి తగులవచ్చును. వాతము వివిధములుగా నుండును.

లక్షణములు:— పశువు కాళ్లకొట్టు వేయును. మేతసరిగా తినదు. కాళ్ళువాచును. ఈవాపు కొన్నిటికిలేక అన్నిటికి రావచ్చును. చర్మముపైన పులుసువాసనగల చెమటపట్టును.

### చికిత్స

పశువు నాల్గుకాళ్ళు వాచినయెడల వాపుదగ్గర కొంచెము రక్తము చాకుతో చీల్చి తీసివేయవలెను.

తరువాత

రావిచెక్క ... 2 తు

దిరిసెనచెక్క ... 2 తు

ఓమము ... 1 తు

వస ... 1 తు

పసుపు ... 1 తు

కలిపి మెత్తగానూరి మనుష్యుని నీరుడుతో తడిపి నిలువయుంచి మరునాటి ఉదయమున ఇయ్యవలెను.

లేక

పుట్టమన్ను ... 2 పిడికిళ్లు

ఆవాలు ... $\frac{1}{4}$ తు

నీరుల్లిపాయలు ... 1 తు

తెచ్చి వావిలాకుపసరుతో నునుకబెట్టి వాపుగల స్థలమునకు రాచి యిటుకరాతి పొడుముతో కాచవలెను.

తరువాత

| | |
|---|---|
| టాకలాకు<br>నీరుల్లిపాయలు<br>ఓమము | } సమాన భాగములు. |

తెచ్చి మెత్తగానూరి అప్పుడే తీసిన కలిపి వారముదినములు పెట్టవలెను

"జీవధనరక్షిణి" నుండి

అకుజెముడు తులసివేర్లు

[illegible] [illegible]



కప్పరల్లిఆకు నారంగి

పసుపు ఓమము

మగలింగపట్ట ఆవాలు

తెల్లగడ్డలు అరటిపూత

సమానభాగములుగా తెచ్చి రోటవేసి దంచి మూడు పిడుచలుచేసి తినిపింపవలెను.

తదితర చికిత్సలు.

అడ్డసరాకులు తెచ్చి వానికి ఉప్పు బాగుగా రాచి రాత్రి మంచులో నానబెట్టి మరునాడుదయమున తినిపించవలెను. ఇట్లు నాలుగుదినములు పెట్టవలెను.

లేక

పెండలపువేళ్ల రసము ... పావుసేరు

కల్లునీరు లేక సున్నపుతేట ... పావుసేరు

కలిపి త్రాగించవలెను.

లేక

ఏగుపెసరాకు ... సవాసేరు

చేకొణిదాకు (నేగర్తాకు) ... సవాసేరు

ఒక అడ్డెడు నీటిలోవేసి కషాయముతీసి

ఆవాలు ... 2 తు

వెల్లుల్లిపాయలు ... 4 తు

జీలకర్ర ... 2 తు

చేదుజీలకర్ర ... 2 తు

| | | |
|---|---|---|
| మిరియములు | ... | 1 తు |
| సొంటి | ... | 1 తు |
| ఇంగువ | ... | 1 తు |
| ధనియాలు | ... | ½ సేరు |

తెచ్చి పొడిచేసి వైపసరులో కలిపి, అరవీసెడు మంచి నూనె తెచ్చి ఆపసరులో వేసి ఒకకాపు కాచి దినమున కొక సారివంతున 8, 10 దినములు పెట్టిన ఈ వ్యాధి నిర్మూల మగును.

లేని మొదల

వావిలాకు — పావుసేరు
బాడితాకు — పావుసేరు
జిరిసెనాకు — పావుసేరు
తంగేడాకు — పావుసేరు
వేపాకు ... పావుసేరు

తెచ్చి పసరుతీసి దానిలో

ఆముదము ... 1 సేరు
నెయ్యి ... 1 సేరు
నూనె ... 1 సేరు

తెచ్చి కలిపికాచి చల్లార్చి దినమునకు తప్పెడు వంతున ఇయ్యవలెను.

లేక

కుప్పింటాకు పసరు ... పావుసేరు



సున్నపుతేట ... పావుసేరు
కలిపి లోపలికిచ్చిన వాతము హరించును.

లేక

| | |
|---|---|
| సొంటి | 1 తు |
| కరక్కాయలు | 1 తు |
| నేలవేము | 1 తు |
| పిప్పళ్ళు | 1 తు |
| ఓమము | 1 తు |
| కోష్టు | 1 తు |
| వావిలాకు | పిడికెడు |

తెచ్చి మెత్తగానూరి అందులో గుల్కండ కలిపి తిని పించవలెను.

తరువాత పుట్టమన్ను, మేక పంచితముతో కలిపి ఉడక బెట్టి, ఆ వాపు పైన నాలుగు దినములు రాచి కాచవలెను.

## పక్షవాతము (*Paralysis*)

స్వభావము :—విషవస్తువులు తినుటచేతను, నడుము మీద ఆకస్మికముగా దెబ్బ తగులుటచేతను, ఎండలోను, వానలోను, ఎక్కువగా పనిచేయించుట చేతను, మోయలేని బరువులు మోయించుటచేతను, బూజువంటి పదార్థములు తినుటచేతను ఈవ్యాధి రావచ్చును.

లక్షణములు:— ఈరోగము వచ్చినపశువు తనకాళ్ళను గాని, తదితర యవయవములనుగాని కదలింపజాలదు. దాని వెన్నెముక పటుత్వము తప్పియుండును. జబ్బుగానుండు భాగమును చేతితో తాకినప్పుడు పశువునకు తాకినట్టు తెలియదు. తఱచుగా ఈజాడ్యము వెనుకటికాళ్ళకు సంభవించును. ఈవ్యాధి తగిలిన భాగమునకు చికిత్సచేయక వదలినచో, ఆభాగము సరిగారాకుండును. చూడిపశువులకు ఈవ్యాధి కనబడినచో, ఈనిన తర్వాతగాని నెమ్మదించదు.

## చికిత్స

ఈవ్యాధి కుదురుట చాల కష్టము.

| | | |
|---|---|---|
| నేలవేము | — | 2½ తు |
| ముసిడివిత్తుల పొడి | — | ½ తు |
| అన్నభేది | — | 1 తు |
| జావ | — | ½ సేరు |

కలిపి 10, 20 దినములు ఇయ్యవలెను.

జబ్బిచ్చిన అవయవమునకు ఆవాలు, వెల్లుల్లిపాయలు మెత్తగానూరి సూక్ష్మముగా పట్టు వేయవలెను. దీనికి వేడి కాపులుకూడ తీయవలెను.

లేక

చేరొణితాకు (సేగుర్తాకు) మంచినూనె కలిపి త్రొక్కి ఇరువది దినములు పెట్టి తరువాత వాతలు వేయుదురు.



# క్రీళ్లవాతము Rheumatism

స్వభావము:— పశువులు చలిగాలికిగురియగుటచేతను చెమ్మనేలలయందు తిరుగుటచేతను, ఎండవానలకు తడియుటచేతను, వేళకు సరియైన ఆహారము తినకపోవుటచేతను ఈవ్యాధి రావచ్చును.

లక్షణములు:— ఇది ముఖ్యముగా మోకాళ్ళకువచ్చును పెద్దకాళ్ళలో ఒక దానికి బాధప్రారంభమై ఆభాగమువాచి, కదలించుటకు వీలులేక మిక్కిలి బాధ కలిగించును. ఈ వాపు కీళ్ళ కన్నిటికిగాని, కొన్ని కీళ్ళకుగాని రావచ్చును. జ్వరము, చెమటయునుండవచ్చును.

## చికిత్స

పైడి ప్రత్తిగింజలుగాని, గోరింటాకుగాని తెచ్చి ఆవాపు మీదవేసి కట్టినచో, వాపుబాధ తగ్గిపోవును. నెమ్మదిలేనిచో వాతము వేయవలసివచ్చును.

అవయవములు లాగుచుండినయెడల

| | | |
|---|---|---|
| నల్ల ఉమ్మెత్తాకు రసము | — | 2 తు |
| నల్లమందు | — | ¼ తు |
| వస | — | ⅛ తు |

కలిపి ఇయ్యవలెను.

తరువాత వేడికాపులు తీసి

| | | |
|---|---|---|
| కర్పూరము | — | 1 తు |
| కొబ్బరినూనె లేక మంచినూనె | — | $\frac{1}{4}$ సేరు |

కలిపి మోకాళ్ళకు మర్దన చేయవలెను.

## తీటవాతము

ఈ వ్యాధి వాతమువల్ల కలుగును. అపరిమితమగు దురద అన్ని అవయవములకు కలుగును. పశువు విచారముగా నుండును ఈ వాతసంబంధమైన గుణములు సామాన్యముగా తెలిసికొనవచ్చును.

### చికిత్స

| | | |
|---|---|---|
| బూరుగబంక | — | 4 తు |
| నువ్వుపువ్వులు | — | పిడికెడు |

తెచ్చి కలిసిటిలో వేసి కాచి పశువునకు త్రాగించవలెను.

లేక

సేపాళపు విత్తులు మెత్తగానూరి పెరుగులో కలిపి తీటకు రాచి ఒక గంటసేపుంచి తరువాత కడుగవలెను.

లేక

గానుగాకు, జొన్ననూక సమానముగా తెచ్చి ఆవు [illegible]



శరీరమునకు వికువరుండ రాసి నాల్గవదినమున కడుగవలెను.

## నక్క వాతము

పశువు దేహముపైన పొడుగైన పెంద్రుకలు పుట్టును. ఎండయనిన చాల భయముగా నుండును. నీడకొరకు చూచుచుండును. నొప్పికి తాళలేక నెత్తిచూపులు చూచును. తన కాళ్ళను ముడుచుకొనుచు చాపుకొనుచుండును.

### చికిత్స

| | | |
|---|---|---|
| చేకోణితాకు పసరు | — | $\frac{1}{4}$ సేరు |
| మంచినూనె | — | $\frac{1}{4}$ సేరు |
| సున్నియాలు | — | 2 తు |

కలిపి త్రాగించవలెను.

లేక

| | | |
|---|---|---|
| తామరదుంపలు | — | 4 తు |
| పసుపు | — | 4 తు |
| బెండవేళ్ళు | — | 4 తు |
| పంచదార | — | 4 తు |

తెచ్చికలిపి వందనేతితో వండి గోత్రపాలతోకలిపి 15 దినములు పెట్టవలెను.

లేక

| | | |
|---|---|---|
| కటకరోహిణి | — | 5 తు |

| | | |
|---|---|---|
| గంటుబారంగి | — | 5 తు |
| సొంటి | — | 5 తు |
| పొంగించిన వెలిగారము | — | 5 తు |
| నల్లజీలకఱ్ఱ | — | 5 తు |
| ఇంగువ | ... | 5 తు |
| పిప్పళ్ళు | ... | 5 తు |
| గ్రంధబీసు | ... | 5 తు |
| కొడిసెపాలవిత్తులు | ... | 5 తు |
| కస్తూరిపసుపు | ... | 5 తు |
| గుగ్గిలము | ... | 5 తు |
| కోష్టు | ... | 5 తు |
| తమలపాకులవేళ్ళు | ... | 5 తు |

తెచ్చి మెత్తగాదంచి మునగవేళ్ళ రసముతో కలిపి నిమ్మకాయంత మాత్రలుచేసి రెండువేళల తినిపించవలెను.

# ధనుర్వాయువు *Tetanus*

ఈవ్యాధి నరముల బలహీనతవలన కలుగును. పశువు మూతి ఉబ్బును. కనురెప్పలువాచును. తోకపైకెత్తును. మనుష్యులు దగ్గరకు వెళ్ళునప్పుడెల్ల మిక్కిలి దీనముగాచూచును. పేడ బాగుగా విడుచను. మలబద్ధకముండును. నాడి చురుకుగా కొట్టుకొనుచుండును.

| | | |
|---|---|---|
| ఉప్పు | — | 30 తు |



| | | |
|---|---|---|
| వాము | — | $1\frac{1}{4}$ తు |
| చేడినీరు | — | $\frac{1}{2}$ సేరు |

కలిపి త్రాగించవలెను.

నరములు లాగినచో

| | | |
|---|---|---|
| నల్లమందు | — | $\frac{1}{4}$ తు |
| ఉమ్మెత్త | ... | $\frac{1}{8}$ తు |
| వస | ... | $\frac{1}{16}$ తు |

కలిపి ఇయ్యవలెను.

పరా:— పశువును దూరముగానుండు ప్రత్యేకస్థలముందుంచవలెను.

# పీనస రోగము

(Motbid growths in the Nasal Chamber)

ముక్కు రంధ్రములలో ఒక విధమైన చీముతో కురుపలుగానుండు రోగము. ఈ కురుపలు బాగుగా పెరిగి పగిలి చీముకారును. అవి పెద్దవైనప్పుడుఉచ్ఛ్వాస నిశ్వాసములను ఆటంకపరచును ముక్కు పరీక్షించి చూచిన లోపల కురుపలు ప్రత్యక్షముగా కనపడును.

చికిత్స

అవిసె పువ్వులు రెండును, ఆవునెయ్యి నిమ్మకాయంత, పది ఉప్పుగల్లులు, తెచ్చి నిప్పుమీద కాచి, ఆ చమురు ముక్కులో పుట్టలు ఎక్కువగానున్న యెడల అర తులము రస కర్పూరము పైతైలములో కలిపిపోయవలెను

"జీవధనరక్షిణి" నుండి

వాకుడు కాయలు తెచ్చి దంచి ఒకగుడ్డలో వేసి ముక్కు రంధ్రములలో పిండినయెడల తుమ్ములు వచ్చును. ఆ తుమ్ములతో మైల తెగి పోవును.

## ఊర్ధ్వశ్వాస రోగము

చలి, వానలలో త్రిప్పుటచేతను, మితముగా బండి కట్టి తోలుటచేతను, ఊపిరి తిత్తులలో నీవ్యాధి కలుగును.

వణకు చుండును. చెవులు వాల్చును. శరీరము వేడిగా నుండును. ఊపిరి యాడుట కష్టముగా నుండును.

చికిత్స

| | | |
|---|---|---|
| కర్పూరము | — | 1/2 తు |
| సురేకారము | — | 1/2 తు |
| ముసాంబ్రము | — | 1/2 తు |
| నల్లమందు | — | 1/2 తు |

కలిపి ముద్దచేసి తేనెతో కలిపి ఇయ్యవలెను.

## తుమ్ముల రోగము (*Catarrh*)

పశువులకు జలుబు చేయుటచేత తుమ్ములు రావచ్చును. లేక కపాలములో ఒకవిధమైన రోగముపుట్టి రావచ్చును. చూడిగానున్న పశువులకు పెద్దజంతువులకు ఇవి రావచ్చును.



## చికిత్స

| | | |
|---|---|---|
| నల్లమందు | — | 1/4 తు |
| కర్పూరము | — | 1/2 తు |
| కర్పూరతైలము | ... | 2 1/2 తు |

కలిపి త్రాగించవలెను.

లేక

వెంపలియాకురసము కలిపి ముక్కులలో పోయుము.

లేక

నీరుల్లిపాయలరసము ముక్కులలో పోయుము.

## నీరుచుఱుకు (*Stranguary*)

దీనినే మూత్రాశ్మరి రోగమందురు.

ఉచ్చబుడ్డ వాచుటచేతగాని, దానిలో రాయి ఉండుట చేతగాని, ఈవ్యాధి కలుగును. చిరుకప్పలు కరచుటచేత గూడ ఈవ్యాధి కలుగునని కొందఱు చెప్పుదురు. మూత్రము బొట్లు బొట్లుగా పడును. చుఱుకుగానుండును కడుపు బిగబట్టును. మూత్రము విడుచునపుడు పెద్దబాధ కలుగును.

## చికిత్స.

మరా:—నీరు బాగుగా త్రాగించవలెను. వేడి కాపులు తీయవలెను

తరువాత

నీరు — 1 సేరు

కలిపి త్రాగించవలెను.

ఔ ష

సురేకారము — 1 తు
గుగ్గిలము — 1 తు
కర్పూరతైలము — 50 తు

కలిపిత్రాగించవలెను.

ఔ ష

దూసరాకు — 2 పిడికిళ్ళు
తాటిబెల్లము — ½ సేరు
మంచిబెల్లము — ½ సేరు

కలిపి ఈయవలెను.

## మలమూత్రబంధరోగము

ఈవ్యాధిఅనేక కారణములవల్ల రావచ్చును. ఊపిరిధారాళముగా పీల్చుకుండుట, అమితమైన బాధకలిగి యుండుట మొదలగు లక్షణములుండును.

### చికిత్స

వెంటనే విరేచనమునకు మందియ్యవలెను.

ఉప్పు — 80 తు
వాము — 1¼ తు
వేడినీరు — ½ సేరు

కలిపి త్రాగించవలెను.



ఔ ష

గురువిందాకుపసరు — ⅛ సేరు
కలినీరు — ⅓ సేరు

కలిపి పశువుయొక్క వయస్సునుబట్టి త్రాగించవలెనుగాని ఎక్కువగాపోసినయెడల ప్రేగులకు అపాయము కలుగును.

ఔ ష

తంగేడుచిగుళ్ళు — పిడికెడు
కలినీరు — ½ సేరు

కలిపిత్రాగించవలెను.

ఔ ష

కట్టివిడిసినగుడ్డనీరు, వేడినీరు, రాజనపు పిండి, వస్త్రకాళితము చేసిన పిడకబూడిద, ఇవికలిపి దీనిలో పాదినీరుపోసి పశువునకు పోసినయెడల ఈవ్యాధికుదురును.

పశువు తన గంజరము త్రాగుచుండిన యెడల

ముసాంబ్రము తెచ్చి మెత్తగానూరి నూనెలోకలిపి బొత్తకు రాసినయెడల గంజరము త్రాగదు.

ఔ ష

ఉప్పు మెత్తగానూరి నాలుకకు అప్పుడప్పుడు రాయుచుండవలెను.

## శేరుమాద (Cystitis)

పశువు అంగముమీద ఒక విధమైన కురుపులోపడ

ఏర్పడివాచును. పశువునకు చాల బాధగానుండును.

చికిత్స

తీవ్రముగా వాచిన యెడల శస్త్రచికిత్స చేయించవలెను.

సామాన్యముగా నుండిన

| | | |
|---|---|---|
| కసిందాకు | ... | పిడికెడు |
| నల్లజీలకర్ర | — | 3 తు |

కలిపి నూరి ప్రతిదినము వాపుమీద రాయవలెను.

పశువు మూత్రము పోయనిచో

| | | |
|---|---|---|
| సురేకారము | — | 1 తు |
| గోరోజనము | — | 1 తు |
| కర్పూర తైలము | — | 3 తు |
| నీరు | — | 10 తు |

కలిపి త్రాగించవలెను.

లేక

| | | |
|---|---|---|
| గుంటగలిజేరాకు పసరు | — | 1/4 సేరు |
| ఎర్రజొన్నలు | — | 1/8 తు |
| కలినీరు | — | 1/2 సేరు |

కలిపి త్రాగించవలెను.

లేక

సొంటి, పిప్పలి, మిరియాలు పొడిచేసి కలికము వేయుము.

## ఉంగిడి (*Sorghum Poisoning*)

లేత జొన్నమొక్కలుగాని, ఆముదపు ఆకుగాని



పశువు తినుటవల్ల ఈవ్యాధి తరచుగా వచ్చుచుండును. వానిలో నాముపంటి ఒగరుపదార్థముండును. ఆవిషపదార్థము తినుటచే నీవ్యాధి వచ్చును. వెంటనే తగినచికిత్స చేయకపోయినచో అపాయముకలుగును.

చికిత్స

వావిలాకు రసముగాని, ఉంకుడుగాయ నురుగుగాని ముక్కురంధ్రములలో పోయుము.

లేక

20 తులముల నిమ్మరసముగాని, 20తు పాతచింతపండు పులుసుగాని లోపలికి ఇయ్యవలెను. తరువాత కొంచెము ఆముదము ఇయ్యవలెను

లేక

నల్లేరుకొనలు ముద్దచేసి నోటిలో పెట్టుము.

## గంగడోలుకిందవాపు *Anasarca*

ఇది పెడపురుగు కుట్టుటవలన వచ్చునని కొందరుతలంచెదరు. పైవాపుయొక్క చర్మముక్రిందనుండు జల్లిపొరలో ఒకవిధమైన వాతపు నీరుండును గొంతు మొదలు గంగడోలువరకును, ముందుకాళ్ళును వాచి చర్మము వ్రేలాడుచుండును.

చికిత్స

ఆవాపుపై సారములు తోగిచి ఉడికించిన పేడరసముతో ఆవాపుమీద చీపురుకట్టతో కొట్టవలయును.

లేక

| | | |
|---|---|---|
| మిరియాలు | — | 1 తు |
| తాళిసపత్రి | — | 1 తు |
| పెట్లుప్పు | — | $\frac{1}{2}$ తు |
| హారతికర్పూరము | — | $\frac{1}{2}$ తు |
| వేడిగంజి | — | $\frac{1}{2}$ సేరు |

కలిపి రెండువేళల త్రాగించవలెను.

పరా:— సారముగల పచ్చిమేత పెట్టవలెను.

## అరువాపు (*Yoke Galls*)

బరువులు ఎక్కువగా మోయుటవలనను, బురదనేలలో బండ్లుతోలుటవలనను, విసుగువిరామము లేక రాత్రింబవళ్ళు బండిపనిచేయుట వల్లనను, మెడమీద కాడి నునుపులేక గరకుగానుండుటవలనను బండి ముందు బరువుగాని, వెనుకబరువుగాగాని ఉండుటచేతను ఈఅరువాపు కలుగును

చికిత్స

దొండాకు పసరుపావుసేరు వాపుమీద రాయుము.

లేక

[illegible] పలుకులు కట్టినయెడల ఒకదూదియేకును ఆముదములో ముంచి ఆయేకును వెలిగించగా పడుచుక్కలు ఆపలుకుల పై పడునటుల చేయవలెను.

లేక

దున్నపోతుపేడ, రాతిసున్నము కలిపి రాయుము.



లేక

రేగడబురద తీసికొనివచ్చి వాపుమీదపూయుము.

## ప్రేగులవాపు

పశువు శరీరమునకు చలిగాలి తగులుటచేతను, ప్రేవులపైని దెబ్బలు తగులుటచేతను, పదార్థము లేవియైనను ప్రేగులలో చిక్కుకొనుటచేతను, ఈవాపుయేర్పడును.

పొత్తికడుపు త్రిప్పును. ముఖము వాడిపోవును. మూత్రపురంగు మారును. ప్రేగులలో ఒకవిధమైన మంటపుట్టును. కొమ్ములు, కాళ్ళు నల్లబడును. కన్నులు లొట్టలుపోవును.

చికిత్స

| | | |
|---|---|---|
| నల్లమందు | — | $\frac{1}{2}$ తు |
| నెయ్యి | — | 1 సేరు |

కలిపి త్రాగించవలెను.

ఈవ్యాధికి ముఖ్యముగా వేడినీటితో కాపులు వేయుట మంచి చికిత్స.

## చిట్టుకుట్టు వ్యాధి.

ఈవ్యాధియు ప్రేగులకు సంబంధించే యుండును. [illegible]చెము కడుపునొప్పియుండును. మేత తినదు. నీరు త్రాగదు. మందమతిగానుండును.

చికిత్స.

| | | |
|---|---|---|
| సొంటికషాయము | ... | [illegible] |
| ఆముదము | ... | 10 [illegible] |

కలిపి త్రాగించవలెను.

లేక

లేత కొబ్బరికాయలోనుండునీటిని, దానిలోనుండు లేత కొబ్బరితో కలిపి దినమునకొక గొట్టమువంతున మూడుదినములు పోయును.

## కల్లవాపులు. *Glanders*

---

ఈ వ్యాధి కొన్ని సూక్ష్మజీవులవల్ల కలుగుచున్నది. ఈ వాపు మూడుదినములు మొదలు పదునాలుగు దినములవరకు ండవచ్చును. లేక వెంటనే తగ్గవచ్చును.

### చికిత్స

వాపుమీద వాతవేసి ఆవుపేడ, పాలుకలిపి వాపు మీద పూయవలెను.

లేక

వావిలాకు పసరులో పుట్టమన్ను కలిపి శరీరమునకు పూయవలెను.

లేక

| | | |
|---|---|---|
| మిరియాలు | ... | 1 తు |
| చేదు జీలకర్ర | ... | 1 తు |
| శొంఠి | ... | 1 తు |



తెచ్చి నూరి ఉమ్మెత్తాకు రసములో కలిపి వాపులకు రాయవలెను.

లేక

దుష్టపాకు పసరు ఆ వాపుకు పూసి లోపలికి కొంచెము ఇయ్యవలెను.

లేక

నిలువుగాను, అడ్డముగాను వాతలువేసి, లోపలి గాడిదగడపాకు రసము ఒక పావుసేరు త్రాగించవలెను.

## మెడమీదిపుండు *Abrasions*

---

దీనినే కంతియందురు. రైతుల పశువులకీ కంతి సాధారణముగ బుట్టుచుండును. ఇది మిగుల సూక్ష్మముగ బహుళ దేకునుగాని, యీక్రింది సలహాప్రకారము నడచిన యెడల చాలవరకు అపాయము కలుగకుండ జేయవచ్చును. కంతి ప్రారంభము మెడమీద గీచుకొని పోయినట్లగును. కాడి రాపిడివల్ల దుమ్ము చర్మములోనికి పోయి కంతిని బుట్టించును గనుక పశువుల మూపుమీద గాయము కడకుండునట్లు కాడిని రెండు ప్రక్కలను సమానముగ నుండునట్లు కట్టవలెను. ఒకవైపున బరువుతక్కువగను, ఒకవైపున యధికముగను నుండరాదు. కాడికి మన్ను మొదలగునవేవియు లేకుండ పరిశుభ్రముగ నుండవలెను. ఎద్దుమూపుమీదకూడ నెట్టి మలిన ముండగూడదు. ఇట్టింటివి మొదల సాధారణముగ పుట్టుచుండును.

ఎట్టి జాగ్రత్తపుచ్చుకొనినను, ఏ కారణము చేతనైననేమియివి పుట్టుచుండును. కంతిపుట్టినపశువులచే నెట్టిపనిజేయింపక వానికి పూర్తిగ విశ్రాంతి యొసగవలెను. గాయముపూర్తిగ మానువరకు పనిచేయింపకుండుట యుత్తమము. లేదా కాడికట్టవలసిన అవసరములేనిపని యేదైన అనగా కుప్పనూర్పులు మొదలగు పనులలో పెట్టవలెను. కాడిమెడమీద నున్నంతకాలము పుండు బాగుపడుట దుర్లభము. మెడమీద కాడినిలుచు ప్రదేశమున మంట, నెప్పితో కూడినదద్దురు వల్లను, అక్కడనుండు వెంట్రుకలు ఊడిపోవుట వల్లన, ఈజబ్బు ప్రారంభమని తెలిసికొనవలెను. అప్పుడు జంతువుతో పనిచేయింపరాదు. పుండును శుభ్రముగ కడిగి దినమునకు రెండుపర్యాయములు (ఒకగంట సేపు) చన్నీళ్ళ ధారను విడువవలెను. తరువాత ఆభాగము బాగుగా ఆరినతరువాత హారతికర్పూరము కలిపిన మంచి నూనెగాని, కొబ్బరినూనెగాని నొప్పిపోయి తిరిగి వెంట్రుకలు వచ్చువరకు బాగుగా పుండుకు రాయవలెను.

పుండుపడిన పిమ్మట మరల పశువుతో పనిచేయించిన యెడల అప్పుడు వాపు చాలాపెద్దదై, యెక్కువ బాధపెట్టును. మూడు పాళ్ళు ఆవపిండియు, నొకపాలు మిరపకాయల పొడి నీళ్ళతో కలిపి వేయుట చాలమంచిదని తెలియుచున్నది. ఇట్లు చేయుచున్నచో కంతిచీముతో వాచియున్నయెడల పగిలిరసి నొప్పి వేయును. లేక వాపును హరించును. వాపుపగిలినయెడల దానికి మామూలుపుండుకు చేయు చికిత్సయే పుండుమానువరకు చేయవలెను. వాపుహరించినయెడల చిన్నకాయవలె మూపుపైని నిలిచియుండును. ఇదిపశువునకు చాల చిక్కుగ



నుండును. కాడికట్టి పనిచేయించినపుడెల్ల నిదితిరిగి వాచి పెద్దదై బాధపెట్టుచుండును. పనిచేయించిన కొలది పెద్దదగుచుండును. కనుక వైద్యునిచే శస్త్రము చేయించుటతప్ప దీనికి మరియొక చికిత్సయేమియు గానరాదు. కనుక మొదటిలోనే చికిత్స చేయుట చాలమంచిది.

### తదితర చికిత్స

తడిబూడిదగాని, ఎండిన అరటియాకు చూర్ణము, వెన్నపూస కలిపిగాని రాయవలెను.

## ఉన్మాదము *Mania or Insanity*

పిచ్చికుక్క, నక్క, తోడేలు, మొదలగునవి కరచినపుడు పశువులకు ఈవ్యాధికలుగును. నాడిచురుకుగా నుండును. చిక్కని పుమ్మియేర్పడును. పశువు దాహము కలిగియుండును. గొంతుక బాధగానుండును. మనుష్యులుగాని, తదితర జంతువులుగాని దగ్గరకువచ్చినపుడు కరవబోవును.

### చికిత్స

ఈవ్యాధిగలపశువునకు చికిత్సవలన యేమియు ప్రయోజనము లేదు. కానికరచిన గాయముమీద గరిటెతోగాని, ఇనుపకడ్డీతోగాని, వెంటనే కాల్చవలెను. వీలులేనిచో పశువుల డాక్టరుగారికి చూపించవలెను.

## తలతిరుగుడురోగము (Gid)

ఈవ్యాధి వచ్చిన పశువు తక్కెసలాడును. వెర్రిచూపులుచూచును. కాళ్ళు నిగడదన్నును. నడువలేదు. మేత, నెమరుమానును.

## చికిత్స

కరిదూపము — చేరెడు
శొంటి — పవటాకు
మిరియాలు — 2 తు
పిప్పలి — 1 తు

తెచ్చి కషాయముకాచి తరువాత దానిలో బీరాకు పసరు, నెయ్యి కలిపి ఒక తవ్వెడు వంతున త్రాగించవలెను. నెమ్మదిగానిచో తలచుట్టు వాతలు వేయవలెను.

## నల్లకప్పు వేయుట

పశువు ఎండలో నిత్యము పనిచేసినపుడు శరీరము ఉడుకెత్తును తలకు వేడి తగులును. ముఖము పాలిపోవును. దేహము కృశించి నల్లగానుండును సరిగా మేతతినక మందమతిగానుండును.

ఈ వ్యాధికి తృప్తికరమైన చికిత్స లేదు. కాని మోదుగపువ్వు 8 తులములు తెచ్చి సన్నికలమీద బాగుగా నూరి అర్ధసేరు కల్లుతో కలిపిపెట్టవలెను.

లేక

వెదురాకు ... పిడికెడు
నేలవేము ... ½ తు
నల్లేరు ... ½ తు
అడ్డసరాకులు ... పిడికెడు
ఆవపిండి ... ½ తు
గుమ్మడి పండు ... 1



తెచ్చి వీటిని కడుగుతో నూరి తినిపించిన, నల్లకప్పు పోవును.

## నల్లతెవులు

ఇది బురదనేలలోని తుంగ మొదలగు గడ్డి పదార్థములు తినుటచేత రావచ్చును. ఇదియును ఒకవిధమైన అంటువ్యాధి. నెత్తురులో పుట్టిన వ్యాధియగుటచే శరీరమంతయు వ్యాపించును. చర్మముక్రింద గడ్డలు లేచును. అవి తాకిచూచినచో బురబురలాడును. ఈ వ్యాధి తగిలిన పశువులు వెంటనే చనిపోవును.

## చికిత్స.

ముసాంబ్రము — 2½ తు
శొంటిపొడి — 2½ తు
భేదిఉప్పు — 30 తు
నీళ్ళు — 1 సేరు

కలిపి త్రాగించవలెను.

లేక

దిరిసెనచెక్క రసము — ½ సేరు
మనుష్యుల మూత్రము — ½ సేరు

కలిపి దినమునకు మూనెడు వంతున 9 దినములు త్రాగించవలెను.

పరా :— వ్యాధి తగిలిన పశువును ప్రత్యేకముగా నుంచవలెను.

# ఎండురోగము

ఈరోగము వాతమువల్ల కలుగును. శరీరతత్వము చెడిపోవును. ఒకవిధమైన ఎండురోగమారంభమై కాళ్ళు, దేహము సన్నగిలి క్రమక్రమముగా బలహీనమైపోవుచుండును.

## చికిత్స

| | | |
|---|---|---|
| చేదొండాకు పసరు | — | ¼ సే |
| పాలు | — | ¼ సే |

కలిపి కాలునకు 20 దినములు తోమవలెను.

వలా:— వారమునకొకసారి విరేచనమునకు మందియ్యవలెను. మంచి మేత మేపవలెను.

# అపిరి (Ophthalmia)

కండ్లకు అదురు దెబ్బలు తగులుటవలనను, మనుష్యులు రాళ్ళు మొదలగునవి పశువులమీద విసరునపుడు కంటికి తగులుటవలనను, లేక కంటిలో ఇసుక మొదలగు వస్తువులు పడుటవలనను, అతివేడివలనను ఈవ్యాధి వచ్చును.

## చికిత్స

రెప్పలలోను, కంటిలోను ఉండు మలిన పదార్థములు తీసివేసి వేడినీటితో కడుగవలెను.

| | | |
|---|---|---|
| [illegible] | — | [illegible] తు |
| పెరినెయ్యి | — | [illegible] తు |
| అంటిదుంపరసము | — | [illegible] తు |



కలిపి 5 దినములు రాత్రిలందు కలికము వేయవలెను.

లేక

అరటియాకు రసము కంటిలో పిండుము.

# కంటిలోని పువ్వులు

## (*Diseases of the eyes*)

కంటిలో పువ్వులు వేసినయెడల కనుగ్రుడ్డునందు ఒకతెల్లని మచ్చయుండును. వెలుతురును చూచుట కష్టముగానుండి కండ్లనుండి నీరుకారును. తగు చికిత్స చేయనియెడల అంధత్వము కలుగును.

## చికిత్స

| | | |
|---|---|---|
| దొండాకు పసరు | ... | కొద్ది |
| మిరియాలగింజలు | ... | 2 |

నూరి కండ్లలో పెట్టవలెను.

లేక

| | | |
|---|---|---|
| [illegible]పసుపుకొమ్ము | ... | 1 |
| ఉప్పుగల్లు | ... | 1 |
| మిరియము | ... | 1 |

తెచ్చి కాకరాకు పసరుతో అరగదీసి కంటికి పూయవలెను.

లేక

పుగాకు, ఉప్పు, గోటిలో వేసి మెత్తగా నూరి తెల్లని గుడ్డలో వేసి కంటిలో పిండవలెను.

లేక

పసిబాలుర మూత్రము తెచ్చి వారముదినములు కండ్లలో పెట్టిన నెమ్మదించును.

లేక

దిరిసెన చెక్కరసము, మిరియాలు, తగినంత తెచ్చి నూరి రెండు దినములు కుడి కంటిలో పువ్వు ఉన్న యెడల ఎడమ చెవిలోను, ఎడమకంటిలో పువ్వుఉన్నయెడల కుడి చెవిలోను పోయవలెను.

లేక

పిప్పళ్ళు, నాటె, సమానముగా తెచ్చి తేనెతో నూరి కంటికి పెట్టవలెను.

లేక

నెబ్బు, సీనా పంచదార మెత్తగానూరి కంటిలో పెట్టుము.

కంటి తెలుపులకు

కను గ్రుడ్డునకు దెబ్బ తగులుటవలనగాని, జలుబువల్ల గాని, రావచ్చును. [illegible] నీటి కాసులందును.

చికిత్స

మిరియాలు — 1 తు

అక్కలకర్ర — ½ తు



లవంగాలు — ½ తు

ఉప్పుడుబియ్యము — 1 తు

సమానముగా తెచ్చి నిమ్మకాయ రసములో కలిపి కోడి ఈకతో రాయవలెను.

## కన్నులు పుసికట్టుట

పశువులకు నీరసస్థితివలనను, అతి వేడివలనను, కంటికి జబ్బు చేయుటవలనను, కంటికి దెబ్బతగులుటవలనను ఈ వ్యాధి కలుగును.

చికిత్స

పటిక వేసిన వేడినీటితో పుసులు కడుగవలెను. ముఖ్యముగా వంట ఆముదము కాది పశువు యొక్క [illegible] నాలుగైదు దినములు పెట్టవలెను.

లేక

మైలతుత్తము వేసిన వేడినీటితో కండ్లు కడుగవలెను.

లేక

పసుపుగాని, కుంకముగాని కంటికి పెట్టుము.

లేక

సారచేప తలలోని రాయి, ఖర్జూరపు గింజ చనుబాలతో అరగదీసి కంటిలో పెట్టిన పుసులు నెమ్మదించును.

మరి:— పశువును [illegible] వచ్చునప్పుడు స్థలమునందు మాత్రము కట్టవలెను. మేత [illegible] కంటె తగ్గించి పెట్టవలెను.

## కన్ను తెల్లబారినందుకు

చిల్లగింజ, చింతగింజ, మైలతుత్తము, సాలామిశ్రి, తగినంత తెచ్చి ఒకసానమీద అరగదీసి ఆ గంధము కంటిలో వేయవలెను.

గోగువేరు, పులుగుడు మూలము తెచ్చి కొంచెము నీటితో సానమీద అరగదీసి కంటికి పెట్టవలెను.

## కంటిపొరలు

కంటికి మొదట కొంచెము పొర వేయును. తరువాత ఎక్కువై కన్ను తెల్లబడును. ఈపొరలో ఒకవిధమైన పురుగు తిరుగుచుండును. పొరలు ఎక్కువగా నున్న యెడల శస్త్రచికిత్స చేయవలయును.

## చికిత్స

బొమ్మజెముడుపాలు తెచ్చి కోడిఈకతో కంటికి ఒక దినము రాసి మరునాడుగాక మూడవ దినమున వెన్న, నీరుల్లిపాయరసము, దొండాకు పసరు కలిపి కంటికి పెట్టవలెను.

లేక

సబ్బు, పటికబెల్లము, తగినంత తెచ్చి మెత్తగా నూరి కండ్లలో పెట్టవలెను.

లేక

[illegible]డాకు పసరులో పటిక బెల్లపు పొడి మెత్తగ కలిపి కంటిలో వారము దినములు పెట్టవలెను.



## కండ్లదృష్టి తగ్గిన యెడల

పది మిరియాలు పొడిచేసి తుందిలపాకు రసముతో కలిపి కంటిలో పెట్టవలెను.

లేక

సొరచేప మలము పది దినములు కంటిలో పెట్టవలెను

## రేచీకటి

పశువులకు రాత్రులందు దృష్టి కన్పించక తక్కులాడును.

## చికిత్స

చేపక్రొవ్వు, తేనె కలిపి కంటిలో పెట్టవలెను.

లేక

ఆవువెన్న కంటిలోపెట్టి చన్నీళ్ళు మూడుదినములు కొట్టవలెను.

# చెవిపుండ్లు

## (*Diseases of the ears*)

చెవిగూబలోగాని, లోపలిభాగమునగాని కురుపులు, వ్రణములు మొదలగునవి లేచి చెవిచెడిపోవును.

## చికిత్స

| | | |
|---|---|---|
| మంజిష్ట | — | $\frac{1}{4}$ తు |
| ఇంగువ | — | $\frac{1}{4}$ తు |

| | | |
|---|---|---|
| సైంధవ లవణము | — | ¼ తు |
| వెల్లుల్లిపాయలు | — | 3 తు |

తెచ్చి కలిపి కాచి చెవులో పోయవలెను.

లేక

| | | |
|---|---|---|
| ఆవుపాలు | — | 4 తు |
| సైంధవ లవణము | — | ½ తు |
| తేనె | — | 4 తు |

కలిపి చెవిలో పోయుము.

లేక

వేపనూనెగాని, గవ్వసున్నము, నిమ్మరసము కలిపిగాని చెవిలో పోసి చెవిని కొమ్ములకు కట్టవలెను.

చెవిలో చీము

| | | |
|---|---|---|
| వావిలాకుపసరు | — | 2 తు |
| మంచినూనె | — | 4 తు |

కలిపి చెవులలో పోసి, చెవులను కొమ్ములకు కట్టవలెను.

# దంతరోగములు

## *Irregular and ugly teeth*

దంతముల ప్రక్కనరములు చెడుటవలనను, పుట్టకొక్కు జాతి సంబంధమైన పురుగులు లోపలిభాగపు పంటిని తినుట వలనను, ప్రక్క దంతములు సమానముగా లేక పోవుటవలనను, దాప పండ్లు, మునిపండ్లు కదలుటవలనను, పశువు మేతమేయు[illegible]డు, నెమరు వేయునపుడు నొప్పి కలుగును.



చికిత్స

దంతములు సరిగా లేనియెడల ఆకురాతితో అరగదీయవలెను.

# ఎముకలు విరుగుట (*Fractures*)

ఒక అవయవముయొక్క పెద్ద ఎముకలలో నేదైన పాంతముగ విరిగి నపుడట్టి విరిగిన ప్రదేశమునకు క్రిందనున్న భాగము నిరాధారమై వ్రేలాడును. అట్టి అవయవము పయిన యేమైన భారము మోపుటకు జంతువున కవకాశము లేదు. ఎముకమాత్రమే విరిగి చర్మముపైన గాయము కానియెడల విరిగిన యెముకల అంచులను దగ్గరకు చేర్చి, యెల్లపుడు నొక స్థితిలోనుండునట్లు బద్దలు వేసి కట్టు కట్టవలెను. వెదురు బద్దలు చీల్చి యొక్కొక్కటి రెండంగుళముల వెడల్పుగల ముక్కలు జంతువుకాలునకు తగినట్లు చేయవలెను. విరిగిన చోటున [illegible]గుళములు పైనుంచి యారంగుళముల క్రిందకు వచ్చునంత పొడుగుండునట్లు బద్దలు చీల్చవలెను బద్దలు వేసికట్టుటకు పూర్వము విరిగిన భాగమునకు గుడ్డ చుట్టవలెను. లేనియెడల బద్దలు చర్మమును చీల్చును. ఒకసారి బద్దలు వేసి కట్టిన పిమ్మట [illegible]గారములవరకు కట్టు విప్పగూడదు.

తదితర చికిత్సలు.

మొదట చింత గింజల బొదుకు రుబ్బి జిగురు వచ్చునట్లు ఉడకబెట్టి ఒక ముతక గుడ్డ పట్టీగా చింపి అజిగురు బాగుగా [illegible]

ముందుగా విరిగిన ఎముకను స్వస్థానములో చేర్చినైన అవట్టి గుడ్డను వేసి దానిమీద మరియొక గుడ్డను వేసి సన్నగా చెక్కిన బద్దలు, పైన వేసికట్టి 15 దినములుంచిన తరువాత కట్టుపైనున్న బద్దలు తీసివేసిన యెడల నొప్పిమానును. చింతబెందుకు దారకముతో కుమ్మరమట్టితో పట్టీ వేయవచ్చును.

వావిలాకు పసరు — 4 తు
గలిజేరాకు పసరు — 4 తు
మిరియాలు — 2 తు
మినపపిండి — 2 తు
వెన్న — 2 తు
పాలు ... $\frac{1}{4}$ సేరు

తెచ్చి వారము దినములు విరిగిన భాగమందు కట్టవలెను.

## బెణుకుట (*Sprain*)

పశువు కాలుయొక్క ప్రతికీలు రెండుగాని, యంతకు పెచ్చుగాని యెముకలతో కూడి నారత్రాళ్ళవంటి వానితో చేర్చబడియుండును. జంతువు కాలుజారినయెడలగాని, తప్పటడుగులు వేసినందునగాని, యధిక వేగముగా పోవుటవలనగాని, లేదాయధిక బరువులాగుటవలనగాని, యీ పీచుత్రాళ్ళు విశేషముగా లాగబడుటయైన, తెగిపోవుటయైన సంభవించును. ఈ లాగు తటస్థించినపుడు కీలు (బెణికినదని) యిరుకు పట్టినదని తెలిసికొనవలెను. పశువులలో నతిసామాన్యముగ



యిరుకుపట్టు కీళ్ళు యేవనగా యేమన మలుంగు, చిన్నముణుకు (మణికట్టు లేక గుత్తి) దెబ్బ మొదలగునవి. బెణికిన కీలుపైన చేయివైచి చూచినయెడల అది వేడియై, బాధకరముగనుండి వాపుకలిగి యుండును. ఇరుకుపట్టిన కీలుకు చాల వేడియైన నీటితో కాపుతీసి పిమ్మట

కర్పూరము — 1 తు
కొబ్బరినూనె — $\frac{1}{4}$ సేరు

కలిపి పూయవలెను.

రెండువారములైన పిమ్మట కుంటున్న యెడల

వర్ణావాలు (సాసువులు) — 3 భాగములు
మిరపకాయలు — 1 భాగము

తెచ్చి నీటితోకలిపి ముద్దచేసి యిరుకుపట్టినచోట నైదు నిమిషములు బాగుగ చికిత్స చేయువలెను.

### తదితర చికిత్సలు

కర్పూరము — $1\frac{1}{8}$ తు
సబ్బు — $2\frac{1}{2}$ తు
కర్పూరతైలము = 10 తు

కలిపి నొప్పిగలచోట మర్దనచేయువలెను.

లేక

ఆవాలపొడి — 10 తు
కర్పూరతైలము — 15 తు
కొబ్బరినూనె — 15 తు

కలిపి బెణికినచోట మర్దనచేయువలెను.

లేక

పచ్చిజెముడుపాలచెక్కను ద్రొక్కి మూడు దినములు బెణికినచోట కట్టు కట్టవలెను.

లేక

| | | |
|---|---|---|
| నేపాళనూనె | — | 1 పాలు |
| కర్పూరతైలము | — | 3 పాళ్ళు |

కలిపి నొప్పిగలచోట్లయందు తోమవలెను.

## కుంటుట

పనిచేయు జంతువులకు పాదములలో సాధారణముగా కుంటు కలుగవచ్చును. కనుక ముందు పాదములను పరీక్షించవలెను. పశువులకు డెక్కల (గొరిసెల) సందులలో రాళ్ళుగాని, యితరములైన గట్టివస్తువులేమైనగాని చిక్కియున్నవాయని చూడవలెను. అట్లేదైన చిక్కియున్న, నవి తీసివేసినయెడల కుంటు నిలుచును. గొరిసె సందులలో నేమియు లేనపుడు సుత్తెతో నెమ్మదిగా పాదములమీద సంతటను కొట్టి చూడవలెను. అట్లు నొక్కినపుడు నొప్పియున్నయెడల పాదమును లాగికొనుటకు జంతువు ప్రయత్నించును నొప్పియున్నయెడల కాలుకు లాడములు తీసివేసి తౌడుకు నీటితో కలిపిన సంచిలో వేసి కుంటుపోవువరకు దినమునకొకసారివంతున కాలుకు కట్టు కట్టవలెను.



## జెబ్బ కుడక జారుట

పల్లెలయందుండు పశువులకే, ప్రమాదము సామాన్యముగ తటస్థించును. ఎత్తుస్థలములనుంచి పల్లమునకు గెంటుటవలనగాని, తప్పటడుగు వేయుటవలనగాని, కాలు జారుటవలనగాని, యిది తటస్థించును. కుడక జారినకాలు, పైన భారమేమియు మోపలేదు గనుక మూడుకాళ్ళతో నడచును. జారినట్టి కీలును పట్టిచూచినయెడల యెముకయొక్క చివర భాగము మామూలు స్థలమునుంచి వెలుపలకువచ్చి చేతికి గట్టిగ తగులును. ఈస్థితి వెంటనే తెలిసికొని కీలు సరిచేసినచో నట్టి యవయవము బాగుపడుట కెక్కువ యవకాశము కలదు. దగ్గర లోతైన చెరువుగాని కాలువగాని యున్నయెడల దానిలో జంతువును ఈతకొట్టించవలెను. అందువలన కీలు సర్దుకోవచ్చును. లేనియెడల మంచప్రక్కన పడద్రోసి జబ్బకాలును, చిన్నమోకాలుమీదుగ త్రాడుగట్టి యొకరు దానిని ముందుకు నెమ్మదిగను, బలముతోను, లాగుచుండగా పైకివచ్చిన యెముక కొనను సాధకుడు తన యరచేతితో మామూలు స్థలములోనికి త్రోయుటకు ప్రయత్నించవలెను. ఇట్లు త్రోసిన "టుక్కు" మని యెముకలోనికి పోవును. పిమ్మట కుంటు చిహ్నములు పోయేవరకు నాజంతువును నెమ్మదిగ నుంచవలెను.

## మెడనరము పట్టుట *Sprain*

---

సాధారణముగా రైతులు ఎద్దులతో పందెములు వేసికొని బండ్లమీద ధాన్యముగాని, గడ్డిగాని, బరువుగాని, వేసి బురదగానుండు కాలువలో లాగించెదరు. అటువంటి సమయములలో పశువునకు మెడనరము సాగి ఒకవిధమైన నొప్పిని కలిగించును. అప్పుడు పశువుమెడ నటునిటు త్రిప్పుకొనలేక బాధపడును.

### చికిత్స

పశువును మెత్తనిస్థలమందు పడవేసి, నాలుగుకాళ్ళనుకట్టి, కొమ్ములకుగట్టి కగ్గమునుకట్టి ఒకజత ఎద్దులచే ఈడ్పించి కాళ్ళకట్లు విప్పుటకుముందే మెడకు ఇరుప్రక్కల వాతలు వేయవలెను.

లేక

కొమ్ములనందు మొదలుకొని తోకముడివరకు ఒక దారముతో కొలతతీసి ఆదారమును మడతవేయవలెను. మడచిన దారమును మరల కొమ్ములనందునుంచి వెన్నుమీదికి కొలత వేయగా మొదటి కొలతలో సగము అగును. అచోట గుర్తుపెట్టికొని వెన్నుకు అడ్డముగా ఆగుర్తుమీద వాత వేయవలెను.



## మందగుది
## (*String hault*)

ఈ వ్యాధిగల పశువును రైతులెన్నడును కొనజాలరు. ఇది వాతమువలన కలుగువ్యాధి. ఇట్టి పశువు పట్టిపట్టి నడచును. ఒక్కొక్కప్పుడు కాలుపైకి లాగుకొని నడవలేక పోవును.

### చికిత్స

ఈరోగమునకు సరియైన చికిత్స లేదు. కాని పశువైద్యశాలకు తీసికొనిపోయిన అచ్చటివారు ఒకవిధమైన మందును లోపలికి ఇంజెక్షను చేయుదురు. అట్లు చేయుటవలన ఒక సంవత్సరమువరకు ఆరోగము రాదనియు మరల యథాప్రకారముగా వచ్చుననియు చెప్పుదురు.

## మలిమిడికుంటు
## (*Sprain*)

ఒకవిధమైన చమురువంటి పదార్థము కీళ్ళు కలియు భాగములలో పుట్టి పైకుబుకుచుండును.

### చికిత్స

నూనె కడియము కాలుకు వేయుటమంచిది.

లేక

చిత్రమూలము, ఆముదము కలిపి పెట్టవలెను.

యోగ

సొంటి, పిప్పళ్లు, మిరియములు నీటితో నూరి ఉడికించి పూషనకు మర్దన చేయవలెను.

యోగ

| | | |
|---|---|---|
| మైలతుత్తము | ... | ½ తు |
| ముర్దారుసింగు | ... | ½ తు |
| హారతికర్పూరము | ... | ½ తు |
| కారుఇంగువ | ... | ½ తు |

తగినంత తెచ్చి నేతిలో కలిపి రాయవలెను.

యోగ

| | | |
|---|---|---|
| మిరియపు గింజలు | ... | 20 |
| దుష్టుపాకులు | ... | 7 |

నూరి ఆరసమును ముక్కులలో పిండవలెను.

## ఏనుగకాలు *Elephantiasis*

ఈ వ్యాధిగల పశువును దోమకాటువేసి, మరియొక పశువును అది కుట్టుటచే సూక్ష్మజీవులు పశువు నెత్తురులో ప్రవేశించి రక్తప్రసారమునకు ఆటంకము గలిగించును. అందువలన కాలు లావై, మెత్తనై ఏనుగుకాలువలె నగును. నడవజాలకుండును

చికిత్స.

ఈ వ్యాధికి సరియైన మందులు లేవు. కాని కాలునకు రెండువైపులను 6 అంగుళముల పొడవున వాతలు వేయవలెను.



## మెత్తగాళ్లు *laminitis*

రాతినేలలందున, కంకరరోడ్లమీదను, పశువులను బండ్లకట్టి తోలుటచేతను, దీర్ఘప్రయాణములు చేయించుటచేతను, సరియైన నాళములు డెక్కలను అడుగుభాగమున కట్టించక పోవుటచేతను, పశువుల గిట్టలు అరిగిపోవుటచేతను ఈ వ్యాధి కలుగును.

గిట్టలచుట్టు వాపుండును. ఆ వాపు పెద్దదైనయెడల గిట్టలూడిపోవును.

## చికిత్స

ఈ వ్యాధి నాపుటకు నాళములు కట్టించుటయే ముఖ్యమైన పని.

యోగ

| | | |
|---|---|---|
| కరక్కాయపొడి | ... | 1 తు |
| క్రొత్తసున్నము | ... | 1 తు |
| పటికబెల్లము | ... | 1 తు |

మెత్తగానూరి కాళ్ళను క్రిందభాగమందు రాచి ఉప్పునీటితో కాచవలెను.

యోగ

ముండ్ల టమాట ఆకును తెచ్చి ఉడికించి వెచ్చనిది కట్టవలెను.

లేక

తెల్లబాడిదచెక్క రసమును మజ్జిగతో కలిపి త్రాగించవలెను.

లేక

తవుడు, నీరు చిక్కగా కలిపి ఉడికించి దినమునకొకసారి కట్టించవలెను.

పరా:—డొక్కలు గట్టిపడువరకు జంతువుతో పనిచేయించరాదు.

## కౌడుపుండు *Foul*

పశువులు తిరుగునపుడు వాని గొరిజలచుట్టు మైలవంటి పదార్థము పేరుకొనును. ఆమైలను పరిశుభ్రము చేయకపోయినచో ఈవ్యాధి రావచ్చును. గొరిజలు వాచియుండును. త్వరలో చూడకపోయినయెడల పుండు చీముపట్టి మానుట కష్టముగానుండును.

### చికిత్స

పొటాసియము పర్మాంగనేట్ అను లోషనుతో గాని, ఫటికనీటితో గాని, వేడినీటితో గాని పరిశుభ్రముగా కడిగి తరువాత వెచ్చని ముద్దతో టపూరను ఉదయ సాయంకాలములందు కట్టవలెను.

## కొమ్ములు విరుగుట *Fractures*

పశువుల కొమ్ములు కదలుట, తొడుగూడుట, విరుగుట, కలుగుచుండును. దీనికి కారణము కొమ్ములకు కాడి కొట్టుకొనుచుండుటయు, ఇతరపశువులతో పోట్లాడుటయు నైయున్నది. పల్లపు ప్రదేశములలో బండ్లను వడిగా తోలినప్పుడు కొమ్ములకు తగిలి హానికలుగుచుండును. కొమ్ము కదలినప్పుడును, పైతొడుగూడినప్పుడును పైభాగము ఎఱ్ఱగ గానిపించుచుండును అట్టివానికి క్రిందిచికిత్స చేయవలెను.



ప్రతిదినము ఫినైలు ద్రావకముతో గాని. కాచి చల్లార్చిన శుభ్రమైన నీటితో గాని, ఆభాగమును కడిగి తుడిచి తారును బూయుచుండవలెను. క్రొత్తతొడుగు బట్టువఱకు పశువును కాడికట్టి పనిచేయింపరాదు.

### తదితరచికిత్స

పైతొడుగూడినయెడల వేడినీటితో కడిగి వెంట్రుకలు బలపాకుపసరులో ముంచి కొమ్మూడిపోయిన భాగమందు గట్టిగాచుట్టి కట్టుకట్టవలెను.

కొమ్ము అడుగుభాగమువరకు విరిగిన మిగుల అపాయకరము. కొమ్ముక్రిందనుండు పుఱ్ఱె రంధ్రములలోనికి రక్తము విశేషముగా పోయి అపాయము చేయును. కొమ్ములు మొదట్లోనికి విరిగినప్పుడును, అంతయు విరిగినప్పుడును కొమ్మును మాత్రము కలిసికొనిపోవునట్లు చేయుట యుత్తమము. విరిగిన పిమ్మట సాధ్యమైనంతత్వరలో ఆభాగమును దగ్గరకు చేర్పవలెను. కట్లు చేర్చుటకుముందు ఫినైలు ద్రావకముతో గాని, కాచి చల్లార్చిన నీటితో గాని శుభ్రముగ కడిగివేయవలెను. పిమ్మట విరిగిన భాగమును దగ్గరగ జేర్చి కట్లు కట్టవలెను. అక

ట్టుపై తారు రాచి దానిపై గట్టిగ మరియొక గుడ్డను చుట్టవలెను. ఈకట్లను మూడువారములవరకు నుంచవలెను. ఈకాలములో పశువుచే పనిచేయింపరాదు. కొమ్ము ఎంతమందముండునో అంతయు విరిగి తోడుగుత్తో వల్లలాడుచుండిన మొదల దానిని బాగుచేయ ప్రయత్నించుట నిష్ఫలము. విరిగినంతవరకు వాడియైన కత్తితో గోసివేయవలెను. అప్పుడు రక్తము విశేషము స్రవించును. దీనినాపుటకు చన్నీటితో దడిపిన కొన్ని గుడ్డలు గట్టిగ చుట్టవలెను. తరువాత మామూలు పుండ్లకు జేయుచికిత్సయే చేయవలెను. లోపలిభాగము కుళ్ళకుండ పరిశుభ్రముగ నుండునట్లు జాగ్రత్త పుచ్చుకొనుచుండవలెను.

## కొమ్ముడొల్ల

ఈవ్యాధి వాతమువల్లగాని, మరియే యితరవ్యాధులవల్లగాని, తలలో ఒకవిధమైన పురుగులు పుట్టి కొమ్ము డొల్ల చేయును. ముక్కులనుండి చీమిడికారును. కొమ్ము కొట్టి చూచినగా డొల్లవిధాన మ్రోగును. ఈవ్యాధిపుట్టిన వారము దినములకే పశువు క్షీణించును.

### చికిత్స

| | | |
|---|---|---|
| వస | — | [illegible] తు |
| రసకర్పూరము | — | 8 తు |
| పొగాకు | — | 7 తు |
| మంచిగంధము | — | 8 తు |

తెచ్చి నువ్వుల నూనెలో కలిపి చెవిలో పోయవలెను.



లేక

| | | |
|---|---|---|
| మిరియాలు | — | 1 తు |
| చేదుజీలకర్ర | — | 1 తు |
| ఆవాలు | — | 2 తు |
| వెల్లుల్లిపాయలు | — | $1\frac{1}{2}$ తు |

తెచ్చి నూరి చెవిలో పోయుము.

లేక

పొగాకురసములో నీరుసున్నము కలిపిగాని, లేక ఒక అరతులము పాదరసముగాని తెచ్చి పశువుయొక్క కొమ్మునకు బరమతో బెజ్జములు వేసి, ఆబెజ్జములయందు పైమందు పోసి గుడ్డవీలికలు పెట్టవలెను.

లేక

వాకుడాకు పసరుతీసి చెవులలో పోసి, చెవులు కొమ్ములకు కట్టవలెను.

## కొమ్ముమూద *Actynomicosis*

తలలో కురుపులు లేచి క్రమముగా పెరిగి కొమ్ములోపలి భాగమును తినుచుండును. ముక్కులనుండి చీము, నెత్తురు కారుటవలన పశువు బాధపడుచుండును. దీనికి సరియైన చికిత్స లేదు.

### చికిత్స

ఎండిన మిరెక ఆకులు తెచ్చి నూరి నీటితో రసముతీసి ముక్కులలో పోయుము.

టీక

| | | |
|---|---|---|
| వావిలాకు | — | 3 గుప్పెళ్ళు |
| నీరుల్లిపాయలు | — | $1\frac{1}{2}$ తు |
| వస | — | $1\frac{1}{2}$ తు |

తెచ్చి నూరి రసము తీసి యేప్రక్క కొమ్ము వాలినదో ఆప్రక్క ముక్కురంధ్రములో పోయును.

## గాయములు
## (*Cuts and wounds*)

గాయములు కొన్ని పెద్దవిగను, కొన్ని చిన్నవిగను, అనేకరీతులుగను నుండును కాని అన్నిటికి చికిత్స యొకటేవిధము. పుండ్లను పరిశుభ్రముగ నుంచుట యెక్కువముఖ్యము. మొట్టమొదట గాయముల విషయములో చేయవలసిన పని యేదన వానిని ఫినైలువంటి ద్రావకములో శుభ్రముగ కడుగుట. ద్రావకము లేనియెడల లభించనియెడల పరిశుభ్రమగు వేడినీటితో కడుగవలయును. ఇట్లు కడుగుటచేత పుండ్లపై నుండు మాలిన్యము పోవుటయేగాక పుండులో పురుగులు మొదలైనవి యున్నయెడల వానిని స్పష్టముగ జూడవచ్చును. అట్టివి యున్నయెడల వానిని తీసివేయవలెను.

గర్భమునందు గాయము పుట్టినయెడల లోనికండ కొంత బయటకువచ్చును. దానిని శుభ్రముగ కడిగివైచి, లోనికి తోసి కట్టివేయవలెను. ఒక్కొకప్పుడు రక్తనాళములు తెగును. రక్తము విస్తారముగా స్రవించుచున్నయెడల దీనిని గ్రహించ



వచ్చును. ఈరక్తము నాపుటకు మెత్తటి పీచుతోగాని గుడ్డతోగాని గాయముయొక్క రంధ్రమును మూసి గాయముయొక్క అంచుల చర్మమును కుట్టవలెను. సామాన్యముగా అప్పికార్యధులకు గట్టిగా కట్టు కట్టినయెడల రక్తము వచ్చుట మానును. కాళ్ళు మొదలగు ప్రదేశముల పుండ్లకు కుట్టనక్కరలేకుండ బాగుగ కట్టవచ్చును. చాల గాయములను కుట్టనవసరము లేకనే మాన్పవచ్చును. పరిశుభ్రముగ నుంచినయెడల త్వరగలోనే మానును. గాయముచుట్టునుండు వెండ్రుకలను కత్తిరించివేసినయెడల గాయము త్వరగా మానగలదు. గాయము ప్రతిదినము ఫినైలువంటి ద్రావకముతోగాని, వేడినీళ్ళతోగాని పొటాసియము పర్మాంగనేట్ లోషనుతోగాని కడుగవలయును. దుమ్ము పడకూడదు, ఈగలు మొదలగు పురుగులు వ్రాలకుండగను గాయముచుట్టును గుడ్డనుచుట్టుట మంచిది. లేక వేపనూనె పుండుమీద రాచినయెడల ఈగల బాధ యుండదు. పుండ్లను వెంటనే చికిత్సచేయక ఆలస్యము చేసినయెడల కుళ్ళి పురుగులు పట్టును. పురుగులు పట్టిన పుండ్లను కూడ పైవిధముననే శుభ్రముగా కడిగి పిమ్మట శ్రావణముతో పురుగులను లాగివేయవలెను. తరువాత పుండుమీద కర్పూరతైలమును వేయవలెను. దీనివలన తీసివేయగా మిగిలిన పురుగులుకూడ చనిపోవును. పురుగుల నిటు చంపిన తరువాత నీటిలో ఉప్పును కలిపి యాద్రావకముతో పుండును కడిగి వేపనూనెను రాయవలెను. దుర్గంధము వెలిగిన యెడల మైలతుత్తపు ముక్కతో దుర్గంధమంతయు పోవునట్లు తాకు

చుండవలెను. అటుతర్వాత గాయమునకు పైమాదిరిగానే చికిత్స చేయవలయును.

తదితర చికిత్సలు

| | | |
|---|---|---|
| పటిక | ... | 2½ తు |
| వేడినీరు | ... | 15 తు |

కలిపిగాని, పొటాసియము పర్మాంగనేట్ అను ఎర్రని పొడి వేడినీటిలో వేసిగాని, గాయము కడుగవలెను.

తగువాత

వెలిగారపు పొడి, మసిబొగ్గు పొడి, పటిక పొడి, మైలతుత్తపుపొడి — సమభాగములు.

తెచ్చి కలిపి ఆగాయముమీద చల్లవలెను.

లేక

| | | |
|---|---|---|
| మాదికాయపొడి | — | ½ తు |
| కాచుపొడి | — | ½ తు |

తెచ్చి గాయముమీద చల్లవలెను.

మరా :—ఆగాయముపై ఈగలు వాలరాదు. అట్లు వాలకుండుటకు

| | | |
|---|---|---|
| కర్పూరతైలము | — | 1 భాగము |
| మంచినూనె | — | 4 భాగములు |

కలిపి కా[illegible]పైన రాసినయెడల మానును.



లేక

| | | |
|---|---|---|
| మైలతుత్తము | — | ¼ తు |
| అన్నభేది | — | ¼ తు |
| పటిక | — | 1½ తు |
| వేడినీరు | — | ½ సే |

కలిపి రక్తము కారునపుడు ఉపయోగించవలెను.

లేక

| | | |
|---|---|---|
| జీడివిత్తులు | — | ¼ తు |
| వస | — | ¼ తు |
| మైలతుత్తము | — | ½ తు |
| కారుఇంగువ | — | ¼ తు |
| మంచినూనె | — | 8 తు |

కలిపి గాయముమీద రాయుము.

మరా :—వేపాకు, చింతాకు వేసి కాచిననీటితో గాయము కడుగుము.

పురుగులుపడి దుర్వాసనవేయు గాయములకు

| | | |
|---|---|---|
| కర్పూరతైలము | — | 2 పాళ్ళు |
| కర్పూరము | — | 1 పాలు |
| పొగాకుపొడి | — | ½ పాలు |

తెచ్చి కలిపి గాయములకు రాయవలెను.

లేక

| | | |
|---|---|---|
| తెల్లమంగ | — | 1 పాలు |
| కర్పూరము | — | 2 పాళ్ళు |

| | | |
|---|---|---|
| మంచినూనె | — | 8 పాళ్ళు |

కలిపి పూయవలెను.

లేక

సీతాఫలపుఆకు రసముగాని, కర్పూరతైలముగాని, వేప నూనెగాని, రాసినయెడల పురుగులు చచ్చును.

రక్తము నెత్తురుకారు కురుపులను కడుగుటకు

| | | |
|---|---|---|
| పటిక | — | $1\frac{1}{2}$ తు |
| వేడినీరు | — | 2 సే |

లేక

| | | |
|---|---|---|
| అన్నభేది | — | $2\frac{1}{2}$ తు |
| నీళ్ళు | — | $\frac{1}{2}$ సేరు |

లేక

| | | |
|---|---|---|
| మైలతుత్తము | — | 2 తు |
| నీళ్ళు | — | $\frac{1}{2}$ సేరు |

వీనిలో దేనితోనైనను కలిపి పుండ్లు కడుగవలెను.

తరువాత

మాచికాయపొడి, కాచుపొడి సమానముగా తెచ్చి కలిపి పుండ్లమీద చల్లవలెను.

# అకస్మాత్తుగా నెత్తురు కారుట

## *Worm under the skin*

పశువు చర్మముక్రింద ఒకవిధమైన పురుగుండి తోలు చిట్లచే తటాలున రక్తము కారుచుండును.



చికిత్స

వెంటనే గాయము పడినచోట జిల్లేడుపాలను గాని, బొంతజెముడుపాలనుగాని తెచ్చి పట్టించుము.

లేక

| | | |
|---|---|---|
| మైలతుత్తము | — | $\frac{1}{4}$ తు |
| అన్నభేది | — | $\frac{1}{4}$ తు |
| పటిక | — | $1\frac{1}{3}$ తు |
| వేడినీరు. | — | $\frac{1}{2}$ సేరు |

కలిపి రక్తము కారునపుడు ఆరంధ్రముమీద పోయవలెను.

# నరములు తెగినచో

నీలిమందు, తిప్పతీగె, గుంపెనవేళ్ళపై బెరడు తెచ్చి కాల్చి మసిచేసి తినిపించవలెను. తరువాత శరీరమునకు పుట్ట మన్ను నీటిలో కలిపి 20 దినములు రాయవలెను.

# పాడిపశువుల పాలగ్రంధుల రోగములు

గ్రుడ్డిచళ్ళు

కొన్ని కొన్ని పశువుల చళ్ళలో నొకటిగాని, అంత కెక్కువగాని, కన్నములు లేక పూడిపోయిన రంధ్రములుగల వై యుండును. అవు యీనినపుడు గ్రంధిలో పాలుపుట్టినను

పైకి రాఁజాలు లేకపోవును. పాలు పైకి వచ్చుద్వారమున కడ్డముగా చంటిచివర నొక పొర పెరుగుటయే యిందుకు కారణము. ఈ పొరనొక సలాక (Probe)తో గాని, కెతీటరు (Ctaheter)ను సాధనముతో గాని పొడిచి పాలుపైకి వచ్చునట్లు చేయవలెను.

## కండరము యొక్క సంకోచము

ఒక్కొక్కప్పుడు చంటి చివరనుండి పాలు తమంతట కారిపోకుండ కాపాడు కండరము సంకోచము నొందుటచే రంధ్రము మిగుల చిన్నదయి పాలు తీయుటకు దుర్లభము నగును. దీనికి ప్రతీకారము చేయుట దుర్లభము. శస్త్రకర్మముగ నుండును గాని యూహని మిగుల నేర్పరియైన వైద్యునిచే చేయవలసియుండును. అందువలన నైనను తప్పక లాభము కలుగునని చెప్ప వీలు లేదు. ప్రతిదినమును నొకలావైన సలాకను దానిని లోనికి జొనిపి పాలను దీయుచు వచ్చినయెడల రంధ్రము పెద్దదిగా వచ్చును.

## రంధ్ర బంధము

పొదుగునందు వాపు పుట్టినప్పుడు, అశ్రద్ధ చేసినయెడల చళ్ళలోని రంధ్రముల చుట్టునుగల పొర దళసరియై రంధ్రము సన్నగించును. దీనికిని పై విధముననే వైద్యము చేయవలసి యుండును.

## చళ్ళయందలి వాపు

క్రొత్తగా ఈనిన పశువులలో నీవాపు తరచుగా గలుగుచుండును. ఇది సామాన్యముగ దూడ కొరకుటవలన పుట్టును.



లేదు కట్టి చీము కారవచ్చును. బాధ యెక్కువగా నున్నయెడల దూడను కుడుచుకోనీయక పోయినయెడల దానికి వేరే పాలు పోసి పెంచవలెను. చళ్ళకు చమురు రాచి పాలు పితుకవలెను. పాలు పితికిన పిమ్మట పుండ్లపైన కార్బాలికామ్లము గలిగిన గ్లిసరిన్ (Glycerine of Carbol'c acid) పూయవలెను. ఒక పాలు కార్బాలిక్ ఆమ్లమును, 10 పాళ్ళు గ్లిసరినును కలుపవచ్చును. లేక ఆముదము, రాతిపడిసున్నము తగినంత కలిపి గుడ్డలో వేసి పిండగా వచ్చిన ద్రవమును పుండ్లకు రాయవలెను. లేక వెన్నపూస, గుడ్డ మసి కలిపి పూయవలెను. లేక బోరిక్ ఆయింటుమెంటు రాయవచ్చును.

## కండరము వదులగుట.

పాలు పితుకక, తరచుగా మట్టికట్టుటవలన ఒక్కొక్కప్పుడు కండరము బలము తగ్గిపోయి పాలు కారుచుండును. పాలు విస్తారముగా కారునెడల చంటిచివరను నొక్కికట్టుటకు రబ్బరు ఉంగరమువంటి దేదయిన వేయవలసియుండును.

## చళ్ళమీఁద కాయలు

చళ్ళమీఁద చిటిపొటికాయలు మొలచుచుండుటచే పాలుపితుకుట కాటంకము గలిగించును. ఒక్కొక్కప్పుడు అవి రేగినయెడల పుండుపట్టును. కోసివేయుటవలనగాని, వెంట్రుకతో బిగించికట్టుటవలనగాని అవి పోవచ్చును.

## చళ్ళలోని యవరోధములు.

ఇవి యప్పుడప్పుడు తటస్థించుచుండును. [illegible] నన్నని లోపల చిన్నచిన్నముద్దలవలె పేరుకొనుచుండును. [illegible]

కొనిన పాలనుద్దులుగాని, లోపలచర్మముపై బయలుదేరినకంతు లుగాని, లేక ఒకవిధమైన శిలలుగానియుండవచ్చును. ఇవి పాలు తీయుట కవరోధమును గలిగించుటయేగాక ఒక్కొక్కప్పుడు పొదుగువందు వాపుగూడ పుట్టించును. కావున నీ యవరోధమును దీసివేయుట యావశ్యకము. తీసివేయుటకు వీలులేని యెడల పైనుండు పాల తిత్తిలోనికి తోసివేయుట మంచిది.

## చంటికి కన్నము పడుట

ఏదైన ఆవయవమువలనగాని, పుండుపుట్టుట వలనగాని, చంటిలో సామాన్యముగ పాలు తీయు మార్గము గాక పాలతిత్తిలో నుండి చంటిప్రక్కనొక కన్నము పడవచ్చును. అచటినుండి పాలు కారిపోవును. ఇందువలన పొదుగంతటికిని గూడ వాపుతగుల వచ్చును. పాలిచ్చుచున్నంతకాలమును ఈకన్నమును పూడ్చుట చేయుట మిగుల కష్టము. పాలిచ్చుటమానిన తరువాత శస్త్రముగనే కుదర్చవచ్చును అయినను పాలతిత్తిలో పాలెప్పుడును లేకుండ కారునట్లు మామూలు మార్గములో నొక గొట్టముంచి యావుంచును మాన్పవచ్చును. కాని యిది కష్టసాధ్యము.

## పాలు పట్టకపోవుట

ఇది యితరరోగముల ఫలితము కావచ్చును. కొన్ని కొన్ని యౌషధులను తినినయెడలగూడ, నిట్టిది తటస్థించును. [illegible]వుగాని, కుడుచుకొననీయనపుడుగాని ఈమా [illegible]వచ్చును ఇట్టి తాత్కాలిక కారణమువలన పాలు తగ్గిన



యెడల తిండి మార్చవలెను. సోపు, జీలకర్ర, ధనియాలు, గంధకము, ఇవి సమపాళ్ళ గలిపి దినమునకొక్క [illegible]తున నియ్యవచ్చును.

## ఎక్కువగా పాలిచ్చుట

కొన్ని పశువులు ఒక్కొక్కప్పుడు ఈనుసమయము వచ్చినను, పాలిచ్చుచుండును. ఇదియొక రోగముగ పరిగణింప నవసరము లేకున్నను, జంతువుయొక్క బలము ఇందువలన క్షీణించును. కావున యీనుటకు కొన్నినెలలు ముందుపాలు యిచ్చుట మాన్పవలెను. పాలగ్రంథులకు విశ్రాంతి గలుగని యెడల ఈనినపిమ్మట పాలు తగ్గవచ్చును.

## పాలగుణములందలి మార్పులు

ఇందు కొన్ని సామాన్యముగ పాలలోనుండు ద్రవ్యములలో కొన్ని యెక్కువగ నుండుటవలనగాని, [illegible]టవలనగాని గలుగును. కొన్ని రక్తము చీము మొదలగునవి గలియుటచే గలుగును. కొన్ని పశువుల పాలలో వెన్న మిగుల తక్కువగ నుండును. కొన్ని పాలు తక్కువగ నిచ్చినను వెన్న యెక్కువగుచుండును. నీరసముగనున్న [illegible]లొక్కొక్కప్పుడు తీసినవెంటనే కపుడుగట్టును. వీనికి కొన్ని సూక్ష్మజీవులు కారణము కావచ్చును. ఒక్కొక్కప్పుడు [illegible] [illegible] పువర్ణము గలిగియుండును. అది [illegible]

లోని రక్తము కలియుటవలన కలుగును. ఈపాలు కదుపకుండ నుంచినయెడల రక్తసంబంధమగు పదార్థములు క్రిందికిదిగును. ఇట్టి పాలుతీసిన కొంతసేపటికి ఎఱ్ఱబడుటయు, మిగుల పల్చబడుటయు, చెడగుటయు, వివిధములగు సూక్ష్మజీవులచేతనని శాస్త్రజ్ఞుల యభిప్రాయము. పొదుగు కొంతవరకు మూత్రపిండమువలె శరీరములందు కొన్నివిధముల మాలిన్యమును దీసివేయుటకుగూడ నుపయోగపడును. కావున పాల స్వభావము మేత మార్చగలదు. కొన్ని ద్రవ్యములుగల మేత మేసిన యావులపాలు మనుష్యులకు జబ్బుచేయును. పాలగుండ క్షయ మొదలగు కొన్ని రోగములుగూడ మనుష్యులకు సంభవించును.

## పాలు చేపుటకు

పశువు దూడను దగ్గర చేరనీయక పాలు పితుకనీయక పాలు చేపునకు రాకయుండినచో అడ్డసరము, ఉలిమిడిగడ్డ, రాతిఉప్పు, జీలకర్ర, సుగంధి, యీవస్తువులు తెచ్చి దంచి పుల్లమజ్జిగలో కలిపి త్రాగించినయెడల బాగుగా చేపును.

లేక

చేకొణితాకు, తెల్లావాలు, జీలకర్ర, కల్లుప్పు వీనిని నూరి పుల్లని మజ్జిగలో కలిపి పోసినచో వెంటనే చేపును.

లేక

ఆయాకు, మిరియాలు, పచ్చిపసుపు తెచ్చి పశువు నీటితో నూరి ముక్కులోపోసినయెడల చేపును.



లేక

ఉలిమిడి,ఉసరిక, మినుములునూరి కలిసీటిలోకలిపిపోసిన చేపును.

లేక

కలకండ, ఆవాలు, నలతాటిగడ్డ, దురదగొండి గింజలు తెచ్చి పొడిచేసి, ఆవునేతిలో కలిపి కుంచము తినిపించినచో చేపును.

దూడకు పాలిచ్చుటకు

నెయ్యి, గోధుమగంజి కలిపినాలుగుదినములు త్రాగించినచో చేపిపాలిచ్చును.

లేక

మజ్జిగలో తాడికాయలు, సైంధవలవణము, జీలకర్ర, సుగంధి తెచ్చి నూరి త్రాగించినయెడల పాలు యిచ్చును.

## మావిపడకుండుట

పశువు ఈనిన కొంతకాలమువరకు మావి పడకపోయిన నప్పుడు చికిత్స ఆవశ్యకము. 24 గంటలవరకు లేక అంతకన్న ఆలస్యముగాకూడ యేదుర్గుణములు పుట్టకనే మావి వేయుట పశువులలో కలదు. ఈనుకొనిపోయిన నప్పుడును, చాలనెప్పు నొప్పులుపడి యీనినప్పుడును, ఈస్థితి కలుగుచున్నది. నీరసస్థితిలోనుండి చాలినంత బలములేని ముసలి పశువులు మావి వేయజాలవు. ఈదేశములో 24 గంటలవరకు మావి వేయక పోయినయెడల యేమియుచేయ నవసరముండదు అంతకు మీరినయెడల దీనివల్ల యితర వ్యాధులు కలుగకుండునటుల చికిత్స చేయుట అవసరమై యుండును.

ఆవుయొక్క మానము (కటి) నుంచి మావి కొద్దిగా వ్రేలాడుచుండును. కాళ్లు నేలమీద కొట్టుట, తోక ఆడించుట మొదలగు సూచనలు పశువు కనబరచును. మావిని వేయుటకుగాను వ్యర్థముగా ముక్కుచుండును.

### చికిత్స

పశువు మిక్కిలి అలసి నీరసముగానున్న యెడల 20 తులముల సారాయి, 20 తులముల చన్నీళ్ళు కలిపి త్రాగించవలెను. తరువాత సేరున్నర గంజి, లేక సజ్జపిండి ఉడకబెట్టి అందులో 77 తులముల బెల్లమును కలిపిపెట్టవలెను. లేక 15, 20 బెండకాయలు, 10 తులముల నువ్వులు, 10 తులముల బెల్లము, 1, 2 సేర్ల గంజిలో కలిపి యిచ్చుట చాలమంచిది. లేక కంద, పులుచల్ల కలిపి త్రాగించవలెను. లేక 9 తులముల తాడికాయలు, 10 తులముల బెల్లము కలిపి ముద్దచేసి పెట్టవలెను. ఇవి గుణమియ్యనియెడల మావినిలాగి తీసివేయవలెను. కాబట్టి పశువుల డాక్టరుగారికి చూపించవలెను. వారు సందర్భము కానియెడల ఒక అడుగు పొడుగుగల సన్నని బద్దలు రెంటిని తీసికొనివచ్చి, వ్రేలాడుచున్న మావియొక్క చివరను ఆ రెండు బద్దలమధ్యనుంచి, ఆ బద్దలయొక్క చివరను రెండు చేతులతో గట్టిగా పట్టుకొని ఆ మావిని ఆ బద్దలకు చుట్టవలెను. ఇట్లు చేయుగా ఆబద్దలు దగ్గరకువచ్చును. అంతట మెల్లగా లాగుచు అప్రకారము చుట్టవలెను. గట్టిగా మాత్రము లాగరాదు. మావి మెల్లగ లాగినయెడల రానిచో అంతటితో ఆగి ఆ దినము మానివేసి మరునాడు తిరిగి ప్రయత్నముచేయవలెను.



మావితీసిన తరువాత పశువునకు సత్తువకలుగుటకు గంజిమాత్రము పోయవలెను. రెండు మూడుదినములైన తరువాత మామూలుమేత మేపవలెను.

## మావితిన్న పశువునకు

మావితిని పాలు చేపుకురాని పశువులకు తాడికాయ కల్లుప్పు, జీలకర్ర తెచ్చి నూరి మజ్జిగలో కలిపి త్రాగించవలెను.

లేక

గోధుమగంజి, నెయ్యి కలిపి నాలుగుపూటలు పెట్టవలెను.

లేక

అనుములను తెచ్చి కచ్చి పచ్చాకురసముతో నూరి మజ్జిగలో కలిపి త్రాగించవలెను.

## లేగదూడల జబ్బులు

## *Diseases of the Calves*

దూడలకు నోటిగాలి కన్పడినవెంటనే పదితులముల మంచినూనె నియ్యవలయును. నూనె నిచ్చుటవలన కాలునకేగాని, నోటికేమియు బాధచేయదు. నోటికికూడ గాలితగిలిన యెడల తుమ్మాకు పసరుతీసి నేతిలో కలిపి నోటికి రాయవలెను. నోటిగాలి తగిలినపుడు. దూడలు మేతయేమియు తిన

జాలవు: తుమ్మాకుపసరు నేతిలో కలిపి నోటికి రాసినయెడల మూడు నాలుగు దినములకు నెమ్మదించి మేతతినుట కారంభించును. తుమ్మకాయలు యెండబెట్టి గింజలుతీసి, పొడుముకొట్టి, నీరుల్లిపాయలతో కలిపి నూరి కాళ్ళకు పట్టించినయెడల పుండ్లు మానిపోవును. కాళిమీది పుండును దూడ నాకుచుండినయెడల, నాకుటకు వీలులేకుండ పుండుమీద గోనెగుడ్డచుట్టి యుంచవలెను. దూడ పుండునాకినయెడల ఆది మానుట కవకాశమివ్వదు. కాటుకవలె మెత్తగను, వెచ్చవెచ్చగ కాల్చినట్టి బూడిదయందు దూడను నడిపించవలెను. ఒకవేళ పుండును నాకినయెడల అంచుకట్టుకొని నూకలవంటి పొక్కులేర్పడును. ఇరుపకదుళ్ళను కాల్చి పొక్కుల మీద పెట్టి, వెచ్చ వెచ్చటి మైలతుత్తపు పొడిని చల్లవలెను. దానిమీద చింతపండువేసి కట్టు కట్టవలెను.

పరా:— దూడకు త్వరగ జీర్ణమగు మేత వేయవలెను. వేడిచేయుమేత పెట్టకూడదు.

## కడుపులోని పురుగులు
## (*Thread worms*)

వీనికి ఎమిడికలందురు. గంధరాజము ఒక తులము, 2 తులముల కటకరోహిణి ఆకులరసము, మామూలు ఉప్పు ఒకతులము, నువ్వులనూనె రెండుతులములు తెచ్చి వీటిలో గంధరాజపు బంకను, ఉప్పును మెత్తగనూరి, కటకరోహిణి ఆకులరసముతో కలిపి, అందులో మంచినూనెపోసి లేగదూడకిచ్చినయెడల కడుపులోనికి పురుగులు పోవును. ఇట్లు నాలుగు దినములు ఇయ్యవలెను.



### అజీర్తి (Indigestion)

గంజాయి పత్రి — 1 తు
పెన్నేరు గడ్డ — 4 తు

తెచ్చి పెరుగుతో నూరిపెట్టవలెను.

### పారుడు రోగము (Scour)

సొంటి ... 1 తు
పిప్పళ్ళు ... $\frac{1}{2}$ తు
మిరియాలు ... $\frac{1}{2}$ తు

మజ్జిగలో నూరి పెట్టవలెను.

లేక

పసుపు, ఆవువెన్న కలిపి పెట్టవలెను.

లేక

రేగడమట్టి ... 1 తు
పెరుగు ... 5 తు

కలిపి ప్రతి ఉదయము మూడు దినములు తినిపింపవలెను

## మలబద్ధకము
## *Cathartics, constipation*

ఆముదము ... 8 తు
సొంటిపొడి ... $\frac{1}{4}$ తు
వేడినీరు ... $\frac{1}{4}$ సేరు

కలిపి త్రాగించవలెను

### దూడమన్నుతినినచో

రంధ్రములుగలబుట్ట మూతికి కట్టవలెను.

టీక

| | | |
|---|---|---|
| పైశ్రీపత్రియాకు | — | పిడికెడు |
| వేడిమజ్జిగ | — | $\frac{1}{4}$ సేరు |

నూరి త్రాగించవలెను.

## బొడ్డుపుండు *Navel ill*

దూడపుట్టునపుడు బొడ్డుత్రాడు తెగిపోవుటచేతను, దూడలు ఒకదాని బొడ్డు ఒకటి నాకుకొనుటచేతను, కాకులు మొదలగునవి పొడుచుటచేతను. బొడ్డునుండి రక్తముకారి పుండై వాచి దూడచచ్చిపోవును.

### చికిత్స

రక్తముకారు రంధ్రమునకు త్రాడుకట్టవలెను. దారము ఊడిపోయినయెడల కటికకాల్చి పొడిచేసి ఆగాయమునకు అద్ది దూదిపెట్టవలెను అంతను నెమ్మదికానిచో చురకలు వేయవలెను. లేక మైలతుత్తము, వాసెలైను కొంచెముకలిపి పుండుకు మర్దన చేయవలెను.

## రక్తచెర్ది
## *Purqura Hmorrhagica*

దేహము నిండా అక్కడక్కడ వాచి గడలుకట్టును.



ఆగడ్డలు తాకిచూచినయెడల వేడిగాను, నొప్పిగానునుండును. దూడలకు ఈవ్యాధి తరచుగా వచ్చును. అశుద్ధమైన వాయువు శ్వాసమూలముగా పీల్చుటచేత ఈవ్యాధి కలుగును.

### చికిత్స

కోడిగ్రుడ్లు పగులగొట్టి దేహమంతయు పూయవలెను.

తరువాత

| | | |
|---|---|---|
| చెరుకుపాలు | — | $\frac{1}{4}$ సేరు |
| తులసిఆకురసము | — | $\frac{1}{4}$ సేరు |
| ఆవుపాలు | — | $\frac{1}{2}$ సేరు |

కలిపి త్రాగించవలెను.

టీక

ఆవుపాలలో కొన్నికోడిగ్రుడ్లు కలిపిపెట్టవచ్చును.

## నెత్తురుపారుకొనిన
## *Dysentery*

| | | |
|---|---|---|
| సీమసున్నము | — | $\frac{1}{4}$ తు |
| కవిరి | ... | $\frac{1}{4}$ తు |
| నీరు | ... | $\frac{1}{4}$ సేరు |

కలిపి త్రాగించవలెను.

## చిన్నచిన్నదెబ్బలు

పశువులకు చిన్నచిన్న దెబ్బలు తగిలినప్పుడు ఒక యామము వరకు వేడినీళ్ళతో కాచినయెడల నెమ్మదించును. తరువాత

ఒకటిరెండు గంటలవరకు చన్నీళ్ళతో నద్ది తడిని ఒత్తి వేయవలెను. ఇట్లు రెండుమూడు దినములు అవసరమునుబట్టి చేయవలయును. పుండు చీముపట్టిన మొదల గోధుమపిండితోనో, నీమ ఆవిసెపిండితోనో కట్టు కట్టవలెను. కంపుకొట్టుచున్న మొదల ఉప్పునుగాని, బొగ్గుపొడినిగాని, ఆపిండికట్టుమీద చల్లవలెను. చీము ఓడిపోయిన తరువాత వేడినీటిలో కార్బలిక్ ఆమ్లముగాని, తైలసోలుగాని, కినోస్ఫోలుగాని, కలిపి కడిగి ఆనీటిలో గుడ్డముంచి పుండుమీద వేసి కట్టవలెను.

## పంపర *Scrofulous tumours*

చెవిక్రిందుగా మెడకును, దౌడకును సందున గడ్డలు లేచును. ఈగడ్డలవాపు పీకవరకు వ్యాపించుటయు గలదు. అప్పుడు దీనిని నాగపంపర యందురు. ఈవ్యాధి సంభవించిన మొదల పశువు ఊపిరియాడక చనిపోవును.

చికిత్స

వాపు కనబడగానే వాపు ఎంతవరకు వ్యాపించియుండునో అంతవరకు నిలువుగాను, అడ్డముగాను కొన్ని వాతలు వేయవలయును. తరువాత గాడిదగడపాకు రసముగాని, దుష్టపాకు రసముగాని పావుసేరు త్రాగించవలెను.

## గూటిగడ్డలు *Scrofulous tumours*

ముందరి జబ్బకును, ఛాతీకిన్ని మధ్య గడ్డలు లేచిన



చికిత్స

పంపరకుచేయు చికిత్సయే దీనికి చేయవలెను.

## తామర *Ringworm*

"ఫంగాయిడు పారసైటు" అను సూక్ష్మజీవివలన ఈ వ్యాధి కలుగుచున్నది. తామర గుండ్రముగా ఒక నాణెమంత పరిమాణము గలిగియుండును. అక్కడ వెండ్రుకలుండక రాలిపోవును. ఇది సాధారణముగా తలమీదను, కాళ్ళమీదను, మెడమీదను కనబడుచుండును.

చికిత్స.

| | | |
|---|---|---|
| గంధకపుపొడి | — | 10 తు |
| కొడిశవిత్తులనూనె | — | 50 తు |

పశువుశరీరముమీద నుండు ఆయాభాగములను సబ్బుతోను, వేడినీళ్ళతోను, కడుగవలెను. తరువాత ఒకకుంచెతో పైమందుకలిపి రాయవలెను. దినమున కొకపర్యాయము వంతున 5 దినములు రాయవలెను.

## గజ్జి *Eczema*

"పారసైటు" అనుక్రిములు ఈగజ్జిని కలిగించును. వానివలన చర్మములో చాలదురద పుట్టును. వెండ్రుకలు రాలిపోవును పొక్కులు కనబడును. అవిపగిలి పసిమి వర్ణముగల ద్రవము కారును. చర్మము మందమైయుండును. పశువు ఆరోగ్యము చెడి సిరసించిపోవును.

గంధకపుపొడి — 10 తు
కొడిశవిత్తులనూనె — 50 తు

పశువును సబ్బుతోను, వేడి నీళ్ళతోను కడిగితరువాత పైమందు రాయవలెను. 5 దినములు రాయవలెను.

లేక

పొగాకు — 1 భాగము
నీరు — 100 భాగములు

పొగాకు నీళ్ళలో అరగంట సేపు కాచి వడియగట్టి ఆనీళ్ళు పోయవలెను.

లేక

ఉప్పు — 1 చటాకు
గంధకపు పొడి — 1 చటాకు

కలిపి రాయవలెను.

లేక

కర్పూరము — 1 పాలు
వేపనూనె — 10 పాళ్ళు

కలిపి శరీరమునకు రాయుము.

లేక

పెరుగు, తుపాకిమందు, కలిపి మూడు దినములు రాసి నాల్గవనాడు శరీరము కడుగవలెను.

లేక.

పెరుగులో ఉప్పుకలిపి రాయవలెను.



లేక

కామంచాకు పసరు పూయుము

లేక

నేపాళ విత్తులు పెరుగులో నూరి ఆవు పంచితములో కలిపి మూడు దినములు రాసి నాల్గవనాడు కడుగవలెను.

## జోరీగలు

పశువులను జోరీగలు తరచుగా ముసిరి వానిని కుట్టుచుండును. అందువలన అనేక విధములైన వ్యాధులు కలుగుచుండును. వీనివలన అధికముగా దురదపట్టును. అంటువ్యాధులను వ్యాపింపజేయును.

చికిత్స

ఫినైలు (ఇంగ్లీషుమందు) — 1 భాగము
నీరు — 100 భాగములు

కలిపి దేహమంతయు పూయవలెను.

లేక

కర్పూర తైలముగాని, తారు గాని రాయవచ్చును.

## తోకనుసిమిరి (*Mague*)

పశువు తోకకు బూజు సంబంధమైన ఒకపురుగు పంభవించి దురదపుట్టును. వెండ్రుకలు రాలిపోవును. పశువుతోక నెత్తలేదు; తోక చివర కుచ్చుయొక్క వెండ్రుకలూడిపోవును. పిచ్చియెత్తినదానివలె తిరుగును.

చికిత్స

తోక వెండ్రుకలను శుభ్రముగా కత్తిరించి గోరు వెచ్చని నీటితో తోమించవలెను.

లేక

పసుపు, నల్లేరు రుద్దవలెను.

లేక

ఈతముల్లుగాని, బలుసు ముల్లుగాని తోక కుచ్చుకు గుచ్చవలెను.

## కణతులు

పశువునకు ప్రక్కలందును, మెడక్రిందను, ఎక్కువగా నివి పుట్టును. పాడిపశువులకును, చూడి పశువులకును ఎక్కువగా నివి సంభవించును.

చికిత్స

| | | |
|---|---|---|
| కటుక రోహిణి | — | 1 తు |
| కోష్టు | — | 1 తు |
| వెలిగారము | — | 1 తు |
| ఆవాలు | — | 1 తు |
| జొన్నపిండి | — | 4 తు |

కలిపి మెత్తగా నూరి పశువునకు నాలుగు దినములు పెట్టుము.

లేక

| | | |
|---|---|---|
| కస్తూరి పసుపు | — | $\frac{1}{4}$ తు |



| | | |
|---|---|---|
| కొట్టు పసుపు | — | $\frac{1}{4}$ తు |
| గంధకము | — | [illegible] తు |
| మణిశిల | — | $\frac{1}{8}$ తు |

తెచ్చి ఆవునేతితో కలిపి పశువు దేహమునకు 7 దినములు పూసి 8-వ నాడు వేడినీటితో కడుగవలెను.

లేక

పలుగురాళ్ళు కాల్చి వానిమీద నంటించుము.

లేక

శస్త్రచికిత్స చేయించవలెను.

## కాలిన బొబ్బలు (*Burns*)

| | | |
|---|---|---|
| రాతిసున్నము | — | 1 వీసెడు |
| వంటఆముదము | — | 1 వీసెడు |
| నీరు | — | 1 అడ్డెడు |

తెచ్చి ముందు నీటిలో ఆవస్తువులను వేసి, చేతితో గిలకొట్టిన యెడల వెన్నవంటి పదార్థము వచ్చును. అది మూడు దినములు బొబ్బలకు రాయవలెను.

తరువాత

| | | |
|---|---|---|
| సీమనూనె | — | 1 భాగము |
| కొబ్బరినూనె | — | 2 భాగములు |
| ఐడోఫారము | — | 1 తు |

[illegible]

లేక

మజ్జిగలో పిడకబూడిద కలిపి రాయుము.

లేక

సున్నపునీళ్ళు, కొబ్బరినూనె సమానముగా తెచ్చి చేతితో గిలకొట్టగా వచ్చిన వెన్నవంటి పదార్థము రాయుము.

## గోమారులు బుడ్డపుంజులు

పశువుయొక్క పొదుగుమీదను, కాళ్ళమీదను, కండ్ల రెప్పలమీదను, వీలు లేని స్థలములమీదను పట్టి బాధించును.

చికిత్స

వసపాషాణము పురుగులున్నచోట పట్టించవలెను.

లేక

మంచినూనె దేహమునకు రాచి ఎండలో నుంచవలెను.

లేక

దుష్టపాకురసము, ఉమ్మెత్తవిత్తులు పాషాణము కలిపి దేహమునకు రాయవలెను.

లేక

నీళ్ళలో పొగాకు వేసి కాచి పశువుకు స్నానము చేయించి తరువాత బొచ్చు కత్తిరించవలెను.

పశువుల శరీరముమీద పుట్టు పొడలకు

విభూతి, పుల్లమజ్జిగ కలిపి నాలుగైదు దినములు రాయవలెను. లేక మజ్జిగలో పిడకబూడిద కలిపి రాయవలెను.



## పేలు *Lice*

పశువులకు పేలవలన దురదకలుగును. జంతువు ఆయా భాగములను నాకికొనును. ఒకొక్కప్పుడు బొచ్చు రాలిపోవును.

చికిత్స

పేలచే బాధపడుచుండు జంతువుల బొచ్చు కత్తిరించి కాల్చివేయవలెను.

| | | |
|---|---|---|
| మంచినూనె | — | 8 చటాకులు |
| కర్పూరము | — | 8 చటాకులు |
| అమరిశలగంధకము | — | 4 చటాకులు |
| ఫినైలుమందు | — | చటాకు |

కలిపి దేహమునకు రాసిన పోవును.

లేక

చెరువులోనుండు నాచు తెచ్చి నూరి పావుసేరు రసము తీసి త్రాగించవలెను. తరువాత ఆరసమును దేహమునకు పూయవలెను.

## మిన్నల్లులు *Fleas*

కొన్ని దూడలకు మిన్నల్లులుపట్టి బొచ్చు రాలిపోవును. కొన్నివేళలలో మరికి ఉండి రాలిపోవుటయుగలదు.

చికిత్స

వేపాకు నీటిలో వేసి మరగకాచి ఆనీటితో [illegible]డతు కడగవలెను.

లేక

పొగాకు నీటిలో మరగకాచి ఆమడ్డిని పైన పూయవలెను.

## దోమలు *Musguitoes*

పల్లపుప్రదేశములలో ఇవి ఎక్కువగానుండును.

చికిత్స

ఆవుపేడతో కలసిన చెత్తను తెచ్చి, ఆపొగలో గస్సాంబ్రాణి, అమరశిలగంధకము ధూపము వేసిన మరలరావు.

లేక

ప్రతిదినము కార్బాలిక్కు పౌడినిగాని, గంధకపుపొడినిగాని చల్లుట మిక్కిలి శ్రేయస్కరము.

## విషములు పెట్టుట

## *Poisons*

పశువులకు కాలవశముచేతగాని, దుర్బుద్ధిచేతగాని పెట్టబడును.

తెల్లపాషాణము

ఇది మనదేశములో నంగళ్ళయందు సామాన్యముగ దొరుకును. బెల్లము, అరటిపండు మొదలైన తినేపదార్థములలోకలిపి ఇయ్యబడును. లేదా యేపదార్థముతోనైన కలిపి ముద్దగాచేసి వెదురుకుపూచి పశువుయొక్క ఆసనము మొదలైన శరీరరంధ్రములలో గ్రుచ్చుదురు.



లక్షణములు:— నోటిద్వారా విషము లోనికిచ్చినయెడల, పండ్లు, యిగుళ్ళు, నోరు, నాలుక, పూచి నొప్పిచేయును. చొంగ యధికముగా కార్చును. వాంతిచేయుటకు ప్రయత్నించును. కడుపునొప్పివచ్చును. తరచుగ లేచుచు, పండుకొనుచుండును. కడుపుబ్బును. పిమ్మట దుర్గంధముతోగూడి విరేచనములగును. విరేచనములో రక్తపుజిగటకూడ కానవచ్చును.

ఆసనములోనుంచి పెట్టినయెడల ఆసన మొత్రపడి చాలా బాధపడును. కడపటి యవస్థలో దైన్యముతో చూచుచు, కంటిపాపలు పెద్దవై, చాలనాయాసముకలిగి పశువాలిముచే నిలువక క్రిందబడి చనిపోవును.

చికిత్స

మొదటనే తెలిసికొనినయెడల

| | | |
|---|---|---|
| అన్నభేది | — | 1 తు |
| నీరు | — | అడ్డెడు |

కలిపి వెంటనే ఇయ్యవలెను.

తరువాత

| | | |
|---|---|---|
| కోడిగ్రుడ్లు | — | 15 లేక 20 |
| పాలు లేక గంజి | — | 1½ సేరు |

గ్రుడ్లలోని తెలుపులు తీసి పాలతో కలిపి మూడునాలుగు గంటలకొకసారి ఇయ్యవలెను.

# పచ్చగన్నేరు

పచ్చగన్నేరు గింజలు దారమునకు దండవలె గ్రుచ్చి పశువుల ముందట విసరుదురు- లేదా యెండుగడ్డిలో గన్నేరు చెక్క (పట్ట) కలిపి యిచ్చెదరు-

లక్షణములు:— పశువు మేతమానును- వాంతిచేయ ప్రయత్నించును- కడుపునొప్పి కలిగి విరేచనమగును- మూత్ర మధికముగా విడుచును- మొదట నున్మాదమును, పిమ్మట సుషుప్తియు, మందమును, కానవచ్చును- కాళ్ళు చలువక వణకు పుట్టి, అదరు, పక్షవాతము, కలిగి మరణించును- వేడిపుట్టుటకు సారాయి ఇయ్యవచ్చును- కాని యేవైద్యమువలనను లాభ ముండ నేరదు-

## గులివెంద (గురిగింజ)

ఈగింజలు అంగళ్లలో రతులని వాడెదరు- ఇదపొడుము చేసి నీటిలో కలిపి, ముద్దచేసి, దానినుంచి యొక అంగుళము పొడువుగల వాడియైన కొలచేసి, యదియెండబెట్టి, గట్టిపడిన తరువాత, నొక కట్టెకు తగిలించి జంతువుయొక్క శరీరములో నవకాశమైన భాగమునందు అనగా మెడలో పొడవబడును- ఈవిషము శరీరములో నెచట ప్రవేశించునో యాభాగము విశేషముగ వాచి జంతువు రెండుదినములలో చచ్చిపోవును- ఈవిషపదార్థ శరీరమున జొచ్చిన వెంటనే తెలిసికొని దానిని కోసివేసిన యెడల కొంచెము ప్రయోజనముండగలదు.



# పాముకాటు (*Bites of the venomous animals*)

త్రాచుపాము కరచినయెడల నోటనురుగులు గ్రక్కును. గుటకలు వేయదు. ఊపిరియాడదు. పశువు తొట్రుపడుచుండును. రోమములు నిక్కబొడుచును. నాగముష్టి ఆకురసము లోపలికిచ్చి కొంచెము కండ్లలో వేయవలెను. లేక తెల్లజిల్లేడు చిగుళ్ళు, సముద్రపుపప్పు, పశువుమూత్రము తెచ్చి ఆవుపాలలో కలిపి కంటిలో పెట్టవలెను.

## పాము ఊదినందుకు

దీనినే పురుగు ముట్టినదందురు. పశువు కడుపుబ్బును. కలవేసు కడుగు నీళ్ళతో సరగదీసి అర్ధాము కడుపులోనికి పోసిన యెడల విషము దిగును. లేక గాడిద గడపాకు పావుసేరు, గుంట కగ్రాకు పావుసేరు కలిపి వెంటనే ఇయ్యవలెను. తిరువాత యిచ్చినను లాభములేదు.

## పాముకోరలు గ్రుచ్చుకొన్నచో

తెల్లవారి నిద్రలేవగానే లేచు మనిషి మూత్రము సైంధవలవణము, తెల్లజిల్లేడు చిగురు తెచ్చి ఆవుపాలలో కలిపి గ్రుచ్చుకొనిన భాగమునకు మర్దనచేసి కంటికి పెట్టవలెను

## తేలుకాటు *Bites of Scorpions*

దీనిచే అంత ప్రమాదములేదు కాని కుట్టినచోట నొప్పియుండును. గచ్చపప్పు, పది మిరియములు నూరిగంధ [illegible]

పెట్టి కొంత తినిపించవలెను. శీక పిప్పళ్ళు, వస, పది మిరియములు, సొంటి, పసుపు కలిపి ముక్కులతో పీల్పించవలెను.

## పశువుల సుళ్లు; వాని ప్రయోజనములు
## (*Hair marks and their uses*)

మన రైతులు సామాన్యముగా ఎద్దులను కొనునపుడు వాని లక్షణములు, సుళ్ళు మొదలగునవి పరిశీలించెదరు. వృషభమునకు ఎరుపురంగుగల పెదవులును, దౌడలును, నాలుకయును, డెక్కలును, చిన్ని పొత్తి కడుపును, విశాలమగు వక్షస్థలమును, గొప్ప మూపురమును, నున్నని చర్మము, వెంట్రుకలును, ఎర్రని సన్ననైన కొమ్ములును, భూమిని తాకుచుండు కుచ్చుగల తోకయును, చిన్న గంగడోలును, మంచి నడవడికయు, కలిగియుండుట ప్రశస్తము.

<u>స్థానపు సుడి:</u>—దీనినే తావుసుడియందురు. ఈసుడి పశువుకొమ్ములకు నాలుగు అంగుళములు దిగువ ముఖముమీద యుండును. దీనివలన నష్టము లేదని చెప్పుదురు. ఈసుడి నొసట యందుండుటచే స్థానపు సుడియని పేరువచ్చినది.

<u>భాసికపుసుడి:</u>—వివాహములందు ధరించు భాషికపు ఆకారముగా నుండును. స్థానపుసుడి స్వస్థానమువిడిచి రెండంగుళముల దిగువగా భాసికపు సుడియుండును. కొన్నిటికి రెండు సుళ్ళు ఉండుటయుకద్దు. భాసికపుసుడి గల పశువును



పెండ్లికానివాడు కొనినయెడల పెండ్లియగుననియు, పెండ్లి అయినవాడు కొనినయెడల తనయిల్లాలికి కీడుకలుగుననియు చెప్పుదురు.

<u>త్రికోణపుసుడి:</u>—దీనినే ముక్కంటి సుడియందురు. ఇది మూడుకోణములు కలిగియుండును. భాషికపుసుడికి ఒక అంగుళము దిగువగా రెండుకనుబొమల మధ్యనుండును. ఈసుడియుండునపుడు స్థానపుసుడి కూడ నుండవచ్చును. కాని భాసికపుసుడి యుండదని చెప్పుదురు. ఈసుడి ఆక్షేపణాకరమైనదని చెప్పుదురు.

<u>మంథానపుసుడి:</u>—దీనినే కవ్వపు సుడియందురు. దీని ఆకారము కవ్వమువలెనుండును. రొమ్మునకు సమీపమందు, గంగడోలుకు ఇరుప్రక్కల నుండును. ఈసుడియుండుటమిగుల శ్రేష్ఠము. ఒకప్రక్కమాత్రముండిన యెడల ఆక్షేపణయని చెప్పుదురు. కొందరు కుడిప్రక్క మాత్ర ముండినయెడల ఆక్షేపణ లేదందురు.

<u>అర్తిసుడి:</u>—ఇది మూపురమునకు దిగువ భాగమందు అర్తిపై కాడి మోపుస్థానమునందు ఇరు పార్శ్వములయందుండును. ఈసుడిగల ఎద్దునుకొన్నవానికి ప్రాణాపాయము కలుగునని చెప్పుదురు.

<u>మూపుసుడి:</u>—దీనినే గోపురపుసుడి, కుప్పసుడి యందురు. మూపురమునకు వెనుకగాని, మూపురమునకు ముందుగాని, చివరగాని, ఉన్నయెడల మిక్కిలి మంచిదందురు. అచ్చటపడిన వర్షపునీరు అటుమీదికిజారినట్లు సుడిచిలిచియుండును.

యెడల అట్టివంటి పశువు తొక్కినభూమి చక్కగా ఫలించునని చెప్పుదురు.

దుందుభిసుడి:—దీనినే నగారాసుడియనియు, గాడిసుడియనియు చెప్పుదురు. దీనియాకారము నగారావలె నుండును. కడపటి బరియెముకకుపైగా వెన్నుపూసకు రెండు వైపులనుండును. ఇదిఆక్షేపణలేదందురు.

పాదెసుడి; నిశ్రేణిసుడి:—ఇది కడపటి బరి యెముకనుదాటి వెన్నుపూసకు ఇరువైపులయందుండును. ఈ సుడియొక్క ముందరికొనలు వెన్నుపూసమీద కలసినయెడల నిశ్రేణికసుడి లేక కత్తెరసుడి యని చెప్పుదురు. ఇదియును ఆక్షేపణకరమైనదనియందురు.

శోధనిసుడి:—దీనినే పొరకసుడియందురు. ఈసుడి చీపురుకట్ట ఆకారముగా నుండును. ఇది కడపటి బరియెముక మొదలుకొని మూడవనడుము పూసయెముక దాటకుండ వెన్నుకు మీదగాగాని, ప్రక్కనుగాని యుండును. ఇదియును ఆక్షేపణయందురు.

వాలశైలపుసుడి:—దీనినే తోకదగిరి సుడియందురు. తోకముడి మొదలుకొని దిగువ ఆరంగుళములవరకునుండును. ఇదినష్టముకలిగించును.

శృంఖలా బంధపుసుడి:—దీనినే గొలుసు కట్టు సుడి యందురు. వాలశైలపుసుడి తోకకొనవరకు తెంపులేకుండ వ్యాపించియుండిన యెడల శృంఖలా బంధపు సుడి యందురు ఈ సుడిగల పశువు మంచిదిగాదు. నష్టము కలిగించును.



గూటపుసుళ్ళు:—ఆసనమునకు ఇరుపార్శ్వములనుండి యెముకల మీద ఈసుళ్లుండును. ఇవిఒక ప్రక్క మాత్రమే యుండుటయు కలదు. ఇవన్నియు నష్టము కలగించును.

కక్షభాగపుసుళ్ళు:—ముంచేతియెముకకు సమీపమందు రెండుప్రక్కల నుండును. వీనినే చంకమడపుసుళ్ళు అందురు. ఇవి ఎడమప్రక్క మాత్రమున్నయెడల నష్టము కలిగించునని చెప్పుదురు.

సంకెలసుడి:— ముందరి కాళ్ళయందు మాత్రమే యుండును. కాళ్ళకు వెనుకవైపున మోకాలి మడత మొదలుకొని, పిల్ల గిట్టలు దాటకుండ నుండును. ఇదియును ఆక్షేపణయందురు.

తామునిసుడి:— ఈసుడి వీపుమధ్యనుండును. ఈ సుడిగల పశువును గొనినవాడు పశుధన సమృద్ధి గలవాడగును. రొమ్మునకొక ప్రక్క మాత్రము వెండ్రుకల వరుసయున్న పశువున నది అసుభసూచకము. దాని వలన యజమానునకప్పటివరకు నింటగల పశువులు విధ్వంస మగును. అవి యిరుప్రక్కల నుండుట శ్రేయస్కరము.

పీడసుడి:—మూత్రద్వారసమీపమున నుండును. అది జలము భస్మము నైన గావించును. లేదా నదివలె పొంగించును. ఈ సుడి యుభయ లక్షణములు గలిగి యుండుటచే నట్టియెద్దును సామాన్యముగ నెవ్వరును గొననొల్లరు.

రోకలి బండ ప్రరుగువంటి సుడి;— ఇది ప్రక్క కుంటు ట్టమేలు, క్రిందకొందుకు కీ

లక్ష్మీసుడి — ఇది మెడకొక ప్రక్క నొక గంగడోలు నకు సమీపముగ నుండును. ఈ సుడిగల ఎద్దు ద్వారకట యరాదు. ఇది ఎక్కువ వెలకమ్ముడుపోవును.

మోటుబరి ;— కొన్ని పశువులకు కడపటి బరియెముక దానిముందర బరి యెముకతో చేరక ప్రత్యేకముగా నుండును దీనినే మోటుబరియందురు. ఇది కూడ అశ్లేషణ యందురు

అగ్నిమచ్చ ;— దేహమంతయు నొక వర్ణము కలిగి ఇతరవర్ణములు గలమచ్చ ఎచ్చోటనైన ఉండినయెడల దానిని అగ్నిమచ్చయందురు. ఇది శుభప్రదమని చెప్పుదురు. ఆవర్ణముగల మరియొక మచ్చయుండిన యెడల నిరాక్షేపణ యందురు. మరియొక మచ్చ లేకపోయినప్పటికి ఆ వర్ణముగల ఒక వెంట్రుకయుండినను నిరాక్షేపణయని కొందరందురు.

## గుఱ్ఱములకు సంభవించు జాడ్యములు
## (*Diseases of the Horses*)
## కాక జ్వరము

గుఱ్ఱము ఎఱ్ఱరంగుగల నీరుమపోయును. శరీరము చాల వేడిగా నుండును. నాడి తీవ్రముగా కొట్టుకొనుచుండును. లద్దె పెంటికలుగా వేయును.



### చికిత్స

ధనియాలు, జీలకఱ్ఱ, సోపు, కాశ్మిగింజలు, కటికబెల్లము అల్లము, చలవ మిరియములు, సమభాగములుగా తెచ్చి వేడి నీళ్ళతో దంచి పెద్ద నిమ్మసండంత యుండలుచేసి ప్రతిదినము రెండు వేళల రోగము నెమ్మదియగువరకు తినిపించవలయును.

## జలుబు జ్వరము

గుఱ్ఱము నీరుడు పిస్తారము పచ్చరంగుగా పోయును. నాడి మందముగా కొట్టుకొనును. శరీరము శీతలముగా నుండును.

### చికిత్స

| | | |
|---|---|---|
| గుంటకల్లగరాకు | — | 4 తు |
| నాము | — | 4 తు |
| తుంటసియాకు | — | గుప్పెడు |
| దుష్టుపాకు | — | గుప్పెడు |
| మిరియములు | — | 4 తు |
| కాల్చిన వెలిగారము | — | 1 తు |

తెచ్చి దంచి రెండు వేళల తినిపించవలెను. వారము రోజులు తినిపించవలెను. గోరువెచ్చనినీరు మాత్రము త్రాగించవలెను.

## వాతము
## (*Rheumantism*)

| | | |
|---|---|---|
| మిరియములు | — | 8 ఫలములు |
| వాయువిడంగములు | — | 8 ఫలములు |
| గచ్చపప్పు | — | అర్ధసేరు |
| పిప్పలికట్టె | — | 5 తు |
| కొడిశపాలు | — | 1 తు |

తెచ్చి నీళ్ళతో దంచి ఉండలుచేసి వారముదినములు తినిపించవలెను.

తరువాత

| | | |
|---|---|---|
| ఘాటుసున్నము | ... | 1 తు |
| నల్లయుమ్మెత్తాకు రసము | ... | 4 తు |

కలిపి వాపుమీద రాయవలెను.

## కుష్ఠరోగము *Leprosy*

గుఱ్ఱము శరీరము యావత్తు వాచి పగిలి రసికారును. 4 తులముల దిరిసెనచెక్క దంచి వారము దినములు తినిపించవలెను.

### తలనొప్పి

గుఱ్ఱము క్షణ క్షణము వణకుచుండును. స్మారకము తప్పి నోటనుండి నురుగు గ్రక్కుచుండును.

సొంటి పావుసేరునర తెచ్చి పొడిచేసి నేతిలో కలిపి ఉదయ సాయంత్రము [illegible] తినిపించవలెను.



## జలుబు *Catarrh*

ముక్కులనుండి నీరుగారును. దగ్గును.

| | | |
|---|---|---|
| కాకుడు రసము | — | 1 తు |
| మంచినూనె | — | 1 తు |

కలిపి ముక్కులలో పోయవలెను.

తర్వాత

| | | |
|---|---|---|
| సొంటి | — | 4 తు |
| బెల్లము | — | 8 తు |

కలిపి నాలుగుదినములు తినిపించవలెను.

## మలబద్ధకం *constipation*

| | | |
|---|---|---|
| కచ్చూరాలు | — | 2 తు |
| బీడు లవణము | — | 2 తు |
| జెముడు యిగురు | — | 2 తు |

తెచ్చి పొడుముచేసి 2 తులముల కటకరోహిణిలో కలిపి తినిపించవలెను ఈరీతిగా మూడుదినములు తినిపించవలెను,

### సంజుకు

| | | |
|---|---|---|
| సొంటి | — | 3 తు |
| మిరియములు | — | 3 తు |
| పిప్పళ్ళు | — | 3 తు |
| ఆవాలు. | — | 3 తు |
| పసుపు | — | 3 తు |

| | | |
|---|---|---|
| గుగ్గిలము | — | 6 తు |
| ఇంగువ | — | 1 తు |

తెచ్చి దంచి సారాయితో నిమ్మకాయంత యుండలు జేసి రెండుపూటలు తినిపించవలెను.

## నీరుచుఱుకు (*Stranguary*)

| | | |
|---|---|---|
| బీడలవణము | ... | 2 తు |
| ఎండుమిరపకాయలు | ... | 2 తు |
| పసుపు | ... | 2 తు |
| చిన్నచేమపుచ్చకాయలు | ... | 2 తు |

తెచ్చి దంచి నీళ్ళతో కలిపి త్రాగించవలెను. ఈరీగా మూడు దినములు త్రాగించవలెను.

## వెఱ్ఱి (*Insanity*)

తనదేహమును కొరుకుకొనుచు, బెదరి బెదరి చూచుచుండును.

నేలవేము గింజలు ఆవుపాలతో నూరి ముక్కురంధ్రములలో పోయుము. తర్వాత మెంతులు 4 తులములు తెచ్చి గాసిచేసి పదితులముల నేతిలో కలిపి సాయంకాలము పెట్టు దాణాలో కలిపి వారముదినములు తినిపించవలెను.

## నోటికురుపులు

గొంతులోపల పుట్టిన కురుపులను మెడవాపునుబట్టి గమనించవలెను. పెనుకగొట్టము నోటిలోనికి జొనిపి ఆగొట్టము ముక్కురంధ్రముగుండ చేయి లోనికి పోనిచ్చి, కురుపు [illegible] నెలుతెపాయును సొంటి, పిప్పలికట్టె,



పసుపు సమభాగములుగా తెచ్చి ఆవుపాలతో నూరి కురుపు మీద పావుగంటవరకు వ్రాసిన పిమ్మట గొట్టము నోటినుండి తీసివేయవలెను ఈరీతిని నాలుగు దినములు చేయవలెను.

## పైత్యపుదద్దురు

| | | |
|---|---|---|
| మిరియములు | ... | 4 తు |
| సొంటి | ... | [illegible] తు |
| జీలకఱ్ఱ | ... | 1 తు |

ఇవి దంచి దినమునకొకసారి వంతున మూడుదినములు తినిపించవలెను.

## కోళ్ళకు సంభవించు జాడ్యములు

### న్యూమోనియా

పశువులుండు ప్రదేశము మిక్కిలి తేమగనుండుట వలన గాని, చలిగాలి విశేషముగ తగులుటవలనగాని, వర్షములోను మంచులోను తడియుటవలనగాని, ఈరోగము రావచ్చును. ఇది మిక్కిలి హానికరమైన వ్యాధి

ఈవ్యాధి తగిలినపక్షికి మొగము వ్రేల్లబడును. ముక్కునుండియు, నోటినుండియు, రక్తమువలె నీరు కారును శ్వాస, దగ్గు కలిగి మందముగానుండును.

ఒక అరచెమిచా విస్కీయును, ఒకచుక్క టించర్ ఆఫ్ ఎకొనైట్ (Tinctura of aconite) ను తెచ్చి వేడినీటిలో కలిపి మూడుగంటలకొకసారి యిచ్చుట మంచిది. పక్షులకు మృదువైన యాహారమును, పాలును మాత్ర మొసగవలెను.

## అజీర్తి

కోడిపిల్లలకు అజీర్తి సామాన్యముగ గలుగుచుండును. ఇవి పెట్టలతో సమానముగ బగుగిడుచు పెద్దపెద్ద ధాన్యములను మితిమీరి తినుటచే అజీర్తిచేసి చచ్చిపోవుచుండును.

### చికిత్స

పిల్లలకు ఆహారమెక్కువై గొంతుక కదలక మెదలక యున్నపుడు మాత్రము ఒక అరచెమిచా నీళ్ళలో బైకార్బనేట్ అప్ సోడాను కొంచెము కలిపి పోయవలెను. దానివలన గుణము కనబడనిచో ఒక గంటకు పిమ్మట ఒక అరచెమిచా మంచినూనెను పోయవలెను. అట్లుపోసిన పిమ్మట నెమ్మదిగా చేతులతో దాని మెడపై చమురవలెను. 12 గంటలలో గుణ మీయనిచో మందులు ఒకసారి ఇయ్యవలెను. వారమున కొకసారి ఎప్సంసాల్టు నీటిలోగలిపి యిచ్చుటవలన కోళ్ళకు అజీర్తికలుగదు.

## ఆటలమ్మ

ఈవ్యాధిచే కోళ్ళు విస్తారముగా చచ్చుచుండును. ఈవ్యాధి తగిలిన పక్షిని ప్రత్యేకస్థలమందుంచవలెను.

చికిత్స:- జెయిస్ఫ్లూయిడ్ అను ద్రావకమును పొక్కులకురాచి పైపొరను లాగివేయవలెను. పుండ్లమీద మైలతుత్తపుపొడి వ్యాసిలీను (Vaseline) కలిపి పట్టించవలెను. పుళ్లను ముట్టుటకు ముందు వేడినీళ్ళతో కడిగి వానిమీద ఈమందు మెల్లగా



## మశూచికము

పసుపు, వేపాకు ఆముదముతోనూరి పుండ్లపై వేయవలెను. లేక నీటికి కరంగువచ్చువరకు మఱ్ఱిఆకులను నీళ్ళలో ఉడకబెట్టవలెను. పిమ్మట ఆనీటిని ఒడియగట్టి ఉదయము, సాయంకాలమునను శరీరమంతయు ఆనీటితో తుడువవలెను.

## రక్తగ్రహణి

ఈరోగముగల కోడికి ఆముదము నిచ్చిన వెనుక సీమ అవిసెనూనెనుగూడ నొసగిన యెడల కడుపులో నేవిధమైన బాధయుండదు.

దగ్గు:_ ఇదియొక అంటువ్యాధి. ఈవ్యాధితగిలిన దానికి ప్రతిదినమును గోధుమగింజంత కర్పూరము తినిపించవలెను.

చీడ– కోడికి పావు చెమిచా ఎప్సంసాల్టు 15 తులములో కలిపి త్రాగించవలెను.

## జలుబు

ఈవ్యాధి తగిలినకోడికి యూకలిప్టస్ చమురునీయవలెను.

## అతిసారము

వీనికి ఒక టేబిల్ స్పూను మంచినూనెను, ఈయవలెను. చిన్నవానికి తగ్గించిఈయవలెను.

## కోడికడుపులో పురుగులు నశించుటకు

కర్పూర తైలము 10, 15 చుక్కలును, మంచినూనె ఒక టేబిల్ స్పూను కలిపి ఇయ్యవలెను. ఆహారములో ఉప్పుకలిపి పెట్టవచ్చును.

పేలు.—గంధకము, క్రొవ్వు, కిరసనాయిలు ఈమూటిని కలిపికోళ్ళను పేలున్న భాగములందు రాయవలెను. లే: గంధకపుపొడి మంటిలో కలిపి వానిరెక్కలసందున చల్లవలెను

## ఈకెలనడుమ దూరియుండు పురుగులు

గంధకము, రాతినబొగ్గు పొడిచేసి కలిపి వానిముందబెట్టిన అవి రెక్కలతో దేహమంత చిమ్ముకొనును. వెంటనే పురుగులు పోవును. లేక పొగాకుపొడి కలిపిన బూడిద ఈకెలసందున చల్లవలెను.

## కుంటుట

ఎత్తుప్రదేశములనుండి దుముకుటవలనగాని, చీముకాని పోవుటవలనగాని, గాజుపెంకులు మున్నగునవి గ్రుచ్చుకొనుటవలనగాని పక్షులు కుంటును. వెంటనే దానిని కనుగొని వేడినీళ్ళతో బాగుగ కడిగి, వ్యాసిలైను రాసి గుడ్డతో కట్టు కట్టుట మంచిది. ఇట్టి పక్షులను విశేషముగా తిరుగనీయరాదు.

### కోడిపెట్ట గ్రుడ్లను పెట్టలేక బాధపడినయెడల

కొంచెము బెల్లపు పానకములో నూనె కలిపి రెండు గంటలకొకసారి ఇచ్చినయెడల సులువుగా గ్రుడ్లను పెట్టును.

### కోడిపెట్ట గ్రుడ్లను పొడిచినచో

[illegible] గ్రుడ్లను కిరసనాయిలులో ముంచి తీసి పొదుగు గ్రుడ్లలో పెట్టినయెడల ముందెప్పుడును గ్రుడ్లను ముట్టుకొనదు.

మూడవ భాగము

సంపూర్ణము

END OF
TITLE